ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

16-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 316, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు
5లో
న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వపాత్ర పరిమితమే



## 'అగ్ని-5' సక్సెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఐదువేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనుసైతం ధ్వంసంచేయగల అధునాతన క్షిపణి పరీక్షలను ఒడిశా తీరంలో డిఆర్‌డిఓ శాస్త్రవేత్తల బృందం నిర్వహించింది. అగ్నివి అణుసామర్థ్య బాలిస్టిక్ క్షిపణిని ఒడిశా తీరంలో పరీక్షలు నిర్వహించింది. రాత్రివేళల్లో పని తీరును పరీక్షించేందుకుగాను ఈ అత్యాధునిక క్షిపణిని రాత్రి సమయంలోనే రక్షణరంగ శాస్త్రవేత్తలు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలతో అధు ≫2

# మహిళా,శిశుసంక్షేమానికి అధిక ప్రాధాన్యం



అంగన్‌వాడీల్లో కనీస మౌలిక సదుపాయాలు

ఆహార నాణ్యత కచ్చితంగా పాటించాలి

ఖాళీలుగా ఉన్న 61 సిడిపిఒ పోస్టుల భర్తీ

సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమాన్ని అత్యంత పకడ్బందీ కార్యచరణతో అమలు చేస్తున్నాట్లు సీఎం జగన్ తెలిపారు.స్త్రీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు స్పష్టం చేసారు.శిశు మరణాల నియంత్రణకు క్రియాశీలకంగా చర్యలు అమలవుతున్నాయన్నారు. స్త్రీ,శిశుసంక్షేమ శాఖ పరిధిలో ఖాళీలుగా ఉన్న 61 సీడీపీవో పోస్టుల భర్తీని చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీపీఎస్సీ ద్వారా వేగవంతంగా ఈ పోస్టు భర్తీ ప్రక్రియ జరగాలన్నారు. అంగన్‌వాడీలో కచ్చితంగా సార్టెక్స్ రైస్‌ను అందించాలన్నారు.పిల్లలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ నాణ్యత కచ్చితంగా అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంమాట్లాడుతూ అంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని సిఎం అధికారులను ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్ వైజరులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్‌పార్టీ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు. తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు.అంగన్‌వాడీల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్యపరిస్థితులపై విలేజ్‌క్లినిక్కుల ద్వారా, ఆశావర్కర్ల ద్వారా ≫2



అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ పటేల్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## అమరజీవి పొట్టి శ్రీరాములు, పటేల్‌కు ఘనంగా నివాళులు

వారి త్యాగాలు వృధాకానివ్వం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం ఏర్పాటు కోసం అమరవీరులు చేసిన త్యాగాల స్ఫూర్తిగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములుచేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆ త్యాగాన్ని వృధా కానివ్వమన్నారు. పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో జాతీయ స్థాయిలో సంక్షేమ రాష్ట్రాన్ని ఆవిష్కరించాలనే లక్ష్యంతో ముందడుగులు వేస్తున్నామన్నారు.అన్ని అవాంతరాలను తట్టుకుని సంక్షేమంలోను, అభివృద్ధిలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు.భారతదేశమంతటిని సంఘటితంగా ఉంచే క్రమంలో ధీరోదాత్తంగా వ్యవహరించిన దివంగత ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అనితరసాధ్యనేతని అభివర్ణించారు. తాడేపల్లి తన కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యక్తిగత కార్యాలయ ప్రాంగణంలో అమర ≫2



## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి: -చంద్రబాబు

**మంగళగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మాండస్ తుఫాను ధాటికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, తక్షణమే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు లేఖ రాశారు. తేమశాతం నిబంధన పేరుతో మద్దతు ≫2

## చెత్త సేకరణలో పేలుడు హైదరాబాద్‌లో విషాదం



తీవ్రంగా గాయపడిన తండ్రి,కొడుకులు

కుమారుడి పరిస్థితి విషమం

బాధితులు నంచర్ల గ్రామస్తులు

**చిప్పగిరి, డిసెంబరు 15,ప్రభాతవార్త:** ఒకప్పుడు పొలాల్లో బాగా పనిచేసుకుంటూ 10మందికి ధీటుగా ఆ రైతు నంచర్ల గ్రామంలో నివసించేవాడు. అయితే గత ఏడాది పంటలు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయి తనకున్న పొలాలను సైతం ఇతర రైతులకు గుత్తులకు,కౌలుకు ఇచ్చి బతుకుబాట నడిచేందుకు హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి చెత్తపనుల కోసం వెళ్లాడు. హైదరాబాద్‌లో రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం చెత్త సేకరిస్తుండగా ఒక్కసారిగా పేలుళ్లు సంభవించి తీవ్రంగా గాయాలపాలైన సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. నంచర్ల గ్రామానికి చెందిన ఉసేని, చంద్రలు ఈ యేడాది తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ పట్టణానికి చెత్త పనులు చేసేందుకు వెళ్లారు. తద్వారా వచ్చే ఆదాయంతో తమ బ్రతుకు బాట ఈడ్చేవారు. రోజుమాదిరిగానే గురువారంసాయంత్రం ఉసేని,చంద్ర తన కుమారుడు సురేష్‌తో కలిసి చెత్త సేకరిస్తుండగా అక్కడ ఏ పేలుడుపదార్థం పేలిందో తెలియదు కానీ పెద్దఎత్తున శబ్దంతో కూడిన పేలుళ్లు సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పేలుళ్ల శబ్దానికి ఒక్కసారిగా చంద్ర ఒకవైపు, కుమారుడు సురేష్ మరోవైపు ఎగిసిపోయి పడి రక్తపు మడుగులో తీవ్రగాయాలతో పడిపోయినట్లు చెప్పారు. ≫2

# పర్యాటక క్షేత్రాలుగా అడవులు



తిరుపతి, విశాఖ జూపార్కుల అభివృద్ధి

కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో రైలు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,డిసెంబరు15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని జూ పార్క్‌లను మరింత అభివృద్ధి చేసేందుకవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అటవీ శాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సందర్శకులను మరింతగా ఆకర్షించేలా తిరుపతి, విశాఖ జూపార్క్‌లను తీర్చిదిద్దాలని కోరారు. దేశంలోని పలు జంవతు సందర్శనశాలల్లో అదనంగా ఉన్న జంతువులను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మన వద్ద ఎక్కువ సంఖ్యలో ఉన్న జంతువులను ఇతర జూలకు ఇచ్చి,వారి వద్ద ఉన్న జంతువులను మనం తెచ్చుకొనే విధానం ఉందని, దీనిపై అధికారులు కసరత్తు చేయాలని కోరారు. అలాగే జామ్‌నగర్ లోని ప్రైవేటు జూలో ఉన్న జంతువులను కూడ ఎక్స్ఛేంజ్,లేదా కొనుగోలు ద్వారా కూడ సమీకరించుకోవచ్చని సూచించారు. దీనిపై వన్యప్రాణి విభాగం అధికారులు డిపిఆర్‌లు సిద్ధం చేయాలని నిర్ధిష్ట సమయం లోగా వాటిని అమలు లోకి తీసుకురావాలని ఆదేశించారు. తిరుపతిలో కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో ట్రైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జూ పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెరిగేలా చేయచ్చన్నారు. వివిధ పరిశ్రమ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలన్నారు.తిరుపతి జూ పార్క్‌లో వైట్ టైగర్ సఫారీపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ శాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. తిరుపతి, రాజమండ్రిలోని రీసెర్చ్ సెంటర్ల ద్వారా అధిక ఫలసాయం,కలపను అందించే మేలు జాతి మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా ఎర్రచందనంపై పరిశోధనలు చేసి, మేలు జాతి మొక్కలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల నుండి ఎర్రచదనంపై డిమాండ్ ఎక్కువగా ఉందని, ప్రైవేటు నర్సరీలు ఎక్కువరేట్లకు మొక్కలను విక్రయిస్తున్నాయన్నారు. అటవీశాఖ నర్సరీల ద్వారా ≫2



SHOWROOM: ANDHRA PRADESH: VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.



శ్రీవాణి దర్శనం టికెట్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న జేఈవో వీరబ్రహ్మం

## రేణిగుంట ఎయిర్‌పోర్టులో శ్రీవాణి దర్శనం టికెట్ల కౌంటర్ ప్రారంభం

**రేణిగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం శ్రీవాణి ట్రస్టు ఆఫ్ లైన్ టికెట్లు గురువారం నుంచి తిరుపతి ఎయిర్‌పోర్టులోనే మంజూరు చేస్తున్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులోఏర్పాటు చేసిన కౌంటర్‌నఉ జేఈవో వీరబ్రహ్మం శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం ఇచ్చి టికెట్ కోసం రూ.500 చెల్లించే భక్తులకు తిరుమలలో ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేసేవారని చెప్పారు. దేశ విదేశాల నుంచి శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రేణిగుంట ఎయిర్‌పోర్టులో శ్రీవాణి టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్‌లో శ్రీ వాణి ట్రస్టు టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టు, తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్‌లో శ్రీవాణి టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయడం వల్ల దాతలు ముందు రోజు తిరుమలకు వెళ్లి అవసరమైన పత్రాలు సమర్పించి టికెట్ తీసుకోవాల్సి న అవసరం ఉండదన్నారు. ఈ ప్రక్రియలో దాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించి టీటీడీ యాజమాన్యం శ్రీవాణి ఆఫ్‌లైన్ టికెట్లు తిరుపతిలోనే జారీ చేసి మాధవంలో వారికి వసతి కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. దీని వల్ల భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన కౌంటర్లను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కౌంటర్ల నిర్వాహణకు ముందుకొచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు యాజమాన్యానికి జేఈవో ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎయిర్‌పోర్టు డీజీఎం టెర్మినల్ చంద్రకాంత్, కమర్షియల్ మేనేజర్ అవినాష్, టెర్మినల్ మేనేజర్ మణిదీప్, టీటీడీ ఐటీ విభాగం జీఎం సందీప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక క్షేత్రాలుగా అడవులు

>>అందుబాటు ధరలోనే ఎర్రచందనం మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెదురు, జీడిమామ ఇడి, నేరేడు, ఉసిరి, చింత, యూకలిప్టస్ వంటి మొక్కలను నర్సరీల ద్వారా అందిస్తున్నామని వీటిలో కూడ మరింత మేలైన జాతులను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కొత్తగా అవటీ అధికారుల శిక్షణకు అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ అకాడమీ ద్వారా అటవీశాఖ ఉద్యోగులు, అధికారుల్లో వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి ఉందని, అకాడమీకి అవసరమైన చేయూతనందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అంతరించి పోతున్న అరుదైన జీవ జంతు జాలాన్ని పరిరక్షించుకునేందుకు బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నగరవనాల్లో అరుదైన మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని బోర్డ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, అటవీ దళాల అధిపతి వై.మధుసూధనరెడ్డి, డాక్టర్ బిఎంకె రెడ్డి(ఎపి బయో డైవర్సీ చైర్మన్), ఇఎస్ఎఫ్ అండ్ టి స్పెషల్ సెక్రటరీ చలపతిరావు, వన్యప్రాణి విభాగం అడిషనల్ పిసిపిఎఫ్ శాంతిప్రియా పాండే తదితరులు పాల్గొన్నారు.

## మహిళా, శిశుసంక్షేమానికి అధిక ప్రాధాన్యం

>> వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు. శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా, ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగి ఆలోచన చేయాలన్నారు. దీని వల్ల రక్తహీనత, శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్లు పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు, నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల విద్యాశాఖతో కలిసి స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు. ఇందుకు కోసం దశాబ్దకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ల నియామకాలను ప్రారంభించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఈ పోస్టుల భర్తీని కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేసారని ప్రస్తావించారు. వీలైనంత త్వరగా ఈ పోస్టులను భర్తీ పూర్తి చేయాలన్నారు. బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం నివారించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టిందన్నారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారాన్ని బాధ్యతలను మార్క్‌ఫెడ్‌కు అప్పగిస్తున్నామన్నారు. గుడ్ల పంపిణీని కుడా ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రా ష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500కోట్లు వ్యయం చేసేవారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.1900కోట్లు వ్యయం చేస్తుందన్నారు. విద్యా. వైద్యం, వ్యవసాయంతో పాటుగా స్త్రీ, శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్దను పెడుతుందన్నారు. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ఇంగ్లీషుపై అవగాహన కల్పించడానికి ఫౌండేషన్, శాటిలైట్ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం, శుభ్రతలపై నిర్దేశించిన విధి. విధానాలతో ఎస్‌ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం. సంపూర్ణ పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు. తగిన ప్రచారంలేక. విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్దులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత మ్రకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. అంగన్‌వాడిల్లో నాడు, నేడు కార య్రక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకితభావంతో వ్యవహరించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షల మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండిఅందిస్తారు. ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖా మంత్రి కెవి ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మహిళాశిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాట మనేనిభాస్కర్, పౌరసరఫరాశాఖ ఎండీ జీ.వీరపాండ్యన్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ,సిరి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



సాంస్కృతిక వారోత్సవాల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ప్రోగ్రామ్ కన్వీనర్, తానా ప్రతినిధులు

## తానా సాంస్కృతిక వారోత్సవాల పోస్టర్ రిలీజ్

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్త :** మన తెలుగు రాష్ట్రాల వారు ఉత్తర అమెరికా తెలుగు సంఘం "తానా ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్‌ను గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. ఆ క్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ రాజా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చివర డిసెంబర్ నుండి జనవరి వరకు రెండు నెలల పాటు ఈ తానా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు, అలాగే మరుగున పడిన సాంస్కృతిక కార్యక్రమాలను వెలుగులోకి తెచ్చి, ప్రజలలో అవగాహన పెంచుతోందన్నారు. అందులో భాగంగా ఈ నెల 19న కెఎల్ యూనివర్శిటీలో మొదటి ప్రోగ్రామ్‌తో రెండు తెలుగు రాష్ట్రాల్లో 2023 జనవరి 7వరకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. అమెరికాలో మన తెలుగువారికి ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే స్పందించే ఉత్తర అమెరికా తెలుగు సంఘం అత్యంత పేరుగాంచినదన్నారు. అలాగే ఇండియాలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ముందుగా స్పందించేది, సహాయం చేసేది, స్వయంగా సేవాకార్యక్రమాల్లో పాల్గొనేది 'తాన' యేనని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కన్వీనర్ సురేష్ యార్లగడ్డ, తాన జిజ్ఞాస భార్గవ, గాయత్రి, ధూపాటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విషాదం

>>సంఘటన స్థలాన్ని గమనించిన చుట్టుపక్కల వారు అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. తీ వ్రంగా గాయపడిన ఉసేని, చంద్రలకు స్థానిక ఆసుపత్రి నందు చికిత్స అందిస్తున్నట్లు, కుమారుడు సురేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న నంచర్లలోని బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామ సన్నిహితులు, గ్రామస్తులు భారీఎత్తున హైదరాబాద్‌కుహుటాహుటిన తరలివెళ్లారు. ఈఘట నకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా నివాళులు

>> జీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నరేళ్ళ తమ పరిపాలనలో అత్యధికంగా సంక్షేమానికి, అభివృద్ధి ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. పేదరిక నిర్మూలనే కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. జనవరిలో ఈ బీసీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాన్ని అందిస్తున్నారు. ఈబీసీ నేస్తం పేరుతో ఈ పథకం కింద పేదలైన అగ్రవర్ణ మహిళలకు ఏడాదికి రూ.15వేల ఆర్థిక చేయూతను అందిస్తామన్నారు. 45ఏళ్ళు దాటిని 60 ఏళ్ళ నిం డని మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి సమకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో సుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఆర్యవైశ్య సంక్షేమార్థిక సంస్థ చైర్మన్ కుప్పం ప్రసాద్. ఆర్టీఐ కమీషనర్ రేపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'అగ్ని-5' సక్సెస్

>>నూతన సాంకేతికపరిజ్ఞానంతో అణుసామర్థ్యం కల ఈ క్షిపణి గతంలో తయారుచేసినవాటికంటే తేలికపాటిగాను మరింతగా లక్ష్యాన్ని ఛేదిస్తాయని తేలింది. ఈ క్షిపణి ప్రయోగంతో అగ్నివి క్షిపణుల తయారీలో భారత్‌సైతం సాంకేతిక సామర్థ్యం కలిగిన దేశంగా భాసిల్లుతుందని కేంద్ర శాస్త్రసాంకేతిక విజ్ఞాన శాఖ, రక్షణ మంత్రిత్వశాఖలు ప్రకటించాయి.

### వారం - వర్జ్యం

16-12-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల

అష్టమి రా.09-58; ఉత్తర తె.05-20

వర్జ్యం ఉ.11-29 ల 01-10

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

### వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రారంభించిన పనులు వాయిదా.

**వృషభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. మొండి బకాయిలు వసూలవుతాయి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మీనం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి: చంద్రబాబు

>> ధరల్లో కోత మిల్లర్లకు మేలు చేసేలా ధాన్యం సేకరణ చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం బకాయిల చెల్లింపుల్లో జాప్యం రైతులను తక్షణమే ఆదుకోవడం, ధాన్యానికి మద్దతు ధర కల్పించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పంట చేతికందే సమయంలో మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారి వర్షాలతో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి అన్నదా తల కంట కన్నీరు మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను కారణంగా 8జిల్లాల్లో పంట నష్టం జరిగింది. అనంతపురం, కడప, అన్నమయ్య, నెల్లూరు, ఒంగోలు. గుంటూరు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అనంతపురం జిల్లాలో వరి పంట, అపరాలు, కడప అన్నమయ్య జిల్లాల్లో అరటి, బొప్పాయి. అపరాలు, నెల్లూరులో వరి నార్లు ప్రకాశంలో పొగాకు, పప్పు శనగ, మిరప, ధాన్యం, ప్రత్తి మినుము గుంటూరులో వరి, మిరప, కృష్ణాలో వరి, అపరాల పంటలకు తీవ్రనష్టం జరిగిందన్నారు. రైతులను ఆదుకునేం దుకు ఈ క్రింది చర్యలు చేపట్టి వారికి అండగా నిలబడగలరన్నారు.

1. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు వెంటనే అన్ని జిల్లాల్లో ప్రారంభించాలి, ధాన్యం సేకరణ లక్ష్యం పొరుగు రాష్ట్రం దామాషాలో పెంచాలి.
2. వరి, అపరాలకు ఎకరానికి రూ.20వేలు, వాణిజ్య, ఉద్యానవన పంటలకు ఎకరానికి రూ.50వేలు పరిహారం ఇవ్వాలి,
3. ఈ క్రాప్ ఇతర నిబంధనలు, ఆంక్షలు లేకుండా ఇన్సూరెన్స్ పరిహారం త్వరగా అందించాలి
4. కౌలు రైతులకు నేరుగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి
5. రైతులు పంట నూర్చిన వెంటనే అక్కడే కొనుగోలు చేసే విధానం తీసుకురావాలి.
6. ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా పంటంతా కొనుగోలు చేయాలి.

## నీరవ్‌మోడీ రావలసిందే భారత్‌కు అప్పగించడానికి సర్వంసిద్ధం

**లండన్, డిసెంబరు 15:** ఆర్థికనేరగాడిగా ముద్రపడి పరారీలో ఉన్న భారత వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ భారత్‌కు అప్పగింతపై సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న ఆలోచన బెడిసికొట్టింది. మోసం, మనీలాండరింగ్ అభియోగాలపై మోడీని భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం బ్రిటన్‌ప్రభుత్వాన్ని అభ్యర్థించిన సంగతి తెలిసిందే. అక్కడి వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్‌కోర్టు, హైకోర్టు తర్వాత ఇపుడు సుప్రీంకోర్టుకు సైతం వెళ్లేందుకు నీరవ్‌మోడీ యత్నించారు. 51 ఏళ్ల గుజరాత్ వజ్రాల వ్యాపారి 2018లోనే భారత్‌నుంచి లండన్‌కు పరారయిపోయారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకును 11 వేల కోట్ల రూపాయలకు మోసం చేసిన కేసులో ఆయనపై సిబిఐ, ఇడిలు దర్యాప్తుచేస్తున్న సంగతి తెలిసిందే. లండన్ హైకోర్టు తాజాగా ఆయన చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. దీనితో భారత్‌కు అప్పగింత అత్యంత వేగం అవుతోంది. అలాగే నీరవ్‌మోడీ భారత్‌లో విచారణను ఎదుర్కొనక తప్పేటట్లులేదు. గతనెలలోనే ఆయన చేసిన అప్పీలును హైకోర్టు తిరస్కరించింది. దీనితో ఆయనకు ఇక మరొక ఆప్షన్ అనేది లేకుండాపోయింది. ఒకదశలో యూరోపియన్ మానవహక్కుల కోర్టును ఆశ్రయించేందుకు కూడా యత్నించారు. నీరవ్‌మోడీ మానసిక స్థితిపై తమకు పూర్తి స్థాయి సంతృప్తికరంగా ఉన్నట్లు విశ్వసిస్తున్నామని, ఆత్మహత్య చేసుకుంటారన్న కథనాలు కూడా న్యాయబద్ధం కాదని, ఇవి కేవలం ఆయన అప్పగింతను ఎగవేసేందుకు మాత్రమే చెపుతున్న కారణాలుగా హైకోర్టు వ్యాఖ్యానించింది.

# బిజెపి విధానాలపై కాంగ్రెస్, సిపిఐ కలిసి పోరాటం

### పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి విధానాలపై కాంగ్రెస్, సిపిఐలు ఉమ్మడిగా పోరాటాలను నిర్వహిస్తామని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన రుద్రరాజు గురువారం మర్యాదపూర్వకంగా సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. చిరకాల మిత్రుడైన రామకృష్ణను స్నేహపూర్వకంగా కలుసుకున్నామన్నారు. భారతీయ జనతపార్టీ విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో సీపీఐతో సహా వామపక్షాలతో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసారు. బిజెపి అనుసరించిన భావ పౌరత్వ అంశాలపై తమ పార్టీ వామపక్షాలపై బలీయమైన పోరాటం చేసినట్లు తెలిపారు. రామకృష్ణ తాను విద్యార్ధి ఉద్యమస్థాయి నుంచి కలిసి ముందుకు నడిచామన్నారు. తాను ఎన్ఎస్‌యుఐ నాయకునిగాను, రామకృష్ణ ఎఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యార్ధి ఉద్యమాలు నిర్వహించామన్నారు. లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రామకృష్ణను గిడుగు సన్మానించారు. సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ లౌకికశక్తులన్ని ఏకం కావాలన్నారు. 2024 ఎన్నికల్లో లౌకిక శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. గిడుగు పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు సీ్వకరించినందుకు అభినందనలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు లాంతాంతియా కుమారి, మీసాల రాజేశ్వరరావు, దనేకుల మురళీమోహన్, వింట్ల సంజీవరెడ్డి, వి.గుర్నాథం, మొవ్వ మోహన్‌రావు, బి.నాగేశ్వరరావు, అన్సారీ, పీటర్‌పాల్, బషీర్ అహ్మద్, సతీష్, అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.57 కోట్లు

మరణాలు-66.65 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 197

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 4

మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 532793
2nd Prize Rs.7000/- 45849
3rd Prize Rs.3500/-
00825 50400 57441 57585 64946
66962 70744 82666 90604 93323
4th Prize Rs.200/-
0525 0920 1027 1364 3502 4422 6233
7439 7788 8835
5th Prize Rs.100/-
1887 4240 4669 4849 5486 6239 7811
8574 8719 9903
6th Prize Rs.50/-
0122 1338 3411 5261 6521 7720 9199
0187 1339 3424 5263 6614 7748 9252
0275 1612 3486 5497 6739 7823 9430
0315 1734 3684 5616 6777 8014 9464
0566 1875 3840 5695 6832 8288 9582
0572 1906 4009 5881 6869 8364 9639
0632 1912 4058 5912 6893 8424 9644
0696 2046 4112 5937 6904 8437 9743
0787 2132 4195 6029 6958 8684 9826
0923 2321 4488 6047 7065 8826 9885
0946 2355 4489 6174 7275 8832
0975 2411 4608 6246 7395 8916
1028 2583 4697 6394 7450 8951
1057 2797 4917 6421 7596 9121
1100 2808 5225 6454 7691 9192

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 761584
2nd Prize Rs.7000/- 39714
3rd Prize Rs.3500/-
08337 17167 22345 24974 25471
46333 48680 64783 65753 77488
4th Prize Rs.200/-
0731 1805 3797 4154 4864 5190 7989
8736 9079 9286
5th Prize Rs.100/-
0078 0613 1415 2795 3068 3615 4770
4851 5985 6820
6th Prize Rs.50/-
0044 2162 4359 5139 6043 7131 8548
0240 2231 4446 5235 6121 7155 8727
0434 2730 4488 5280 6176 7218 8860
0553 3061 4521 5364 6350 7348 9015
0612 3159 4589 5483 6444 7398 9038
0798 3571 4601 5553 6457 7429 9172
0838 3583 4672 5558 6490 7503 9203
0908 3649 4673 5565 6500 7718 9213
1088 3743 4676 5609 6642 7738 9665
1180 3849 4692 5612 6692 7755 9941
1417 3915 4791 5814 6698 7789
1534 3931 4973 5829 6738 7816
1613 3955 5011 5846 6855 7822
2021 4198 5049 5863 6865 8178
2071 4256 5084 5899 6958 8514

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:15/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 398475
2nd Prize Rs.7000/- 66744
3rd Prize Rs.3500/-
01758 04668 32410 35570 40459
50772 64811 65625 73256 73894
4th Prize Rs.200/-
0598 1059 1630 2017 3972 6021 6124
6632 8643 9781
5th Prize Rs.100/-
0275 1893 2665 2847 4131 4174 4388
5844 9197 9544
6th Prize Rs.50/-
0121 1197 2696 4821 6359 7966 9270
0194 1243 2705 5114 6415 8082 9371
0238 1318 2856 5152 6611 8244 9405
0259 1465 3051 5235 6696 8256 9415
0271 1469 3084 5333 6711 8261 9571
0379 1552 3139 5413 6742 8374 9643
0469 1763 3275 5529 6892 8528 9787
0520 1897 3386 5618 6976 8569 9807
0625 1926 3514 5747 7014 8587 9912
0703 2104 3633 5840 7052 8697 9917
0966 2175 3637 5873 7246 8753
1115 2176 3847 6004 7270 8792
1125 2218 3904 6081 7665 8818
1149 2260 4263 6202 7714 8845
1157 2539 4770 6273 7770 9009

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 934399
2nd Prize Rs.7000/- 84316
3rd Prize Rs.3500/-
18597 21342 28701 42404 47674
48457 50110 59134 67827 76631
4th Prize Rs.200/-
0703 1051 3477 3716 4958 5691 6178
6872 7267 8886
5th Prize Rs.100/-
1816 2983 3894 4098 4432 6344 6352
6621 6628 8058
6th Prize Rs.50/-
0017 1250 2674 4216 6692 8144 9327
0220 1330 2864 4444 6899 8177 9482
0251 1347 2935 4446 6932 8194 9489
0265 2043 3057 4460 7008 8256 9546
0280 2107 3082 4830 7056 8328 9566
0570 2128 3139 4842 7058 8582 9570
0595 2139 3217 4986 7161 8632 9673
0640 2144 3262 5308 7273 8674 9791
0654 2160 3442 5386 7422 8703 9830
0738 2198 3778 5422 7442 8827 9834
0793 2204 3878 5472 7474 9068
1003 2365 3906 5662 7500 9143
1067 2458 3911 5969 7649 9145
1073 2555 3966 6003 8088 9222
1212 2657 4170 6366 8133 9264

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 235756
2nd Prize Rs.7000/- 22734
3rd Prize Rs.3500/-
01147 01603 04356 21162 26461
43330 56811 57029 59807 99108
4th Prize Rs.200/-
0616 0870 1639 2299 2549 3564 3823
4321 4400 6486
5th Prize Rs.100/-
0523 1173 1813 2777 3909 4236 5858
7765 8289 9547
6th Prize Rs.50/-
0168 1635 2879 4141 5977 7644 9104
0230 1665 2906 4205 5980 7657 9237
0231 1829 2912 4242 6376 7977 9430
0309 1872 2995 4253 6394 8015 9453
0586 2156 3038 4308 6719 8035 9543
0694 2181 3044 4384 6735 8398 9677
0730 2339 3089 4399 6844 8466 9696
0789 2416 3271 4455 7024 8546 9709
0815 2439 3289 4751 7228 8560 9820
1053 2448 3407 4880 7405 8602 9973
1183 2514 3454 5065 7443 8828
1227 2600 3674 5104 7456 8859
1302 2622 3676 5545 7555 8879
1410 2690 3742 5771 7564 8954
1454 2710 4096 5963 7621 9012

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 792737
2nd Prize Rs.7000/- 80129
3rd Prize Rs.3500/-
00483 01272 08723 46836 60289
65646 68904 90250 95354 97614
4th Prize Rs.200/-
1375 2033 2285 3224 3376 3512 3929
6030 6529 8609
5th Prize Rs.100/-
0619 2054 3303 3713 4196 4527 6183
6534 6595 8985
6th Prize Rs.50/-
0018 1797 2905 4197 6335 7301 9073
0113 1814 2988 4421 6466 7406 9211
0148 1955 3029 4533 6478 7645 9251
0242 2026 3115 4623 6543 7671 9530
0256 2064 3232 4628 6692 7740 9640
0371 2080 3265 4667 6715 7825 9658
0390 2133 3525 5056 6729 7838 9660
0433 2138 3590 5178 6807 7851 9729
0493 2170 3679 5279 6808 7868 9872
0892 2213 3688 5573 6833 7925 9966
1033 2289 3689 5877 6907 7970
1084 2311 3803 5917 6932 8521
1122 2449 4035 5955 7122 8548
1185 2738 4053 6064 7162 8872
1743 2811 4124 6238 7165 9023

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 245119
2nd Prize Rs.7000/- 87545
3rd Prize Rs.3500/-
12265 15927 16592 16665 29013
52592 56286 60491 61991 75420
4th Prize Rs.200/-
0124 2045 2648 3640 3810 3954 4520
5020 6871 9407
5th Prize Rs.100/-
0992 1069 1271 1516 1872 3863 4867
6061 6704 9805
6th Prize Rs.50/-
0010 2416 3601 4982 6008 7772 8867
0123 2494 3650 4996 6038 7821 9026
0152 2642 3710 5069 6039 7864 9283
0682 2680 3943 5110 6093 8261 9551
0917 3081 4112 5126 6095 8393 9627
0965 3173 4175 5136 6177 8430 9635
1017 3263 4203 5291 6217 8452 9636
1200 3281 4317 5351 6244 8462 9637
1216 3364 4554 5415 6333 8614 9853
1492 3414 4573 5517 6511 8640 9885
1850 3510 4672 5709 7101 8687
2027 3534 4749 5763 7121 8752
2108 3573 4846 5832 7223 8758
2134 3576 4858 5840 7540 8835
2337 3591 4946 5881 7678 8844

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 412971
2nd Prize Rs.7000/- 23289
3rd Prize Rs.3500/-
10989 12973 16801 28807 31053
33382 50678 65794 79916 87283
4th Prize Rs.200/-
1315 3054 4206 4760 5537 6059 6195
6895 7240 7887
5th Prize Rs.100/-
0161 0471 0990 2849 4669 4887 6418
7905 8425 8623
6th Prize Rs.50/-
0041 2062 3808 5824 6935 7754 9196
0075 2256 3846 5829 6967 7891 9278
0090 2606 3860 5958 6976 8029 9285
0116 2848 3956 5974 6981 8103 9314
0117 2914 4287 6067 7011 8148 9363
0320 2930 4420 6103 7127 8322 9391
0332 2990 4539 6208 7261 8475 9558
0456 3014 4756 6213 7279 8492 9594
0590 3053 4888 6255 7350 8667 9746
0968 3247 5160 6265 7381 8668 9954
0978 3280 5278 6534 7445 8750
1300 3323 5305 6717 7547 8800
1401 3354 5347 6730 7737 9088
1812 3475 5448 6882 7740 9096
2056 3698 5702 6916 7748 9169

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 857255
2nd Prize Rs.7000/- 36286
3rd Prize Rs.3500/-
06789 08916 15569 23136 33229
38770 49626 49711 54343 56210
4th Prize Rs.200/-
0074 1468 2335 2576 3196 3794 4617
5536 7423 9151
5th Prize Rs.100/-
0120 1997 3134 5639 6843 7099 7512
7539 8821 9602
6th Prize Rs.50/-
0199 2351 3853 5590 6831 7802 8805
0467 2382 3988 5645 6946 7807 8864
0521 2418 4052 5669 6975 7862 9070
0610 2457 4127 5795 7075 7865 9267
0833 2531 4132 5855 7176 7892 9791
0854 2600 4215 5882 7206 7969 9803
1122 2850 4273 6152 7298 8082 9819
1136 2933 4400 6221 7362 8139 9832
1298 2965 4920 6378 7387 8167 9901
1308 3081 4960 6388 7464 8443 9975
1533 3175 5016 6450 7511 8517
1830 3227 5197 6641 7679 8664
1858 3325 5214 6696 7733 8724
2223 3562 5353 6720 7767 8728
2349 3831 5362 6757 7780 8803

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 635472
2nd Prize Rs.7000/- 45637
3rd Prize Rs.3500/-
14522 16964 29955 29986 44172
57575 59460 68641 86576 95448
4th Prize Rs.200/-
0046 0723 2651 3622 4242 4596 5298
5390 6717 8204
5th Prize Rs.100/-
0692 2612 3459 5466 5944 6181 6902
6915 7280 8387
6th Prize Rs.50/-
0002 1074 2230 4059 5171 7321 9144
0038 1117 2237 4081 5496 7407 9146
0085 1165 2350 4136 5825 7452 9245
0181 1241 2365 4206 6095 7515 9267
0252 1444 2560 4517 6219 7535 9404
0313 1601 2567 4525 6246 8008 9422
0440 1693 2702 4585 6315 8274 9579
0504 1719 2961 4637 6329 8285 9654
0541 1737 3036 4721 6387 8524 9739
0610 1813 3133 4758 6462 8804 9971
0718 1837 3155 4791 6468 8886
0791 1840 3273 4984 6570 9061
0855 2018 3400 5066 6980 9063
0984 2154 3569 5076 7174 9079
0986 2177 3746 5165 7276 9132

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 187908
2nd Prize Rs.7000/- 54729
3rd Prize Rs.3500/-
19806 21739 32511 43628 54357
65320 76130 76925 87405 98222
4th Prize Rs.200/-
1054 1302 1861 2038 3205 3790 5680
6873 7609 8754
5th Prize Rs.100/-
0524 1309 1902 2160 4522 4549 7091
7683 8041 8636
6th Prize Rs.50/-
0121 1271 2568 3786 5108 7504 8996
0149 1488 2698 3828 5549 7556 9089
0270 1607 2744 3861 5629 7872 9378
0322 1793 2752 3913 5637 7943 9396
0323 1822 2808 3961 5918 8129 9493
0435 1832 2986 3962 5970 8270 9543
0452 1843 3052 4111 6111 8315 9687
0523 1913 3103 4190 6115 8430 9821
0543 1978 3191 4252 6314 8438 9832
0585 1984 3224 4316 6589 8548 9956
0589 2089 3293 4530 6672 8615
0904 2286 3338 4648 6708 8686
0920 2373 3545 4847 6779 8753
1173 2457 3582 5014 6855 8878
1257 2502 3765 5098 6996 8924

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 831775
2nd Prize Rs.7000/- 42814
3rd Prize Rs.3500/-
18274 29418 31142 31915 42334
53728 64593 75191 86560 97268
4th Prize Rs.200/-
3215 3294 4631 4757 6426 6499 7364
8654 9443 9686
5th Prize Rs.100/-
1367 1474 1808 2189 4239 5702 8140
8376 8813 8901
6th Prize Rs.50/-
0113 2719 3781 4363 5729 7640 8850
0129 2722 3917 4502 6035 7694 8900
0323 2730 3972 4634 6076 7876 9003
0652 2739 3981 4673 6120 7954 9166
0839 2760 4017 4734 6192 7988 9220
0867 2866 4114 4809 6708 7994 9288
1167 2892 4126 4826 6717 8276 9449
1175 3095 4140 4968 6737 8312 9901
1235 3098 4161 5051 6792 8331 9965
1440 3188 4213 5112 6882 8354 9972
1471 3280 4281 5116 7298 8553
1737 3444 4303 5208 7356 8571
1769 3452 4306 5583 7503 8694
2186 3467 4308 5594 7508 8741
2312 3547 4330 5655 7518 8771



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# అటవీశాఖలో పరిశోధనా కేంద్రాలను బలోపేతం చేస్తాం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం, డిసెంబర్15, ప్రభాతవార్త:** రాష్ట్ర అటవీశాఖలో పరిశోధనా కేంద్రాలను విస్తరించడం ద్వారా జంతు పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో అటవీశాఖ అధికారులతో సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. విశాఖ జూపార్క్, తిరుపతి జూ పార్కులను ప్రజలను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. దేశంలోని పలు జంతుప్రదర్శన శాలల్లో ఆదనంగా ఉన్న జంతువులను మనం తెచ్చుకునే విధానం ఉందని సూచించారు. తిరుపతిలో కపిల తీర్థం నుంచి జూపార్క్ వరకు రైలును ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. వివిధ పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలని తెలిపారు. అటవీశాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాజమహేంద్రవరం, తిరపతిలోని పరిశోధనా కేంద్రాల ద్వారా అధిక ఫల సాయం కలపను అందించే మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. ఎర్ర చందనంపై పరిశోధనలు చేసి మేలు జాతి మొక్కలను తీసుకురావాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీలో అటవీశాఖ అధికారులకు శిక్షణా అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతరించిపోతున్న అరుదైన జీవజంతువులను పరిరక్షించుకోవాలని తెలిపారు. అటవీశాఖలో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్యం పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ప్రసాద్, అటవీదళాల అధిపతి వై మధుసూదన్‌రెడ్డి, వన్యప్రాణుల విభాగం అడిషనల్ అధికారి శాంతిప్రియా పాండే తదితరులు పాల్గొన్నారు.

# యేడాది దాటిన ఇడిలను సొంత శాఖలకు పంపండి



## ఎస్సీ కార్పొరేషన్ సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, డిసెంబర్15, ప్రభాతవార్త:** టీడీపీ ప్రభుత్వ హయాంలో వివిధ రకాల వాహనాలు సరఫరా చేయడానికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి కోట్లాది రూపాయిలు అడ్వాన్స్‌డ్‌గా తీసుకుని వాహనాలు సరఫరా చేయని డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గురువారం ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వాహనాల అడ్వాన్స్ అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరిపించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తాడేపల్లి సంస్థకు చెందిన డీలర్ల వద్ద రూ.46 కోట్లు ఉండిపోగా దానికి సంబంధించిన వాహనాలు సరఫరా చేయకపోగా డబ్బులను వెనక్కి జమ చేయకపోవడంపై ఆయన ఆగ్రహించారు. కార్పొరేషన్ నిధులను తిరిగి రాబట్టేందుకు ఎంతవరకైనా ముందుకెళ్తామని హెచ్చరించారు. కార్పొరేషన్ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూ కొనుగోలు పథకం కింద 25 శాతం రుణాలను మాఫీ చేసే అంశంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలిస్తున్నారన్నారు. 2021-22కు సంబంధించి రూ.60 కోట్లు పీఎం అభయ పథకం ద్వారా మంజూరు చేయనున్నామన్నారు. 2022-23లో మరో రూ.130కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఎస్సీలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మరో రూ.120 కోట్లు సెజలింగ్‌యంత్రాల కొనుగోలునిధులు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో రెల్లి కార్పోరేషన్ ఛైర్మన్ మధుసూదన్‌రావు, డైరక్టర్ హర్షవర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ చినరాయుడు, జీఎం సునీల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని బతికించుకోవడానికే బాబు 'ముందస్తు' ప్రచారం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టీడీపీ మరణశయ్యపై ఉందని ఏపీ ప్రభుత్వ సలహాదారు.వైకాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఏద్దేవా చేసారు.ఈ పార్టీని బతికించుకోవడానికి చంద్రబాబు చచ్చు ఆలోచనల్లో భాగంగా ముందస్తు ఎన్నికలంటూ దుష్ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. తమ పార్టీకి పూర్తి స్థాయిలో ప్రజా మద్దతు ఉందన్నారు.తమకు ప్రజలు ఇచ్చిన అయిదేళ్ళకాలాన్ని వారి సంక్షేమ కోసమే వినియోగిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపు సాధిస్తుందనే ఆత్మస్థయిర్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము ప్రజలను,దేవుడిని నమ్ముకున్నామన్నారు. పొత్తులు,ఎత్తులు లాంటి ఆలోచనలు తమకు లేవన్నారు.కౌలు రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ విధానం కంటే మెరుగైన విధానం ఉంటే పవన్ కల్యాణ్ సూచించవచ్చునన్నారు. ప్రభుత్వం కౌలు రైతులందరికి మేలు చేసే విధానాన్ని ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తోందన్నారు.ప్రత్యేకహోదా కోసం ఏ ప్లాట్‌ఫామ్‌పైనైనా సాధించే వరకు ప్రయత్నిస్తునే ఉంటామన్నారు.ఈ విషయంలో రాజీలేదన్నారు. అమరావతి ఢిల్లీ రైతుల ఢిల్లీ యాత్ర ప్రచారం కోసం సాగిస్తున్న డ్రామా అన్నారు.తమ ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణకు కట్టుబడి ఉందన్నారు. దీనిపై న్యాయసంబంధమైన చిక్కులు లేకుండా బిల్లులను త్వరలోనే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడతామన్నారు.మూడు రాజధానుల వ్యవస్థకు ప్రజామోదం లభిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారన్నారు.



## 22నుంచి తిరుమల ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల22వతేదీ నుంచి 2023జనవరి 15వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందుగా తిరుమలేశుని సన్నిధిలోదివ్యప్రబంధ అధ్యయంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈసందర్భంగా వైష్ణవ జియ్యంగార్లు స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వారులు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్ఠి గానం చేస్తారు. ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజునకణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజనూత్రాందాది, 24వరోజున వరాహస్వామివారి దివ్యసాత్తుమొర, 25వరోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.



## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### శ్రీవారి సుప్రభాతసేవలో సూపర్‌స్టార్ రజనీకాంత్

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకటేశ్వరస్వామిని గురువారం వేకువజామున సూపర్‌స్టార్ రజనీకాంత్ సుప్రభాతసేవలో పాల్గొని దర్శించుకున్నారు. మూడురోజుల క్రిందట రజనీకాంత్ తన 72వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గురువారం వేకువజామున ఆయన కుమార్తె ,సినీ దర్శకురాలు సౌందర్యతో కలసి శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆనందనిలయంలో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రజనీకాంత్ కుటుంబసభ్యుల వెంట ఆలయంలో పేష్కార్ శ్రీహరి,ఆలయ ఏఈఓ అల్లం సురేంద్ర, తిరుమల 1టౌన్ ఎస్ఐ చిన్నికృష్ణ ఉన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన రజనీకాంత్‌ను చూడటానికి,సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు, అభిమానులు ఆసక్తిచూపారు. రజనీకాంత్ మాత్రం తదేకం భక్తితో ఆలయం వెలుపల నుంచి కారులో అతిథి గృహం వెళ్లారు. ఉదయం తిరుమల నుంచి కడప పెద్దదర్గా సందర్శనం కోసం బయలుదేరారు.

## పెద్ద దర్గాను దర్శించుకున్న సూపర్‌స్టార్ రజనీకాంత్

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప పెద్ద దర్గా ఉరుసుఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 11.30 గంటలకు ప్రఖ్యాత నటుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రఖ్యాత సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్‌తో కలిసి పెద్ద దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెద్ద దర్గాను దర్శించుకోవాలనే కోరిక నేడు తీరడం నాఅదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇప్పుడు మనసుకు ప్రశాంతత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చిన్నచౌకు పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎస్.కె.రోషన్ బందోబస్తు నిర్వహించారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం

## నేటి మధ్యాహ్నం నుంచి ప్రారంభం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడుతాము. వాటిలోచాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కొరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన



ధనుర్మాసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతిక రమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబంధించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశం చడాన్ని పం డుగ నెలపె ట్టడం అని కూడా అం టారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతి రోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మధ్యలో గౌరమ్మను ఏర్పాటు చేయడం ఆనవాయితీ.

"శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం!
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందేవష్ణుం భవభయహరం సర్వలోకైకనాధం!! "

.త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టి పాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. శ్రీవైష్ణవం సంప్రదాయంలో విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు, పరబ్రహ్మం,సర్వేశ్వరుడు. శంకరాచార్యుని పంచాయతన విధానాన్ని అనుసరించే స్మార్తుల ప్రకారం మహావిష్ణువు ముఖ్యమైన దేవుడు. యజుర్వేదం, ఋగ్వేదం, భాగవం, భగవద్గీత వంటి సనాతన ధార్మికగ్రంధాలు నారాయణుడే పరమదైవమని కీర్తిస్తున్నాయి.

### మహావిష్ణువుని భక్తితో పూజించే గోదాదేవి

ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీవిష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత గోదాదేవి, శ్రీవారు అయిన రంగనాధుడినే తన పతిగా పొందాలని తలచింది. విష్ణుచిత్తుడు ప్రతిరోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకుని వెళ్ళేవారు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపసాగింది. ఓరోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తుడు తెలుసుకుని ఎంతో భాదపడి స్వామివారికి మాలదారణ కావించరు. దానితో స్వామి మొహం చిన్నబోతుంది. దీనికంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని భాదపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తుడితో అదేం లేదని, అంతేకాకుండా ఇకపై ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాలధారణే కావాలని ఆదేశిస్తారు. దానితో విస్ణుచిత్తుడు అలాగే చేస్తాడు. తర్వాత గోదా అమ్మవారు, తన తోటి బాలికలతో కలసి తిరుప్పావు వ్రతాచరణ చేస్తారు. తర్వాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికి, రంగనాధస్వామికి వివాహం జరుగుతుంది. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన "తిరుప్పావై" ఎంతో ప్రతిసిద్ధిచెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజు విష్ణువు యొక్క ఆలయంలో రోజుకొక్క పాశురం చొప్పున పఠిస్తారు. మొత్తం 30పాశురాలు ఉన్నాయి.

# రైల్వే పెన్షనర్ల సేవలు శ్లాఘనీయం


## 21 కేసుల పరిష్కారం,రూ.17.50 లక్షల బకాయిలు చెల్లింపులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** రైల్వే శాఖలో నేడు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, అధికారి ఏ హోదాలో పనిచేస్తున్న, ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ గావించి పెన్షనర్‌గా కొనసాగించాల్సిందేనని వక్తలు పేర్కొన్నారు. రైల్వే పర్సనల్



రైల్వేలో జరిగిన పెన్షన్ ఆదాలత్‌లో మాట్లాడుతున్న ఎడిఆర్ఎం మురళీ కృష్ణ

బ్రాంచి ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే కమ్యునిటీ హాల్‌లో పెన్షన్ అదాలత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు డీఆర్ఎం మురళీ కృష్ణ, మరో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, ఇన్‌చార్జ్ సిఎంఎస్ డాక్టర్ అనురాధ, సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు తదితరులు మాట్లాడుతూ.. నేడు రైల్వే సాధించిన రైల్వే అభివృద్ధిలో, ఆర్థికాభివృద్ధిలో రైల్వే సిబ్బంది పాత్ర శ్లాఘనీయమన్నారు. ప్రస్తుతం నిర్వహించిన రైల్వే పెన్షన్ అదాలత్‌లో మొత్తం 240 దరఖాస్తులురాగా, వాటిలో 216దరఖాస్తులను పరిష్కరించడం ద్వారా రూ.17.50 లక్షల రూపాయల బకాయిలను అర్హులైన పెన్షనర్లకు మంజూరు చేశామని, మిగిలిన 24 దరఖాస్తులతోపాటు, తాజాగా గురువారం జరిగిన పెన్షన్ అదాలత్‌లో వచ్చిన మరో 39 కేసులను సాధ్యాసాధ్యాలను పరిశీలించి పెన్షనర్లకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈసందర్భంగా 78-85 వయసు గల ఐదుగురు పెన్షనర్లను రైల్వేశాఖ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, పెన్షనర్స్ అసోషియేషన్ డివిజనల్‌కార్యదర్శి సుంకన్న, పర్సనల్ అకౌంట్స్,ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది, పెన్షనర్స్ అసోషియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.



బెజవాడ బార్ సభ్యత్వాన్ని తీసుకుంటున్న ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

## బెజవాడబార్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్న గిడుగు రుద్రరాజు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు బెజవాడ బార్ అసోసియేషన్‌ను సందర్శించిన నేపథ్యంలో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.బార్ శాశ్వత సభ్యుడు విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహరావు తెలిపారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న గిడుగు రుద్రరాజుకు బెజవాడ బార్ అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాసరావులు ఆయనకు సంబంధింత గుర్తింపు కార్డును అందజేసారు.ఆయనను బార్ అసోషియేషన్ ఘనంగా సత్కరించింది.తాను బార్‌లో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న విషయాన్ని గిడుగు ధృవీకరించారు. ఆయన మాట్లాడుతూ మీడియితో స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు ఏ ఉద్యమమైనా ప్రజా సంక్షేమం కోసం చేసే పోరాటం అయినా, మానవ హక్కుల పరిరక్షణకు చేసే ఏ ఆందోళనకయినా ముందుండేది న్యాయవాదులేనన్నారు.

# ఎఎన్‌యులో అట్టహాసంగా ప్రారంభమైన యువజనోత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు15, ప్రభాతవార్త:** ఏఎన్ యులో యువజన సంబరం అంబరాన్నంటింది. యువ కేరింతలతో వర్సిటీ ప్రాంగణం మార్మోగింది. యువజన సంద్రం గా వర్సిటీ ప్రాంతం హోరెత్తింది. గురువారం వర్సిటీలో అంతర కళాశాలల యువజ నోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ రోజు పుస్తకాలతో, తరగతిగదులకు పరిమితమైన మీరు మూడురోజులుపాటు జరిగే యువజనోత్సవాల్లో మీలో దాగిఉన్న నిగూడమైన ప్రావిణ్యాన్ని వెలికితీయాలన్నారు. విద్యార్థులుగా ఉన్న మీరు ప్రతిభా పాటవాలను ప్రదర్శించే అవకాశం యువజనోత్సవాల ద్వారా లభించిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని కళలను ప్రదర్శించాలన్నారు. వర్సిటీలో నూతనంగా డాన్స్,మ్యూజిక్, థియేటర్, డైరెక్టర్ వంటి కోర్సులను ప్రారంభిస్తామన్నారు.ఈ కోర్సులను నిర్వహించేందుకు నిష్ణాతులైన డైరెక్టర్‌లను, నటులను, సాంకేతిక నిపుణులను తీసుకువచ్చిన శిక్షణ ఇస్తామన్నారు. దేశంలో ఉన్న అత్యున్నతమైన వారిని ఆహ్వానించి తర్ఫీదు ఇచ్చేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. మూడు రోజులపాటు వర్సి టీలో ఆనందం, సంతో షాలతో సందడిచేయాలని విద్యార్థులకు సూచించారు. యువజనోత్సవాలకు వర్సిటీ పరిధిలో దాదాపు 40 కళాశాలల నుంచి 600మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.తొలిరోజు 8ఈవెంట్లలోపోటీలు జరిగాయి. కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, యువజనోత్సవాల కన్వీనర్, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత,కో-కన్వీనర్ నాగకిషోర్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



యువజనోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, శాస్త్రీయ నృత్యం చేస్తున్న కళాకారిణి



## వ్యాసరాజమఠాధిపతికి తిరుమలలో పెద్దమర్యాద

**తిరుమల, డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీష తీర్థస్వామి గురువారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకుచేరుకోవడంతో టిటిడి పెద్దమర్యాద చేసింది. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న విద్యాశ్రీష తీర్థస్వామికి పాత అన్నదానం కాంప్లెక్స్ వద్ద నుంచి ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. అనంతరం మహాద్వారం నుంచి ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రధాన రహదారిపై రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణాజలాలు

## ప్రజారోగ్య, మున్సిపల్, ఆర్అండ్ బి ఇంజనీర్ల నిర్లక్ష్యం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారిలో కృష్ణాజలాల సరఫరాకు సంబంధించిన మెయిన్ పైపులైన్ లీక్ అవుతూ రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణా జలాల మరమ్మతు సమస్య పరిష్కారానికి నోచుకోకుంది. జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని దాదాపు 60వేలమంది ప్రజలకు మంచినీరు అందించేందుకు పదికిలోమీటర్ల దూరంలోని ముక్త్యాల కృష్ణానది నుండి జలాలను జగ్గయ్యపేటకు రప్పించేందుకు ప్రభుత్వం సుమారు రూ.19 కోట్లు వ్యయంచేసింది. కోయ కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ ఈప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్వర్తించారు. షరతుల ప్రకారం రెండు సంవత్సరాల కాలంపాటు ఈప్రాజెక్టుకు సంబంధించిన మరమ్మతులు, సమస్యలను సదరు కాంట్రాక్టరే బాధ్యతగా చేపట్టాలి. అయితే అక్టోబర్ నెలలో ముక్త్యాల మెయిన్ రోడ్డులో కెసిపి సిమెంట్స్ ఆర్చి సమీపంలో రహదారి మధ్యలో నీటిపైపు లీకేజి ఏర్పడింది. దీన్ని యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోవటం వలన గురువారం నాటికి కూడా నీరు రోడ్డుపై పారుతూ వృధాగా పోతోంది. ప్రజాధనం వెచ్చించి కరెంటును వినియోగిస్తూ నీటిని పంపింగ్ చేయిస్తున్న నేపథ్యంలో లక్షల గ్యాలన్ల నీరు నేలపాలవ్వటం గమనించాల్సిన అంశం. అంతే కాకుండా వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై ప్రయాణించేవారు రోడ్డుపైగల గుం టలు, పారుతున్న నీటి కారణంగా స్కిడ్ అయి కిందపడిపోయి గాయాలపాలైన సంఘటనలు జరుగుతున్నాయి. మున్సిపల్ యంత్రాంగాన్ని ప్రశ్నించగా దీన్ని ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యులని అంటున్నారు. అయితే రెండు నెలలుఅవుతున్నా ఇంజనీరింగ్‌శాఖ ఎందుకు అలక్ష్యం చేస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను ప్రశ్నించగా కాంట్రాక్టర్‌ను పిలిపించి మరమ్మతు పనులను రెండు మూడురోజుల్లో చేయిస్తామన్నారు. ఆర్అండ్ బి రోడ్డు శాఖ ఇంజనీరింగ్ అధికారుల సహకారం లోపించటం వలన ఆలస్యమైందన్నారు.ప్రస్తుతసంఘటన స్థలంలో డైవర్షన్ రోడ్డును ఏర్పాటుచేయటం ద్వారా మరమ్మతు పనులు మొదలు పెట్టవచ్చునని ఆ దిశగా తాము ప్రయత్నిస్తున్నామని వివరించారు.



ముక్త్యాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణాజలాలు



# రాష్ట్రం మరింత అభివృద్ధి

## తిరుమలలో రెవెన్యూమంత్రి ధర్మానప్రసాదరావు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్రరెవెన్యూశాఖ మంత్రి ధర్మానప్రసాదరావు అన్నారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబసభ్యులతో కలసి మంత్రి ధర్మాన ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విశ్వాసం ఉన్నచోట పిరికితనం ఉండదు:వైఎస్ విమలమ్మ



నందిగామలో సెమి క్రిస్మస్ వేడకల్లో వైఎస్ విమలమ్మ, ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** మనిషికి శ్రమలు, సమస్యలు మానవత్వపు విలువలను వెలికి తీయడానికి దేవుడు ఉద్దేశించినమేనని ప్రఖ్యాత సువార్తకురాలు,దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చెల్లెలు వైఎస్ విమలమ్మ స్పష్టం చేసారు. నిత్యంతో భయంతో ఉండటం మనిషికి సరికాదన్నారు.విశ్వాసం ఉన్నచోట పిరికితనం ఉండదన్నారు. నిజాయితీతో ఉండటం ద్వారా మనలో ఆత్మస్థయిర్యం, నమ్మకం పెరుగుతాయన్నారు. దేవుడి ప్రణాళిక కుడా మనిషిని ఐహికంగా చేసే తప్పులకు దూరంగా ఉంచడమేనన్నారు. నందిగామలో సహోదరులు ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తమ తల్లి మరియమ్మ స్మార కార్థం స్థానిక ఆర్‌సి గార్డెన్స్‌లో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకలో విమలమ్మ కీలక ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ మానవత్వాన్ని చాటి,పొరుగువారికి సేవ చేయడంలో పరమార్థాన్ని వివరించడానికి ఏసు క్రీస్తు ఈ లోకాని వచ్చారన్నారు.వేదగ్రంథంలో చెప్పినట్లు రక్త సంప్రోక్షణ జరగనిదే పాప బలిహరం పూర్తి కాదన్నారు.ఈ వాస్తవాన్ని వివరించేందుకు దేవుని ఆదేశానికి అనుగుణంగా క్రీస్తు బాధ్యతాయుత్తంగా శిలువపై ప్రాణ త్యాగం చేసారన్నారు.మనం చేసే తప్పులను దేవుని ఎదుట అంగీకరిస్తే ఆయన నుంచి క్షమాపణ ఉంటుందన్నారు.అది తెలుసుకుని మనిషి మానవత్వంతో వ్యవహరించాలన్నారు.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ వైద్యరంగంలో పనిచేసిన తమ తల్లి లౌకికంగా రోగుల సేవలో దేవున్ని చూసి తరించారన్నారు.అలౌకికంగాను ఆమె దేవుని పట్ల అత్యంత విశ్వాసంతో వ్యవహరించారన్నారు. సువార్తకులను గౌరవించడంతో పాటు పరోపకారంలో ఆనందాన్ని చేసారన్నారు. ఆమె ఆదేశాలకనుగుణంగానే తాను వైద్యవృత్తిని విడిచి రాజకీ యాల్లోకి వచ్చానన్నారు.పేద ప్రజలకు సేవలను అందించాలన్నా,వారు విద్య.వైద్య,ఆర్థిక రంగాల్లో రాణించాలన్నా ,ప్రజాప్రాతినిద్యం ద్వారా మరింత కృషిచేయాలని ఆదేశించాలన్నారు.దేవుని కృప వలన అవే ఆశయాలతో ఉన్న సీఎం జగన్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నామన్నారు.ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ తల్లి ఆదేశాలకనుగుణంగా రాజకీయాల్లోకి వచ్చామన్నారు.తాము అది చేయ లేని రోజున రాజకీయాల నుంచి తప్పుకుంటామన్నారు. దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ ఏర్పా టు చేస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 21 తేది: 09.12.2022
విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలంలో NABARD గ్రాంట్ల క్రింద 1 నెం. పనికిగాను సవివరమైన సర్వే పని, మట్టి నమూనా పరిశీలన మరియు వంతెన డిజైన్లతో పాటు DPR తయారీ. అంచనా విలువ: రూ. 1.46 లక్షలు. బిడ్‌ల డౌన్‌లోడ్ 15.12.2022 తదుపరి. వివరములకు సందర్శించండి: http://apeprocurement.gov.in. ఫోన్ నెం. 9490543902.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PIU డివిజను, విశాఖపట్నం.
DIPR.No. 7094/CL/Advt/1/1/2022-23 తేదీ: 15.12.2022

16-12Pg4 :Layout 1 12/16/22 12:18 AM Page 1



వార్త

రచయితతో అరగంటసేపు మాట్లాడే అవకాశం గనుక దొరికితే ఆయన రాసిన గ్రంథాన్ని చదవను.

-ఉడ్రోవిల్సన్

# ఆర్థిక నేరాలను అరికట్టలేమా?

కుల,మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాడు వారు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు అంతగా సఫలీకృతం కాలేకపో తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందుకు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే మోకాలడ్డుతున్నది. ఇలాంటి పాలకుల చర్యల వల్ల సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా చిత్తశుద్ధితో ఎంతవరకు వ్యవహరిస్తున్నారన్నదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహారిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో అనేక బోగస్ కంపెనీలు పెట్టి లక్షలాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లలో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. తెలుగురాష్ట్రాలను తీసుకున్నా ఇలామోసం చేసే ఫైనాన్స్, చిట్టీ కంపెనీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒకటి, రెండు కోట్లుకాదు.వందల, వేలకోట్లు మోసం చేస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలా కన్పించడం లేదు. ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువేల కోట్ల రూపాయల వరకు మోసం చేసిన కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు ఆశించిన మేరకు పని చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి.ఇక ప్లాట్ల అమ్మకాల్లో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. ఒకే ప్లాట్‌ను ఇద్దరి, ముగ్గురికి అమ్మడంతోపాటు ఫ్రీలాన్స్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేయడం లాంటి మోసాలు భారీగానే జరుగుతున్నాయి.చాలా వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి, ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితుడు మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకు వెళ్లి కేసు పెట్టి వసూలు చేసుకోమని సలహాలిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దాదాపు 2500మందిదాకా తొమ్మిది వందల కోట్లకుపైగా వసూలు చేసినట్లు ఆర్థిక నేరాల విభాగం అధికారులు వెల్లడించారు.సంగారెడ్డిజిల్లా హామీర్ పూర్‌గ్రామంలో సాహితీ శరవాని ఎలైట్ పేరుతో ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇరవై మూడు ఎకరాల్లో ముప్పైఎనిమిది అంతస్తులతో పది అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నట్లు ప్రపంచస్థాయి వసతులతో తక్కువ ధరకే నిర్మిస్తామని ఫ్రీలాన్స్ ఆఫర్ అంటూ పదిహేడువందల మంది దగ్గర ఐదువందల తొమ్మిదికోట్లు వసూలు చేశారు.అప్పటి నుండి వాయిదాలు వేసుకుంటూ వస్తూ బాధితులు సంఘంగా ఏర్పడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎండిని అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇదేకాదు ఇలాంటి కేసులు ఎన్నో ఉన్నాయి. ఇక సైబర్ నేరాలకు అంతేలేకుండాపోతున్నది. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు పెరిగిపోయాయనే అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులో అధికసమయం గడుపుతున్నారు. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతి భద్రతలు క్షీణించినా పర్వలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు.అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు.వాస్తవంగా చూస్తే ఈ ఫైనాన్స్ కంపెనీలు కానీ, చిట్‌ఫండ్ కంపెనీలు కానీ వేలాది మందిని మోసం చేస్తున్న విషయం, అవి ఆరంభించినప్పటి నుంచే స్థానిక పోలీసులకు తెలియకుండాపోయే అవకాశం లేదు. అప్పుడే సమాచారం సేకరించి ఆ సంస్థలకు అన్ని అనుమతులు ఉన్నాయా? నిర్వాహకుల పూర్వచరిత్ర ఏమిటి? తదితర వివరాలు సేకరించి వారిపై పటిష్టమైన నిఘాపెడితే ఇలాంటి పరిస్థితులు రాకపోవచ్చు.

# రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ సమ్మతమే

**రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి.**

**బైరి వెంకటేశం మోచి**

జాతీయ సమైక్యత దినోత్సవం రోజున ముఖ్యమంత్రి గిరిజనుల రిజర్వేషన్‌లను పదిశాతానికి పెంచుతామని, అందుకు వారం రోజుల్లో జీవో కూడా ఇస్తామని, అంతేకాకుండా గిరిజన బంధును కూడా త్వరలోనే ప్రకటిస్తామని, భూమిలేని వారికి భూమిని ఇస్తామని ప్రకటించారు. ఏడేళ్ల క్రితమే గిరిజనులకు పది శాతంరిజర్వేషన్లు కేటాయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విధంగానే ప్రస్తుత జనాభా నిష్పత్తి ప్రకారం దళితుల రిజర్వేషన్లను 20శాతానికి పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని దళిత సమాజం కోరుకుంటుంది. జనాభా పెరిగినప్పటికీ అందుకు తగిన రిజర్వేషన్ శాతాన్ని పెంచకపోవడం వల్ల దళితులు అందులో ముఖ్యంగా ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్లు ప్రస్తుతం బిసిలకు 27శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు ఆరు శాతం, మైనార్టీలకు నాలుగు శాతం ఈడబ్ల్యుఎస్‌కు పది శాతం మొత్తం 62శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్ర రిజర్వేషన్ కోటను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం అందుకు మినహాయింపు కాదని ప్రజలు మేధావులు భావిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రం చేసిన విధంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలంటూ రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. తమిళనాడులో రెండు దశాబ్దాలుగా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఐదునుంచి ఆరు రాష్ట్రాలు 50 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. తెలంగాణకు ఎలా నిరాకరిస్తారు? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తమ అభ్యర్థనను కేంద్రం అంగీకరించని పక్షంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కూడా ఆయన గతంలో ప్రకటించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించడంలో రాజ్యాంగపరమైన అడ్డంకి లేదని, కొత్త కోటాను 9వ షెడ్యూల్లో చేర్చేందుకు పోరాడతామని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి. ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ ఓవరాల్‌గా అన్ని వర్గాల రిజర్వేషన్లు కలిపి యాభై శాతం దాటిన పక్షంలో యాభై శాతం దాటకూడదనే నిబంధన రాజ్యాంగంలో ఎక్కడా లేనప్పటికీ ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీంకోర్టు పెట్టిన నిబంధన అడ్డు వస్తుంది. కాబట్టి తమిళనాడు తరహాలో ఈ రాష్ట్రంలో అమలు చేయబడే రిజర్వేషన్ల శాతాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరచాలని కేంద్రంపై ఒత్తిడి చేయవలసిన అవసరం ఉన్నది. మొత్తంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా దళితులకు వారి జనాభా నిష్పత్తిప్రకారం రిజర్వేషన్ల శాతాన్ని పెంచి అత్యంత వెనుకబడి, వివక్షకు గురవుతున్న దళితులకు న్యాయం చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.ఈ మధ్యకాలంలోనే కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే ఎస్సీవర్గీకరణ చేపట్టాలని అసెంబ్లీ తీర్మానం చేసికేంద్రానికి పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఇదే అంశంపై గత 2020 సంవత్సరం ఆగస్టు నెలలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ దావీందర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునిస్తూ ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని 2004లో ఇవి చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పునివ్వగా




గత సంవత్సరం జస్టిస్ అరుణ్‌మిశ్రా సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆనాటి తీర్పును విభేదిస్తూ ఎస్సీలను వర్గీకరించి వారిలో వెనుకపడ్డ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందనే విషయాన్ని తేల్చిచెప్పింది. సమాజంలో సామాజికంగా విద్యావిషయకంగా అత్యంత వెనుకబడ్డ కులాలకు చెందిన వారిని అభివృద్ధి చెందేవిధంగా, ఈ కులాల వారు సమాజంలో సమానస్థాయికి చేరుకునేందుకు భారత రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన విషయం అందరికీ విదితమే. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయినా ఈ వర్గాల ప్రజలు నేటికి కూడా అసమానతలు ఎదుర్కొంటున్నారు. ఆర్టికల్ 34!(2)లో ఉన్న ఎస్సీకులాలన్నింటికి సమానంగా రిజర్వేషన్ వర్తిస్తుంది. కాబట్టి కొన్నికులాలకు ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన వాటిని విస్మరించడం తగదు. తరతరాలుగా ఆ వెనుకబడిన కులాలు ఇలానే వెనుకబాటుతనంతోనే మిగిలిపోవాలా అనే పరిస్థితి ఏర్పడింది. ఈ రిజర్వేషన్ ఫలాలు అందని కులాల వారు నేటికీ నిరుపేదలుగానే ఉన్నారు.రిజర్వేషన్ ఫలాలు నేటికీ కూడా కింది స్థాయి వరకు చేరడం లేదు. ఎస్సీలలోని కొన్ని సంపన్న శ్రేణి కులాలు మొత్తం రిజర్వేషన్లను తామే అనుభవిస్తుండడం వల్ల ఇది తప్పకుండా సామాజిక అసమానతలకు దారితీస్తున్న విషయాన్ని అనేక నివేదికలు తెలియచేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని అధికరణలు 14,15,16,338,341,342,342ఎలు ఎంతో ప్రాధాన్యత కలిగినవి. రిజర్వేషన్ల లక్ష్యం అసమానతలు తొలగించడమే. అలాంటిది కల్పించిన రిజర్వేషన్లలోనే అసమానతలు ఏర్పడడం అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం.ఆకలితో ఉన్న ప్రతి మనిషికి అన్నం పెట్టాల్సిందే అన్నది రాజ్యాంగ అంతిమ లక్ష్యం.కావున ఏకజాతి వారమన్న నెపంతో బలవంతంగా సంపన్న శ్రేణి వారు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు పొందడం సరికాదని ఈ సమస్యపై రాజ్యాంగ రక్షకులుగా ఉన్న సుప్రీంకోర్టు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ అసమానతలను తొలగించి అందరికళ్లు తుడవాలి. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 నుండి 2004 సంవత్సరం వరకు అమలు జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల ఎస్సీలలో ఉన్నకొన్ని కులాలతోపోల్చితే మిగిలిన 57 ఉపకులాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురైన విషయాన్ని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాల జనాభా 63,60,158 లక్షలు ఉన్నారు. ఇందులో ఇతర కులాల వారు కూడా ఉన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014-15 నుండి 2020-21 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీకార్పొరేషన్ రుణాలు పొందిన శాతాన్ని గమనిస్తే 34 శాతం జనాభా కలిగిన ఎస్సీ ఉపకులాలు కేవలం 7.4 శాతం రుణాలను మాత్రమే పొందారు.ఎస్సీకులాలలో ఉన్న కొన్ని నిర్దిష్ట కులాలవారు మాత్రమే అధికంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నట్లు అనేక నివేదికలు చెబుతున్నాయి. అస్పృశ్యత వెనుకబాటుతనాల నుండి బయటపడిన కులాలవారు ఇంకా రిజర్వేషన్లు పొందుతున్నారు.మరి మిగిలిన కులాల వారికి రిజర్వేషన్లు ఎలా చేరేది? కులం,వృత్తి, దారిద్ర్యం ఇవన్నీ ఒకదానితో మరొకటి ముడి వేసుకుని ఉన్నవి. రిజర్వేషన్లు అందరికీ చెందాలి. సంఖ్యాపరంగా జీవన స్థితిగతుల ఆధారంగా కులాలను వర్గీకరించాలని అప్పుడే అట్టడుగు కులాలకు న్యాయం జరుగుతుంది. ఆర్టికల్ 16(న), ఆర్టికల్ 342ఎ ప్రకారం వెనుకబడ్డ వర్గాలను ఎబిసిడి వర్గాలుగా విభజించినప్పుడు ఎస్సీ,ఎస్టీలకు మరో పద్ధతి అనుసరించడం సమ్మతికాదని, నిరాదరణకు గురైన వర్గాలను గుర్తించి వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొని అసమానతలు తొలగించే క్షేత్రస్థాయి బాధ్యత ప్రభుత్వానిదే అని, ఇందుకోసం 'పంపిణీ-న్యాయ విధానం' ద్వారా వర్గీకరణ చేయాలని, రిజర్వేషన్ శాతంలోనే కొంత కేటాయించి సమన్యాయం చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని, జాబితాలోని మిగిలిన కులాలకు అన్యాయం జరగకుండా ఎస్సీలవర్గీకరణ జరపవచ్చని ధర్మాసనం తీర్పు ఇచ్చింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న రాజకీయ సమీకరణాలు దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 341కు క్లాజ్ 3ను చేర్చుతూ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రానికే పరిమితం చేస్తూ అమలు చేస్తామని హామీనివ్వడాన్ని కూడా గమనించాలి. ఒకవైపు సుప్రీంకోర్టుతీర్పు, మరోవైపు కేంద్ర ప్రభుత్వ ప్రకటనను గమనించాల్సిన అవసరం ఉంది.ఒకవేళ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్‌లో బిల్లుపెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసే క్రమంలో ఈరాష్ట్రంలో 22లక్షల జనాభా కలిగిన అత్యంత వెనుకబడిన ఎస్సీ 57ఉపకులాలను దృష్టిలో పెట్టుకుని, అవసరమైతే నిపుణుల కమిటీ వేసి పూర్తి విచారణ జరిపి పైన వివరణలో తెలిపిన విధంగా అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలి.ఈరాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎస్సీలలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ●

> కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.




జాన్ టేలర్

> యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## దొంగల భయం

ఈ మధ్య దొంగల బెడద ఎక్కువయింది. రాత్రిళ్లు తాళం వేసి ఉన్నఇళ్లల్లో, దుకాణాల్లో చొరబడుతున్నారు. గ్రామాల్లో కంటె చిన్న పట్టణాల్లో ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయి. పట్టణాల్లోని అపార్టుమెంట్లలో కూడా తాళం వేసి ఉన్న ప్లాట్లలో తాళాలుపగులగొట్టి దొంగలు దొరికిన కాడికి దోచుకుపోతున్నారు.పోలీసువ్యవస్థను బలోపేతం చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వవర్గాలుదీనికి సమాధానం ఏం చెబుతారు? ముఖ్యంగా దొంగలు తాళంవేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకుంటున్నారు. మహారాష్ట్ర, బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి దొంగలు చేరుకుంటున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మీ బంగారు గొలుసును మీరు జాగ్రత్తగా ఉంచుకునే తెలివి లేకపోతేఎలా? ఇకనైనా పోలీసులు తమ తీరును మార్చుకుని, దొంగతనాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా పోలీసులు కూడా గస్తీ తిరగాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## వీడ్కోలు విజయాలు

ఒక ఉద్యోగి సంస్థను వీడిపోయే ముందు సహోద్యోగులు పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేసి ఆ ఉద్యోగిని ఘనంగా సన్మానించి ఇంటికి పంపుతారు.ఒక క్రీడాకారుడు రిటైర్మెంటికి ముందు అంటే చిట్ట చివరి మ్యాచ్‌ను ఎలాగోలా గెలిచితమ సహచర ఆటగాడికి ఆ విజయాన్ని బహుమతిగా ఇవ్వాలనుకుంటారు. రాజకీయాలలోను ఇలా జరుగుతూ ఉంటుంది. గుజరాత్‌లో చివరిసారిగా నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపికి ఘనవిజయాన్ని అందించాలనుకున్నారుప్రజలు గంపగుత్తగా ఓట్లువేశారు.మోడీమొహాన్ని చూసి ఎందరో అనామకులను గెలిపించారు. 156 మంది ఎమ్మెల్యేలను ఎన్నుకునిబిజెపికి అధికారాన్ని అందించారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రోస్టర్ పాయింట్ ఆరు

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ఆరోవ రోస్టర్ పాయింట్ అంధులకు సంబంధించింది. దీనినిప్రస్తుతం అంధ మహిళలకు కేటాయించడం జరిగింది. ఈ విధానం ద్వారా అంధ మహిళలు లేని చోట అదే విధంగా బ్యాక్‌లాగ్‌లో పెట్టడం జరుగుతుంది. దానిని జనరల్ అంధులకు కేటాయించినట్లయితే న్యాయం జరుగుతుంది. దీనిని అంధపురుషులకు కూడా కేటాయించాలి.ఆరోవ రోస్టర్ మహిళలకు కాకుండా జనరల్ రోస్టర్‌గా మార్చి నిరుద్యోగులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, వరంగల్

## ప్రభుత్వానికి తలవంపులు కాదా?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మన రాష్ట్రానికి 182632 ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం 46721 ఇళ్లు నిర్మించగా, గత మూడు సంవత్సరాల్లో కేవలం ఐదు ఇళ్లు మాత్రమే నిర్మించడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. కేంద్రంఇచ్చే నిధులు కూడా సద్వినియోగం చేసుకోకపోతే ఈ ప్రభుత్వం వలన ఇక పేదలకు ఒరిగిందేముంది? కనీసం ఇప్పటి నుంచి అయినానిర్మాణాలను వెంటనే చేపట్టి మంజూరు అయిన గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి. అలాగే గత ప్రభుత్వంలో మొదలు పెట్టి 80,90 శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో గృహాలు కూడా వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలి. పేద, మధ్యతరగతి వర్గాలకు గూడు సమకూర్చడంలో ఉదాసీనత తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అపరిశుభ్ర రైల్వేస్టేషన్లు

తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద రైల్వేడివిజన్ అయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళ్లే ఎంఎంటిఎస్ రైలుమార్గంలోని వివిధ స్టేషన్లో చెత్తాచెదారం టన్నుల కొద్దీ నిల్వఉండిదుర్వాసనను వెదజల్లడంతో ఆ మార్గంగుండా ప్రయాణించే రైలుప్రయాణికులు ముక్కులు మూసుకొని వెళుతున్నారు. ప్రతిరోజు సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళుతున్న ఎంఎంటిఎస్ రైలు లక్షలాది మందిని తమతమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. అందులో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగం పల్లి వరకు గల వివిధ స్టేషన్లో ట్రాక్ పక్కకు విపరీతంగా చెత్తాచెదారం ప్లాస్టిక్ సంచులు, కాగితాలు వాటర్ బాటిళ్లు గుట్టలుగా పేర్కొని దుర్వాసన వెదజల్లుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఆ మార్గంలోని స్టేషన్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి!

నాడు-నేడు కార్యక్రమం కింద నిర్మిస్తున్న కట్టడాలు, పనులు నాసిరకంగా ఉంటున్నాయి.కేంద్రం ఇస్తున్న నిధులతో చేపట్టిన వివిధ పనుల నాణ్యతపై సరైన తనిఖీలు లేకపోవడం, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారులు నాసిరకం నిర్మాణాలతో సరిపెడుతున్నారు. ఇలాంటి పనుల వలన ఎలాంటి ప్రయోజనం లేకపోగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# ప్రజా చైతన్యంతోనే అవినీతికి అంతం

**అంబీరు శ్రీకాంత్**

జెట్స్పీడు రైలు, ఐదొందల మైళ్లు, అవినీతి వేగం ముందు అదెంత! అని ఒక కవి అన్నది మన కండ్ల ముందు జరుగుతున్న వాస్తవమే. చేతులు తడపనిదే ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో పనయ్యే పరిస్థితులు లేవు. కరోనా మహమ్మారి వ్యాధిని మించి అవినీతి అనే వ్యాధి విశ్వవ్యాప్తమైందని చెప్పొచ్చు. ఇక సామాన్యుడు స్వతహాగా వెళ్లే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు అయ్యే పరిస్థితులు దరిదాపుల్లో అసలే లేవు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ సంస్థ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో 75 శాతం ప్రజానీకం డబ్బులు చెల్లించే తమ పనులు చేయించుకుంటున్నారు. మన రాష్ట్రంలో అయితే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రతీ రోజు అవినీతి అధికారులు, సిబ్బంది ఎసిబికి పట్టుబడటం షరా మామూలు అయిపోయింది. పతాక శీర్షికల్లో ఇందుకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ కొందరు అధికారులు లంచాలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో అయితే ప్రతీ చిన్న పనికి మామూళ్లు ముట్టచెప్పాల్సిందే. లేదంటే ఆ పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం



ఖాయం అనేది బహిరంగ సత్యం. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు అవినీతికి పట్టుబడటం చాలా కాలం నుంచి జరుగుతున్నది. కానీ దేశ భవిష్యత్తును మార్చే విద్యార్థులను తయారు చేసే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు టీచర్లు అవినీతికి పాల్పడుతూ ఎసిబికి పట్టుబడటం ఇటీవల సంచలనమైంది. తెలంగాణలోని జనగామజిల్లాలో ఒక పాఠశాలలో పిజిటి టీచర్ అదే స్కూల్‌లో పనిచేస్తున్న స్వీపర్ నుంచి రూ.18వేలు లంచం తీసుకోవడం కలకలం రేపింది. ఉపాధ్యాయ వృత్తిలో అవినీతికి అసలు తావులేదని ఇన్నాళ్లు టీచర్లు చెప్పిన మాటలు ఈ ఘటనతో నీటిమూటలయ్యాయి. దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఇప్పటికే పలు సంస్థలు కృషిచేస్తున్నాయి. అయినప్పటికీ ప్రజలకు సంపూర్ణస్థాయిలో అవినీతి నిరోధకశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. టోల్‌ఫ్రీ నెంబర్ గురించి జనాలలో విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి. ఫలితంగా ఆటోమెటిక్‌గా అధికారుల్లో జవాబుదారీతనం వచ్చి అవినీతి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. లంచం తీసుకోవడంతోపాటు ఇవ్వడం కూడా నేరమేనన్న భావన ప్రజల్లో ప్రబలంగా రావాలి. ప్రజా చైతన్యంతోనే అవినీతి అంతం సాధ్యమవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిపాలనలో ఏదీ జవాబుదారీతనం?

**డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి**

ప్రజాపరిపాలన సమర్థవంతంగా, సార్థకంగా, ఆకాంక్షలు, డిమాండ్లు సాధించే కోణంలో ప్రజలకు దగ్గరగా చేయవలసి ఉంటుంది. అలాంటి పరిపాలనని సుపరిపాలన అని అంటారు.రాజనీతివేత్తల నిర్వచనం ప్రకారం ఉన్న వ్యవస్థ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అన్ని రంగాలలోనూ అత్యున్నత స్థాయికి చేరుకునే క్రమాన్ని సుపరిపాలన లేదా రాజనీతిజ్ఞుల ఆలోచనకు ప్రతిరూపం అని పరిపాలన విశ్లేషకులు అభిప్రాయపడుతుంటారు. అధికారానికి వచ్చిన ప్రతి పార్టీ కూడా మెరుగైన పరిపాలన అందిస్తానని, రైతే రాజు అని, తాము కేవలం ప్రజాసంపదకు కాపలా ఉండి ప్రజలను ప్రభువులు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారానికి వచ్చిన సందర్భాలు అనేకం. అయితే ప్రజలకు వ్యతిరేకంగా చేసిన పరిపాలనను ఎదుర్కొని పోరాడి ఆ పాలకులను మట్టికరిపించిన అనుభవాలు కూడా భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా కొన్నింటిని చూడవచ్చు. కనుక ఏ పార్టీ కూడా ప్రజల ఆకాంక్షలు డిమాండ్ల కనుసన్నల్లోనే పనిచేయాలి. కానీ ఆధిపత్యం అహంకారం, నిరంకుశత్వం పునాదిగా పని చేయడానికి సిద్ధపడితే ప్రజల చేతిలో పరాభావం, శిక్ష తప్పదు అని గ్రహించడం శ్రేయస్కరం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యం. నేడు కాకపోయినా రేపైనా ప్రజలు తమ హక్కులను గుర్తిస్తారు. అవసరమైన పోరాటాలు చేస్తారు అనేదే ప్రజల విశ్వాసానికి ప్రాతిపదిక. తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన కోణంలో పనిచేసి సకల జనుల సహకారంతో రాష్ట్రాన్ని సాధించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలు వివిధ సందర్భాల్లో తెలంగాణ సెంటిమెంట్‌పైన ఇచ్చిన ఆదరాభిమానాలు మద్దతును సాకుగా తీసుకొని జాతీయస్థాయి రాజకీయాలను నడపడానికి గత రెండు,మూడు మాసాలుగా భారత రాష్ట్ర సమితి పేరుతో కార్యకలాపాలు కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాలు అందరికి తెలిసినవే. ఏ పార్టీ నాయకత్వంలో ఉన్నా ఎగరాల్సినది జాతీయ జెండానే కదా! టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతు ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రకటనలో దేశానికి ప్రధానిగా రైతు నాయకుడు ఉంటారా? అని సందేహం రాకమానదు. ఇక దేశ పరిపాలనకు సంబంధించిన అనేక అంశాలపైన పాలసీలు ఏర్పాటు చేస్తామని ఎజెండా రూపకల్పన చేసి మరింత మెరుగైన పరిపాలన అందిస్తామని చేసిన సూచన కూడా సందేహాస్పదమే. ఎందుకంటే దేశంలో 300కుపైగా ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైనటువంటి ప్రైవేటీకరణ ఇటీవల కాలంలో సుమారుగా 90శాతం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరమైనట్లు అనేక మంది మేధావులు చేస్తున్న ప్రకటనలను పరిశీలిస్తే రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉన్నదా? ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ఖాయిలాపడినటువంటి అనేక పరిశ్రమలను తిరిగి తెరవకపోగా ప్రభుత్వరంగంలో పరిశ్రమలు స్థాపించిన దాఖలా అసలే లేదు. ప్రైవేట్ రంగంలో ఐటి పరిశ్రమలను మాత్రమే ప్రోత్సహిస్తూ ప్రభుత్వరంగాన్ని నిర్లక్ష్యం చేసిన విషయం అందరికి తెలిసిందే. కేవలం ఐటి పరిశ్రమలను మాత్రమే నమ్ముకుంటే వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు సంబంధించిన అనుబంధ ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలు కనుక ప్రభుత్వరంగంలో నిర్మించకపోతే ఉపాధిని కోల్పోతాం. ఉత్పత్తులు సరిపోవు.అవసరాల కోసం దిగుమతిపైన ఆధారపడవలసి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అధికారానికి వచ్చేనాటికి పదివేల కోట్ల ఆదాయం కలిగినటువంటి మద్యం దుకాణాలు అబ్కారిశాఖ ఎనిమిది సంవత్సరాల అనంతరం 30వేల కోట్లకు ఆదాయం చేరుకున్నదే కానీ అంతకుమించిన అనర్థాలు, అత్యాచారాలు, హత్యలు, హింసదోపిడీ, ఆత్మహత్యలు చిన్నాభిన్నమైన కుటుంబాలను చూసినప్పుడు మద్యం వల్ల ఎన్ని కుటుంబాలు విచ్ఛిన్నమైనవో ఆలోచిస్తే తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం ఎవరికి మేలు చేసిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 49శాతంగా ఉన్నటువంటి కేంద్ర వాటాను అమ్మివేయడానికి వేలం పాడుతున్న సందర్భంలో ప్రతిపక్షాల నిరసన కంటి తుడుపు మాత్రమే కావడంతో ప్రైవేటీకరణ ప్రక్రియ దేశంలో వేగవంతమై ప్రజలు నష్టపోతున్న విషయం తెలిసినదే. ఇలాంటి ఆగ డాలకు అడ్డుకట్టవేయాలంటే రాబోయే ప్రభుత్వాలు ప్రైవేటీకరణను వ్యతిరేకించే ప్రభుత్వాలు కావాలి. పరిపాలన అంటే కేవలం పెన్షన్లు, ఆడపిల్ల పెళ్లిలకు సహాయం, ఇతర చిన్నాచితక సంక్షేమ పథకాల పేరుతో ప్రజల హక్కులను కొల్లగొట్టి వృత్తుల వారీగా భవనాలు నిర్మించి వృత్తి పనులకు సంబంధించిన పరికరాలు విద్యుత్‌ను ఉచితంగా అందించి ఆ వర్గాలను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినవే తప్ప ప్రజల సమైక్యత కోసం పని చేసిన దాఖలా చాలాతక్కువ. నిరుద్యోగం, పేదరికం, ఆత్మహత్యలు, ఆకలిచావులు వంటి అంశాలపైన సమగ్రమైనటువంటి చర్యలతో నివారించి ఉత్పత్తులను గణనీయంగా పెంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి రాష్ట్రంలోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం చూపిన ఉదాసీన వైఖరితో దేశవ్యాప్తంగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సిద్ధపడుతుందా? ఏటా కోటి ఉద్యోగాలు ఇవ్వడా నికి కేంద్రం హామీఇచ్చి అమలు చేయక తప్పించుకున్న విషయం తెలిసిందే. అలాగేరాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనల మేరకే ఒక లక్ష 91వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెప్పినప్పటికీ గత ఎనిమిది సంవత్సరాలలో పోలీసు ఉద్యోగాలు మినహాయిస్తే ఇతర ఉద్యోగాలు ఇవ్వలేదనే విమర్శ ప్రధానంగా ఉన్నది. రాష్ట్రంలో సుమారుగా నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లుగా వివిధ నివేదికలు తెలుపుతుంటే కేంద్రప్రభుత్వం కూడా లక్షాయాభైవేల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్రంతో పోటీపడుతున్నట్లుగా గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని అప్పుల నుండి విముక్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా సాధ్యం చేస్తుంది?రాష్ట్రంలో నిర్మించినటువంటి ప్రాజెక్టులు, కార్యాలయాల భవనాలు, రోడ్లు తదితర నిర్మాణాలలో ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులోనే 70వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శలు వస్తున్న సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న అన్ని కార్యక్రమాలలో కూడా ప్రభుత్వం కోటానుకోట్ల అవినీతికి పాల్పడిందనే విమర్శలు వస్తున్నాయి. రైతుబంధు విషయంలో భూస్వాములకు వర్తింపచేయడం, దళితబంధు అమలు విషయంలో నిబంధనలు లేకపోవడం వలన కోటాను కోట్ల రూపాయలు ఈ పథకాల కింద సంపన్నుల ఖాతాలోకి చేరుతుంటే ఆ పథకాలు ఏరకంగా పేదవర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయో అర్థం చేసుకోలేని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పూనుకోనున్నట్లు ప్రకటించిన వేళ భారతదేశపు అప్పు లక్షాయాభైవేల కోట్ల నుండి మూడు లక్షల కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్‌తోసహా ఏ రాజకీయ పార్టీ అయినా కేంద్రంలోపోటీ పడడానికి సిద్ధపడితే స్పష్టమైన హామీ ఇచ్చి ఆచరిస్తేనే ఆ పార్టీలను ప్రజలు ఆదరిస్తారు. లేకుంటే నిరాకరిస్తారు. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

16-12Pg5:Layout 1 12/16/22 12:18 AM Page 1



# కోలార్ గనుల నుంచి 50 మిలియన్ టన్నుల పసిడి వెలికితీత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కర్ణాటకలోని బ్రిటిష్ పాలకుల కాలంనుంచి ఉన్న బంగారు గనులనుంచి సుమారుగా 50 మిలియన్ టన్నుల శుద్ధిచేసిన ముడిబంగారాన్ని వెలికితీయాలని కేంద్రం నిర్ణయించింది. కోలార్ ఫీల్డ్స్‌గా చెపుతున్న ఈ గనుల్లో బంగారం నిల్వలు పుష్కలంగా ఉన్నట్లు కేంద్రం భావిస్తోంది.



## మూసివేసిన గనుల్లో అన్వేషణకు కేంద్రం నిర్ణయం

బెంగళూరుకు ఈశాన్యంగా 65 కిలోమీటర్లదూరంలో ఉన్న ఈ కోలార్ బంగారగనులు అత్యంత పురాతనమైన గనులుగా కొనసాగుతున్నాయి. 20 ఏళ్లక్రితం కోలార్ గనులను మూసివేసారు. 2.1 బిలియన్ డాలర్ల విలువైన బంగారం నిల్వలున్నట్లు భారత్‌గుర్తించింది. కొత్త టెక్నాలజీ సాయంతో బంగారం నిల్వలను అన్వేషించి వెలికితీసి వాటిని శుద్ధిచేసేందుకు నిర్ణయించింది. అలాగే శుద్ధిచేసిన ఈ ముడిఖనిజంనుంచి పల్లాడియంను కూడా వెలికితీయాలనినిర్ణయించింది. ఇందుకోసం రానున్న నాలుగైదునెలల్లోనే ప్రభుత్వం బిడ్లను పిలిచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. కేవలం విదేశీ కంపెనీలకు మాత్రమే టెక్నాలజీ, అనుభవం ఉన్నాయి. బంగారం గనులనుంచి తీసి శుద్ధిచేసే సాంకేతికపరిజ్ఞానం ఒక్క విదేశీ కంపెనీలకే ఉన్నాయి. అయితే విదేశీ కంపెనీలు స్థానిక కంపెనీలతో టైఅప్ పెట్టుకుని లేదా కన్సార్టియంగా కూడా మారవచ్చని గనులశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రపంచంలో చైనా తర్వాత భారత్ అత్యధికంగా బంగారం వినియోగించేదేశం అని తెలిసిందే. దిగుమతుల్లో కూడా బంగారం భారీ ఎత్తున దిగుమతిచేసుకుంటుంది. భారత్ జులైలో దిగుమతులపై సుంకాన్ని 7.5 నుంచి 12.5శాతానికి పెంచింది. వాణిజ్యలోటును సవరించేందుకు ఈ సుంకాల విధింపును పెంచింది. దీనివల్ల భారత్ రూపాయి చెలామణిపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. భారత్‌లో బంగారానికి డిమాండ్ 14శాతం పెరిగింది. సెప్టెంబరు త్రైమాసికంలో 191.7 టన్నుల బంగారం వినియోగంజరిగిందని అంచనా.



# ఈశాన్యంలో కాంగ్రెస్‌కు కష్టమే!

**గువాహతి, డిసెంబరు1 5:** ఈశాన్యంలోని మూడు రాష్ట్రాలకు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈసారి క్షేత్రస్థాయినుంచి పటిష్టం కావాలిసన అవసరం ఎంతో ఉంది. ఒకప్పుడు ఈప్రాంతం మొత్తం తన గుప్పిటపట్టుకుని రాజ్యమేలిన కాంగ్రెస్‌కు ఇపుడు అత్యంతకష్టకాలం దాపురించింది. గతవైభవం మొత్తం కోల్పోయిన కాంగ్రెస్ ఈశాన్య ప్రాంతంలో బిజెపి హవా పెరిగినప్పటినుంచి క్రమేపీ అడుగంటిపోయింది. 2014నుంచి ఈశాన్యరాష్ట్రాల్లో కాంగ్రెస్ వైభవం తగ్గుతూనే వచ్చింది. నాగాలాండ్, మేఘాలయ, త్రిపురల అసెంబ్లీలకు 60 మంది చొప్పున ఎమ్మెల్యేలుంటారు. ఈ మూడింటికి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇపుడున్న పరిస్థితులను చూస్తే కాంగ్రెస్ పార్టీకి పోరాడే నాయకత్వమే కరువయినట్లుగా ఉంది. పార్టీలోని అనేకమంది సీనియర్లు ఇతర పార్టీలకు వలసలు పోవడంతో కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోయింది. నాగాలాండ్‌లో కనీసం ఒక్కరు కూడా ఎమ్మెల్యేలు లేరు. త్రిపురలో ఒక్కరు, మేఘాలయలో ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఇపుడు ఈఐదుగురు ఎమ్మెల్యేలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం సస్పెండ్‌చేసింది. కోన్రాడ్ సంగ్మా ప్రభుత్వానికి మద్దతు తెలపడంతో వారిపై వేటువేసింది. 2018 అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేఘాలయలో ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. అయితే ఎన్‌పిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. గత ఏడాది 17 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మంది తృణమూల్‌కాంగ్రెస్‌కు జంప్ అయ్యారు. మాజీ సిఎం ముకుల్ సంగ్మాకూడా వారితోపాటే వెళ్లారు. దీనితో శతాధిక వర్షపార్టీ అత్యంత మైనర్‌గా ఉన్న టిఎంసి పార్టీకి వలసపోయినట్లయింది. అంతేకాకుండా రాత్రికిరాత్రే టిఎంసి మేఘాలయలో ప్రధాన ప్రతిపక్షంగా మారింది. అంతకుముందు టిఎంసికి అక్కడ బేస్‌కూడా లేదు. షిల్లాంగ్ ఎంపి హెచ్ పాలా కాంగ్రెస్‌కు ఏకైక ఎంపిగా ఉన్నారు. సస్పెండ్ అయిన ఐదుగురు కూడా ఇపుడు రానున్న ఎన్నికల్లో ఇతర పార్టీలనుంచి పోటీచేస్తున్నారు. ఇపుడు మేఘాలయలో ఒక్కరు కూడా లేరన్నది నిర్వివాదాంశం. ఇక త్రిపురలో సుదీప్‌రాయ్ బర్మన్ ఒక్కరే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. బిజెపి టికెట్‌పై గెలిచారు. మంత్రివర్గంలోకూడా చేరారు. అయితే ఆయన అసెంబ్లీ, పార్టీకి కూడా రాజీనామాలుచేసారు. అప్పటి త్రిపుర సిఎం బిప్లబ్‌దేబ్‌కుమార్‌తో వచ్చిన విబేదాలే కారణం. ఆ తర్వాత ఉప ఎన్నికల్లోల గెలిచి మళ్లీ ఎమ్మెల్యే అయ్యారు. 2018 త్రిపుర ఎన్నికల్లో బిజెపి వెల్లువలా విజయం సాధించింది. కాంగ్రెస్ ఒక్కసీటు కూడా సాధించలేకపోయింది. బిజెపి అక్కడ వేళ్లూనుకుని ఉన్న వామపక్ష పార్టీలను కూడా ఓడించింది. నాగాలాండ్ ఎన్నికల్లో కూడా 2018లో కాంగ్రెస్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు. మాజీ సిఎం ఎస్‌సి జమీర్ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు గెలిచిన పార్టీ రాష్ట్రంలో ఇపుడు బిజెపి కూటమి ఆవిర్భావంతో మనుగడనే కోల్పోయింది. ఎన్‌డిపి, ఎన్‌పిఎఫ్ ఇతర ఎమ్మెల్యేలు మూడు పార్టీలనుంచి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయినా కూడా పార్టీనాయకులు ఎన్నికల్లో పార్టీ మళ్లీపునరుత్తేజం పొందుతుందన్న ధీమాతో ఉన్నారు. ఒక్క ఎమ్మెల్యే ఉంటే ఏమయింది. బాజ్‌పేయి ప్రధాన మంత్రి అయ్యేనాటికి కేవలం ఇద్దరు ఎంపిలు మాత్రమే ఉన్నారని త్రిపుర కాంగ్రెస్ చీఫ్ బిరాజిత్‌సిన్హా అన్నారు. త్రిపురలో ఇకపై చాలా పరిణామాలుంటాయన్నారు.

ప్రజలు తమకే అధికారం ఇస్తారని ఆయన నమ్మకంగాచెప్పారు. అయితే అంతకు వారం రోజులముందే మాజీ సిఎం పిజూష్ కాంతి బిస్వాస్ ఆధ్వర్యంలో త్రిపుర టిఎంసిలో చేరిపోయారు. ఇక నాగాలాండ్‌పరిస్థితిని చూస్తే అక్కడ ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ఒక్కటే. అందువల్లప్రజలు తమకే ఓట్లువేస్తారని కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ కె.థేరీ చెపుతున్నారు.

నాగాల రాజకీయ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వంలో విభజన సమస్యలు ఎదుర్కొంటున్నదని అన్నారు. తూర్పు నాగాలాండ్‌ను ఫ్రాంటియర్ నాగాలాండ్‌గా మార్చాలన్న డిమాండ్‌పై ప్రస్తుత ప్రభుత్వం పనిచేయడం ఆయనకు సుతరామూ ఇష్టంలేదు. మొత్తంగా చూస్తే ఈ మూడు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పునాదులను పటిష్టంచేసుకుని క్షేత్రస్థాయినుంచి బలపడాల్సిన అవసరాన్ని నొక్కిచెపుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 197, మృతి ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,447

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్15: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 197 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,017 మంది కోలుకోగా 3767 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,663కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,252కి చేరగా, 79,87,650 మంది వరకు కోలుకున్నారు. 1,48,409మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,355కి చేరింది. అందులో 67,54,394 మంది కోలుకున్నారు. 71,527మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,619కి చేరింది. అందులో 40,29,910మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,283కి చేరింది. అందులో 35,56.179 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన మీరా మాట్లాడేది?

### ఐక్యరాజ్యసమితిలో పాక్‌పై జైశంకర్ తీవ్ర వ్యాఖ్యలు

**ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. ఒసామా బిన్ లాడెన్ లాంటి భీకర ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించిన దేశానికి పొరుగు దేశ పార్లమెంట్‌పై దాడికి పాల్పడిన వారికి ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికపై సుద్దులు చెప్పే అర్హత లేదని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్చా కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని రక్షించడానికి అంతర్జాతీయ వేదికలను కొన్ని దేశాలు దుర్వినియోగం చేస్తున్నాయని పరోక్షంగా చైనా, పాకిస్థాన్‌లపై ఘాటు విమర్శలు చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అంతర్జాతీయ శాంతి భద్రతల నిర్వహణ సంస్కరణలపై చర్చ జరుగుతుండగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో జైశంకర్ దాయాదికి ధీటుగా బదులిచ్చారు. సమస్యలపై ఉత్తమ పరిష్కారం కోసం శోధిస్తున్నప్పుడు ఇలాంటి ముప్పులను సాధారణంగా తీసుకోకూడదు అన్నారు.

## వాయవ్య పాకిస్థాన్‌లో బాంబుదాడి

### ఇద్దరు మృతి, 14 మందికి తీవ్రగాయాలు

**పెషావర్, డిసెంబరు 15:** రోడ్డుపక్కనే ఉన్న ఒక బాంబు పేలడంతో ఒక సైనికుడు, అటుగా వెళుతున్న మరొక పౌరుడు మరణించారు. కనీసం 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి వాయవ్యపాకిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. స్థానిక పోలీసు అధికారి ఖలీద్ వాజిర్ మాట్లాడుతూ సెక్యూరిటీ దళాల కాన్వాయ్ లక్ష్యంగా బాంబులు వేయాలన్న కుట్రజరిగిందని, మిరన్‌షా పట్టణం మీదుగా ఖైబర్‌ఫఖ్తూన్‌క్వా ప్రావిన్స్‌వైపు వెళుతుండగా ఈ బాంబుపేలినట్లు చెప్పారు. ఆప్రాంతం ఆఫ్ఘన్‌ఫ్రాంటియర్‌కు సమీపంలోనే ఉంటుంది. ఈ పేలుడు వల్ల సమీపంలోని షాపులు ధ్వంసం అయ్యాయి. గాయపడినవారిలో ఎక్కువ మంది భద్రతా సిబ్బందే ఉన్నారు. ఈపేలుడుకు బాధ్యత వహిస్తూ ఏ ఒక్కసంస్థ కూడా ముందుకు రాలేదు. అయితే ఈపర్వతశ్రేణులు, ఏకాకిగా ఉన్న ఈప్రాంతం ఒకప్పుడు పాకిస్థానీ తాలిబన్‌కు పట్టున్న ప్రాంంగా ఉంది. ఇపుడు అదే తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ లేదా టిటిపిగా చెపుతున్నారు.

ఈ పార్టీ ఇపుడు పొరుగు ననే ఉన్న ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ల మద్దతుతో కొనసాగుతోంది. స్థానికంగా ఉంటున్న తాలిబన్లు ఇటీవలికాలంలో సెక్యూరిటీ దళాలపై ఏకపక్షంగా కాల్పులు, దాడులుచేస్తున్నారు. నెలరోజులపాటు పాకిస్థాన్ ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందంచేసుకున్నా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు ఈ ఫ్రాంటియర్ ప్రాంతాలకు రక్షణ కల్పించడంలో విఫలం అవుతున్నారు. అంతేకాకుండా పాకిస్థానీ తాలిబన్ మిలిటెంట్లు, నాయకులకు ఈ సరిహద్దుల్లో స్థావరాలకు అనుమతులివ్వడం, చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఈపరిస్థితులు ఏర్పడుతున్నట్లు తేలింది.



# గోధ్రా అల్లర్ల కేసులో శిక్షా ఖైదీకి సుప్రీం బెయిల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** గోద్రా అల్లర్లు, సబర్మతి ఎక్స్‌ప్రెస్ బోగీల దగ్ధంకేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఖైదీకి సుప్రీంకోర్టు గురువారం బెయిల్ మంజూరుచేసింది. గడచిన 17 ఏళ్లుగా ఆయన జైలుశిక్షను అనుభవిస్తున్నారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలు న్యాయవాదిచేసిన విజ్ఞప్తిని పరిగణనలోనికి తీసుకన్నారు. నిందితుల్లో ఒకరయిన ఫారూక్‌కు బెయిల్ మంజూరుచేయాలని ఇప్పటికీ ఆయన శిక్షాకాలం పూర్తి అయిందన వాదించారు. గుజరాత్‌ప్రభుత్వం తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా ఈ నేరం అత్యంత హేయకరమైనదని, 59 మంది వారిలో మహిళలు, చిన్నారులు కూడా సజీవంగా దహనం అయ్యారని నిందితులు, దోషుల అప్పీళ్లను సత్వరమే విచారణచేయాలని వాదించారు. ఇదేమీ చిన్నపాటి నేరం కాదని, రాళ్లు రువ్విన నేరరం కిందకు రాదని చెపుతూ ఈ నేరం అత్యంత హేయకరమైనదని, తీవ్రతతో ఉన్నదని అందువల్లనే అప్పీళ్లను విచారించాలని బెయిల్‌ను ఇవ్వకూడదని వాదించారు. నిందితుడు ఇతరులను రెచ్చగొట్టి రాళ్లురువ్వి ప్రయాణీకులను తీవ్రంగా గాయపరిచారని, సాదారణపరిస్థితుల్లో రాళ్లురువ్వడం చిన్ననేరమేనని అయితే ఈకేసులో పరిస్థితి వేరని అన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నిందితుడు బెయిల్‌కు అర్హుడేనని ఆయన దరఖాస్తును అనుమతించి బెయిల్ మంజూరుచేస్తున్నట్లు సుప్రీంబెంచ్ చెప్పింది. 2004నుంచి తాను జైలులోనే ఉన్నానని, 17 ఏళ్లపాటు జైలుశిక్షను పూర్తిచేసానని, తన వాదనలు వినిపించాడు. దీనితో బెంచ్ ఆయన వాదనలను అనుమతించి బెయిల్‌మంజూరుచేసింది. అయితే దిగువ విచారణకోర్టు నిబంధనలు షరతులు వర్తిస్తాయని వెల్లడించింది. ఈకేసుకుసంబంధించి ఇతరత్రా ఉన్న పిటిషన్ల వివరాలు తెలియజేయాలని వాటిని కూడా పరిశీలనచేస్తామన్నారు. ఫరూక్‌తోపాటు అనేకమందిపై రాళ్లురువ్వినట్లుగా కేసులునమోదుచేసారు. దగ్ధం అయిన సాబర్మతి ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులపై రాళ్లు రువ్వినట్లు కేసులునమోదయ్యాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్6 కోచ్ గోద్రాలో 2002 ఫిబ్రవరి 27వ తేదీ దగ్ధం అయింది. ఈకేసులో 59 మంది చనిపోయారు. అంతకుముందు గుజరాత్‌ప్రభుత్వం కొందరు నిందితుల బెయిల్ అభ్యర్థనలను తీవ్రంగా వ్యతిరేకించింది. అంతకుముందు 2017 అక్టోబరులో అహ్మదాబాద్ హైకోర్టు నిందితులకు జీవితఖైదు, మరణశిక్షలను విధించింది. గోద్రా రైలు దగ్ధంకేసులో మొత్తం 11 మందిని దోషులుగా తేల్చింది. అలాగే 20 మందికి జీవితఖైదు శిక్షను కూడా పక్కనపెట్టింది. ఒకరికి మంజూరయిన తాత్కాలికబెయిల్‌ను 2023 మార్చివరకూ అనుమతించింది.

# ఈశాన్యంలో రాఫెల్ జెట్ యుద్ధ విమానాల విన్యాసాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి చైనాతో సరిహద్దుల వ్యవహారంలో తాజాగా ఉద్రిక్తతలు చోటుచేసుకున్న తరుణంలో దేశంలోని ఈశాన్య ప్రాంతాన్నంతటినీ కవర్ చేస్తూ గురువారం భారత వైమానిక దళం పూర్తిస్థాయిలో బలోపేతంగా ఉన్న రాఫెల్ జెట్ యుద్ధవిమానాలతో ప్రధానమైన విన్యాసాలను ప్రారంభించింది. రెండురోజులపాటు జరిగే ఈ యుద్ధవిమానాల విన్యాసాల్లో భాగంగా ఈ ప్రాంతంలో రాఫెల్ యుద్ధవిమానాలతోపాటు ఇతర వైమానిక ఆయుధ సంపత్తిని మోహరించారని, ఈ విన్యాసాలు ఇక్కడి ప్రజలకు చిరపరిచితమేనని ఐఎఎఫ్ తెలిపింది. వైమానిక ఆయుధ సంపత్తిలో భాగంగా చివరి విడత 36 రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు వైమానిక దళంలో చేరి మరింత బలోపేతమైందని ఐఎఎఫ్ సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసింది. హాసీమారాలో గత యేడాది జులైలో ఈస్టర్న్ ఏయిర్ కమాండ్‌కు చెందిన 101 స్క్వాడ్రన్‌లోకి రాఫెల్ యుద్ధవిమానాన్ని ఐఎఎఫ్ ప్రవేశపెట్టిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నది. దాదాపు 18 యుద్ధవిమానాలతో కూడిన తొలి రాఫెల్ స్క్వాడ్రన్ అంబాలాలోని వైమానిక స్థావరంలో ఉన్నది. యుద్ధ విమానాల్లో చివరి 36 ఐఎఎఫ్ రాఫెల్ యుద్ధవిమానాలు యుఎఇ వైమానిక దళం ట్యాంకర్ నుంచి వేగవంతమైన మార్గంలో భారత్‌కు చేరుకున్నాయని ఐఎఎఫ్ తెలిపింది. ఫ్రెంచ్‌లో తయారైన యుద్ధ విమానం హాసీమారాలోని రెండో రాఫెల్ స్క్వాడ్రన్‌లో చేరిందని, దాంతో యుద్ధవిమానాల సంఖ్య 18కి చేరిందని ఐఎఎఫ్ వర్గాలు తెలిపాయి. తూర్పు ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో సుఖోయి-30ఎంకెఐ వంటి యుద్ధవిమానాలతో పాటు రెండో స్క్వాడ్రన్‌కు చెందిన రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు కూడా ఈ మెగా వైమానిక విన్యాసాల్లో పాల్గొని మన వైమానిక సత్తా చాటాయి. అయితే వైమానిక విన్యాసాలను ప్రదర్శించే అంశం చాలా ముందుగానే నిర్ణయిందని, అంతేతప్ప తవాంగ్ సెక్టార్ ఇటీవల సంభవించిన పరిణామాలకు ఎటువంటి సంబంధం లేదని ఐఎఎఫ్ అధికారి ఒకరు చెప్పారు. తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట భారత్-చైనా దేశాల సైనిక బలగాలు ఘర్షణకు దిగాయని గత సోమవారం భారత సైన్యం పేర్కొన్నది. రెండు దేశాల బలగాలు ఎదురుపడడంతో రెండువైపులా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది.



తూర్పు లడఖ్‌లో గత 30 నెలలుగా సరిహద్దుల్లో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తాజా రెండువైపులా సైనిక బలగాలు ఘర్షణకు దిగాయి. అయితే.. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌ట్సే వద్ద సరిహద్దు స్థితులను చైనా సైన్యం ఏకపక్షంగా మార్చడానికి సిద్ధపడుతుండగా వారి ప్రయత్నాలను భారతీయ సైనిక దళాల ధైర్యంగా ఎదుర్కొన్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం పార్లమెంట్‌లో స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ పెనుగులాటలో భారత దళాలకు చెందిన సైనికులు మరణించడం కానీ, తీవ్రంగా గాయపడిన ఘటనలు కానీ జరగలేదని ఆయన

## యాసిడ్ దాడి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీలో స్కూల్ విద్యార్థిని బుధవారం జరిగిన యాసిడ్ దాడి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్లి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థినిపై యాసిడ్ చల్లారు. అయితే ఈ ఘటనతో ప్రమాకరమైన యాసిడ్ అందరికీ ఎంత సులభంగా దొరుకుతుందో మరోసారి బహిర్గతమైంది. యాసిడ్ విక్రయాలపై సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ అది మార్కెట్లో లభిస్తోంది. ఇప్పుడు ఢిల్లీ విద్యార్థినిపై దాడి చేసిన నిందితులు యాసిడ్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో ఆర్డర్ పెట్టి ఇంటికి తెప్పించుకున్నారు. దీంతో ఇంత సులభంగా యాసిడ్ ఎలా దొరుకుతుందని ఇ-కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌కు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. అయితే ఈ సంస్థలు దీనిపై ఇంకా స్పందించాల్సి ఉంది. ఢిల్లీ విద్యార్థినిపై యాసిడ్ దాడి ఘటనకు సంబంధించి ముగ్గురు నింది తులను పోలీసులు 12 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు. బైక్‌పై వచ్చి దాడి చేసిన సచిన్ అరోరా, హర్షిత్ అగర్వాల్‌తో పాటు వీరికి సాయం చేసిన వీరేందర్ సింగ్‌ను అరెస్టు చేశారు.

## మద్యం తాగితే చస్తారు

### బీహార్ సిఎం ఘాటు వ్యాఖ్య



**పాట్నా, డిసెంబరు 15:** బీహార్‌లో కల్తీ మద్యం తాగి 40 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష బిజెపితో పాటు బాధిత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. వీటిపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి పరిహారం ఇచ్చే ప్రస్తే లేదని తేల్చి చెప్పారు. మద్యం తాగితే చస్తారని ఘాటుగా వ్యాఖ్యానించిన ఆయన, ప్రజలు ఈ విషయంపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2016 నుంచి మద్యనిషేధం అమల్లో ఉన్న విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తుచేశారు. కల్తీ మద్యం తాగా గతంలోనూ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని అడుగుతున్నారు. మద్యం తాగినవారు కచ్చితంగా చనిపోతారు. ఇందుకు మన కళ్లముందున్న ఘటనే సాక్ష్యం అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. మద్యపాన నిషేధం అమల్లో లేని సమయంలోనూ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేవలం బీహార్‌లోనే కాకుండా నిషేధం అమల్లో ఉన్న గుజరాత్‌తోపాటు పంజాబ్‌లోనూ ఈ తరహా ఘటనలు జరిగాయన్నారు. బీహార్‌లో మద్యనిషేధ అమలుకు అన్ని రకాలుగా కృషి చేస్తామన్నారు. కాగా బీహార్ అసెంబ్లీలో కల్తీమద్యంపై విపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. అసెంబ్లీనుంచి వాకౌట్‌చేసి నిరసనప్రదర్శననిర్వహించారు. నితీష్‌కుమార్ వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. ఎవరు మద్యం తాగినా చస్తారని బీహార్‌సిఎం వ్యాఖ్యానించారు. హూచ్ దుర్ఘటనలో ఇప్పటివరకూ 26 మంది చనిపోయినట్లు తమకు నివేదిక వచ్చిందని సారన్ జిల్లామేజిస్ట్రేట్ రాజేశ్‌మీనా తెలిపారు. అక్కడి కల్తీమద్యం నిల్వలను తొలగించాలని ఆదేశించామని, మర్హౌరా డిప్యూటి ఎస్‌పి పోలీస్ ఇంద్రజిత్ బైఠాపై చర్యలు తీసుకుంటునానమన్నారు.

## న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వ పాత్ర పరిమితమే

### పార్లమెంటులో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** న్యాయమూర్తుల నియామకాల్లో కొల్లిజియం వ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు, సుప్రీం కోర్టుమధ్య నలుగు తున్న వివాదంలో కేంద్ర మంత్రిమరోసారి మళ్లీ వ్యాఖ్యలుచేసారు. న్యాయమూర్తుల నియామకాల్లోప్రభుత్వ ప్రమేయం కేవలం పరిమితంగా మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం వ్యవస్థపై చేసిన విమర్శలనేపథ్యంలోపార్లమెంటులో సభ్యులు పేరుకుని పోతున్న పెండింగ్‌కేసులపై చర్యలేమిటన్న ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. దేశవ్యాప్తంగా ఐదు కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెపుతూ మూల కారణం న్యాయమూర్తుల నియామకాల తీరుతెన్నులేనని పేర్కొన్నారు. కేసులపెండింగ్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని అయితే న్యాయమూర్తుల ఖాళీల భర్తీలోప్రభుత్వానికి పరిమిత పాత్ర మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం పేర్లను ఎంపికచేస్తుందని, వాటికి ప్రభుత్వానికి నేరుగా న్యాయమూర్తులను నియమించే అధికారం హక్కులు లేవన్నారు. ప్రభుత్వం తరచూ భారత ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టుప్రధాన న్యాయమూర్తులకు లేఖలురాసి పేర్లు సిఫారసుచేయాలని కోరతామని, అలాగే మహిళలకు కూడా సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని చెపుతామన్నారు. అయితే ప్రస్తుత వ్యవస్థ పార్లమెంటు లేదా ప్రజల సెంటిమెంట్‌ను ప్రతిబింబించడంలేదని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థలో ప్రభుత్వజోక్యం చేసుకుంటున్నదని చెపుతున్నారని, అంతకుమించి తాను చెప్పబోనని అన్నారు.

## ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### 65.57 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 66.65 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో ఈ వైరస్ పెరుగుదల ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 65.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.65 లక్షలమందిచనిపోయారు. మరో 37,776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.88 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.70 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.46కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.03 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.71 లక్షలమందిచనిపోయారు. మరో 9124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.53కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.27 కోట్లమందికి కరోనాసోకి 15.04 లక్షలమందిచనిపోయారు. మరో 9685 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.19 కోట్లకేఉపైగా నమోదుకాగా మరో 92.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.38 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,254 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,39,700 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.33 కోట్లమందికి కరోనాసోకి 22,704మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,48,461 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది.

## నేను బతికే ఉన్నా.. బాలీవుడ్ సీనియర్‌నటి వీణాకపూర్

**ముంబయి, డిసెంబరు 15:** బాలివుడ్ సీనియర్ నటి వీణాకపూర్‌ను ఆమె కుమారుడే హత్యచేసాడని గడచిన కొన్ని రోజులుగా వస్తున్న వార్తలు పుకార్లేనని తేలింది. వీణాకపూర్ తాను బతికే ఉన్నానని చెపుతూ విడియోను విడుదలచేసింది. అంతేకాకుండా ముంబయి పోలీస్ స్టేషన్‌లో ఎవరైతే ఈ పుకార్లను వ్యాపింపచేసారో చర్యలు తీసుకోవాలని ఆమె కుమారుడితో కలిసి వచ్చి ఫిర్యాదులుచేసింది. తనపై వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని, వాస్తవానికి వేరొక ప్రాంతంలో తనపేరు ఉన్న మహిలనే హత్యచేసారని, ఆ హత్య జుహులో జరిగిందని, అయితే తాను గోరేగావ్‌లో నివసిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె కుమారుడు అభిషేక్ ఛద్దా ఈ పుకార్లను ఖండించారు. తాను తన తల్లిని హత్య చేసానని అనేక మంది తనకు ఫోన్‌కాల్స్‌చేసి దూషించారని, ఇలాంటివి వ్యాపింపచేయవద్దన్నారు.

## నేడు పిడిఎస్ బియ్యంకు సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద వేలంపాట

**పద్మనాభం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

డిసెంబర్ 15 విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం లో ఇటీవల స్వాధీనం చేసుకున్న 13.150 కిలోల పిడిఎస్ బియ్యానికి వేలంపాట శుక్రవారం జరుగునని పద్మనాభ మండల తహశీల్దార్ లోకేశ్వరరావు తెలిపారు. గత ఏడాది స్వాధీనం చేసుకున్న 13.150 కిలోల బియ్యాన్ని పద్మనాభంలో ఉన్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద ఉదయం 10 గం.కు వేలంపాట జరుగునని ఆసక్తి గలవాళ్లు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## చింతపల్లి ఎంపిడిఓగా లాలం సీతయ్య

**చింతపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



చింతపల్లి ఎంపీడీవోగా లాలం సీతయ్య బాధ్యతలు అధికారికంగా స్వీకరించారు. దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో జి.మాడుగుల మండలానికి చెందిన ఈపిఓఆర్డి రమేష్‌ను తాత్కాలికంగా చింతపల్లి ఎంపీడీవోగా నియమించారు. ఇప్పటివరకు ఆయన విధులు నిర్వహించారు. సెల వుపై వెళ్లిన లాలం సీతయ్యను తిరిగి చింతపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన చింతపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.

## 17న గిరిజన సంఘం బంద్



**చింతపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**

ప్రభుత్వం కేబినెట్‌లో చింతపల్లి, కొయ్యూరు సరిహద్దుల్లో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తీర్మానం చేస్తూ సోమవారం ఆదాని శ్రీ సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ వారికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 17న గిరిజన సంఘం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం చింతపల్లి గిరిజన భవనంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు, వర్తక సంఘాలు, విద్యార్థి సంఘాలతో జరిగిన సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ కేబినెట్ తీసుకున్న పవర్ ప్రాజెక్టు నిర్మాణ తీర్మానాన్ని అందరూ వ్యతిరేకించాల్సిందేనని, ఈ నిర్ణయం ఏజెన్సీ ఐదవ షెడ్యూల్లో ఉన్న గిరిజన చట్టాలకు పూర్తిగా విరుద్ధమని, గ్రామసభ గాని పీసా చట్టానికి గాని 1/70 చట్టానికి గాని అటవీ హక్కుల కమిటీని గాని ఏమాత్రం లెక్కచేయకుండా రాజ్యాంగం కల్పించినటువంటి గిరిజన చట్టాలను ధిక్కరించి ఏకపక్షంగా ప్రభుత్వం ఏ అధికారంతో కేబినెట్లో నిర్ణయం చేస్తుందని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా కొన్ని నెలల తరబడి పవర్ ప్రాజెక్టు వల్ల 32 గ్రామాలు వేలాది మంది జనాభా నిర్వాశ్రయులవుతారని గిరిజన సంఘాలు పోరాడుతున్న ఏమీ తెలియనట్టు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదాని గ్రూప్‌కి కట్టబెట్టి గిరిజనులను నట్టేట ముంచే చర్యలు చేపడుతుందని ఇది ఏ మాత్రం సహించరాదన్నారు. నిన్న మొన్నటి వరకు గిరిజన ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు కింది స్థాయి ప్రజాప్రతినిధులు హైడ్రో పవర్ ప్రాజెక్టు రాదని భయపడవద్దని హామీ ఇచ్చిన వారు ఇప్పుడేమంటారని వారు ప్రశ్నించారు. ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే కాకుండా దీని వెనక కేంద్ర ప్రభుత్వం కుట్రలు కూడా దాగి ఉన్నాయని వారు ఆరోపించారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న గిరిజన వ్యతిరేక చర్యలను తిప్పికొట్టేందుకు బంద్‌ను జయప్రదం చేయడానికి కృషి చెయ్యాలన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మంగు, జస్వంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణపడాల్, సుందర్ రావు, గిరిజన వర్తక సంఘం రమణ, విద్యార్థి సంఘం నాయకులు రాజశేఖర్, గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు క్లాప్‌పై అవగాహన



**యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణ పురపాలక సంఘ పరిధిలో క్లాప్ ఆక్టివిటీస్‌లో భాగంగా గురువారం మున్సిపల్ ఆఫీస్ నందు నాల్గవ రోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఆధ్వర్యంలో 13 సచివాలయాల పరిధిలో ఎం.హెచ్‌జి సభ్యులు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లకు క్లాప్(జగనన్న స్వచ్ఛ సంకల్పం)పై అవగాహన, తడి పొడి చెత్తను వేరు చేయుట వల్ల కలిగే లాభాలు, ప్లాస్టిక్ నిషేధం, హోమ్ కంపోస్ట్ తయారు చేయు విధానం, యూజర్ చార్జెస్, పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం వాలంటీర్లకు, ఎస్‌హెచ్‌జి మెంబర్లకు ఎస్సే కాంపిటీషన్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ క్లాప్ పై తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు క్లాప్ మార్గదర్శకాలు అనుసరించి పట్టణాన్ని స్వచ్ఛ యలమంచిలిగా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంక్‌లో ముందుండడానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం చేశారు. టిపిఓ శ్రీలక్ష్మి, సిఎంఎం(మెప్మా) పద్మావతి, మేనేజర్ ప్రభాకర్, ఏఈ ఉమా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రంగు మారిన ధాన్యం అమ్మకాలకు చర్యలు

**యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ, మండల పరిధిలో సోమలింగపాలెం, గొల్లగుంట రెవెన్యూ పరిధిలలో తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గురువారం అనకాపల్లి జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన ప్రతీ రైతు పొలాలలో క్షేత్ర స్థాయిలో తమ సిబ్బంది పర్యటించి పరిస్థితిని పరిశీలించి, పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు. రంగు మారిన ధాన్యాన్ని రైతులు ధాన్యం కొనుగోళ్ల కేంద్రా లలో అమ్ముకోవడానికి చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. యలమంచిలి ఎడి ఏ సుమంత, ఎఈఓ దేవుడు, వీఎఎ రీనా, అనురాధ, రైతులు కర్రి పరమేశ్వరరావు, భూలోక నాయుడు, కొండలరావు, యల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు వేలంపాట




**నర్సీపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

నర్సీపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గురువారం వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటకు పాటదారులు భారీ ఎత్తున హాజరయ్యారు. సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో వేలం పాట నిర్వహించారు. ప్రతీ వాహనం మీద ధరను నిర్ణయించి ప్రదర్శనకు ఉంచారు ఎవరైతే అత్యధిక ధరకే పాడుకున్నారో వారికి నిబంధనల ప్రకారం వాహనాన్ని అందజేశారు.

## భూసాధన రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి


### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

**నర్సీపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



భూసాధన రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పిలుపునిచ్చారు. గురువారం నర్సీపట్నం కృష్ణాపేలేస్ వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో రామునాయుడు మాట్లాడారు. భూమిని నమ్ముకొని తాత ముత్తాతల నుండి అటవి బంజరు భూములను రెక్కలు ముక్కలు చేసుకుని జీడిమామిడి తదితర పంటలు సాగు చేసుకుంటూ పెట్టుబడి పెట్టి చేతికి పంట రాకపోయినా నష్టాన్ని భరించుకొని ఎటువంటి పంట రుణం లేక మరోవైపు ప్రభుత్వం నుంచి ఎటువంటి రైతు భరోసా ఇవ్వకుండా సాగు హక్కు కల్పించకుండా ఫారెస్ట్ రెవెన్యూ దాడులను భయభ్రాంతులకు గురవుతూ ఎన్నో నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా చేత పట్టుకుని ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ వేల ఎకరాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. తర్వాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కొన్ని చట్టాలను అమలులో తీసుకొని మరి కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాలను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాలంగా పేదల సాగు చేసుకుంటున్నా నివాసం ఉంటున్న ప్రభుత్వ భూములకు అన్ని హక్కులతో పట్టాలు ఇవ్వాలన్నారు. పేదలకు అన్యాయం చేసి అసైన్డ్ భూములు అమ్మకాలు రాష్ట్ర ప్రభుత్వం చేసిన 9/77 అసైన్డ్ చట్టం అన్ని సవరణలు రద్దు చేయాలని, కోనేటి రంగారావు భూ కమిటీ సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాల్లో చేర్చి పేదలకు- భూ పంపిణీ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలో భూసాధన రాష్ట్ర మం దస్సుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, రైతు సంఘం జిల్లా నాయకుల ఎ.జి.గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి నాడే శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు నల్లబెల్లి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చినగుమ్ములూరులో పంటకోత ప్రయోగం



**ఎస్.రాయవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని చినగుమ్ములూరు గ్రామంలో పంట కోత ప్రయోగం చేపట్టినట్లు మండల వ్యవసాయశాఖాధికారి సౌజన్య తెలిపారు. గురువారం ఉదయం చినగుమ్ములూరులో ఎంపిక చేసిన పంటపొలాల్లో పంటకోతను నేషనల్ స్టాటికల్ ఆఫీస్ నుండి వచ్చిన సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కేవీ సురేష్ కుమార్ నేతృత్వంలో జరిపారు. గ్రామంలో ఎంపిక చేయబడిన ప్లాట్ నుండి పంట కోత ప్రయోగం ద్వారా పంట దిగుబడి నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. విఏఏ రోజా రోహిణి రైతులు పాల్గొన్నారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలకు వెళుతున్న బిల్డర్లను అభినందించిన మాజీ మంత్రి అయ్యన్న



**నర్సీపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

ఈ నెల 18న తిరుపతిలో జరుగు మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలకు నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన మర్రా రామ్‌కి, 26వ వార్డుకు చెందిన ఎస్.ప్రతిక్‌లు బాడీ బిల్డింగ్ కోచ్ గొలుసు పురుషోత్తం, టిఎస్.సాల్మన్ రాజు, ఏపిఎఫ్ బిసిఎ జనరల్ సెక్రటరీ వారి ఆధ్వర్యంలో వెళుతున్నారు. ఈ మేరకు గురువారం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడును వీరంతా కలిశారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి విజేతలు కావాలని అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మర్రా రామ్‌కి తండ్రి రమణ, ఎస్.ప్రతిక్ తండ్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

బి.కె.నాయుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-2, విశాఖపట్నం వారి సూచనల మేరకు 11కెవి శాంతినగర్ ఫీడర్లో మరమ్మత్తు పనులు చేపడుతున్నందున అంబేద్కర్‌నగర్, శాంతినగర్, నేతాజీ నగర్, గురజాడ నగర్, ఎన్ఎడి తదితర ప్రాంతాల్లో శుక్రవారం 16 డిసెంబర్ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన



**మాడుగుల డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మాడుగుల గ్రామంలో గల తుడుము వీధిలో ఆరో నెంబర్ అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి ఎంపిపి వి.రామధర్మజ గురువారం శంకుస్థాపన చేశారు. సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో రూ.16 లక్షలతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నారు. ఈ మొత్తంలో రూ.13.5లక్షలతో అంగన్వాడి భవనం, రూ.2.5 లక్షలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీపీ చెప్పారు. మూడు మాసాల్లో ఈ భవన నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. గత ప్రభుత్వం స్థలాలు లేవంటూ పక్కన పెట్టారని తమ ప్రభుత్వం స్థలాలు సేకరించి పక్క భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎడ్ల కళావతి, సహకార సంఘ అధ్యక్షుడు పి వెంకట్రావు, కోఆప్షన్ నెంబరు షేక్ అనీషా, ఆర్బిక ఛైర్మన్ కే శ్రీధర్,వార్డు సభ్యులు వేమన గణేష్,ఎడ్ల హేమంత్, బి అప్పలరాజు పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శిరిజాం కన్నూరు వారి కళ్ళాలులో పశు వైద్య శిబిరం



**మాడుగుల డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం శిరిజాం కన్నూరు వారి కళ్ళాలలో గురువారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 పశువులకు పేడ పరీక్షలు, 20 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. అలాగే 48 పశువులకు పాములు మందు పంపిణీ చేశారు. ఖండివరం పశువైద్య అధికారి డా.సి.హెచ్. గణేశ్ పాడి రైతులకు పశుబడి కార్యక్రమం నిర్వహించి పాడి పశువులకు పొదుగు వాపువ్యాధి రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు గురించి వివరించారు. ల్యాబ్ టెక్నీషియన్ ఆర్.వి.వి. కుమారి, పశు వైద్య సహాయకులు రిషి కిరణ్, ముర్తా శ్రీనివాసరావు, అప్పలరాజు, భానుచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**చోడవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త**

అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి వేడుకలు గురు వారం చోడవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త, అంతర్జాతీయ వాసవి క్లబ్ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు స్థానిక కన్యకా పరమేశ్వరి సత్రంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడానికి ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్ కుమార్ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గురుకులం విద్యార్థి మృతి



**జి.మాడుగుల, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డ విద్యార్థి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఈ నెల 6న ముగ్గురు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డ జర్త కొండబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో తోటి ఇద్దరు విద్యార్థులు గుండెపై కాలుతో బలంగా తన్నడంతో శ్వాశఆడక ఇబ్బంది పడటాన్ని గమనించిన పాఠశాల హెల్త్ అసిస్టెంట్, క్లాస్ టీచర్ స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. తర్వాత విద్యార్థి స్వగ్రామ పెదబయలు మండలం మల్లెపుట్టు గ్రామానికి పాఠశాల సిబ్బంది పంపించేశారు. అప్పటి నుండి ముభావంగా ఉన్న కొండబాబును తల్లిదండ్రులు ప్రశ్నించగా జరిగిన విషయం చెప్పాడు. ముక్కు నోరు నుండి రక్తం కారడం తగ్గక పోవడంతో బుధవారం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని గమనించిన వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించడానికి విశాఖ పట్నం కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కొండబాబు మృతి చెందారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

### జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు

**నక్కపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలో రెండు ధాన్యం కొనుగోలు క్లస్టర్‌లు గొడిచెర్ల, వేంపాడు రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆయన రైతుల నుండి ధాన్యం కోనుగోలు విధా నంలో ప్రభుత్వం విధివిధానాలు రైతులకు వివరించారు. గొడిచర్ల గ్రామంలో మండోస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పొలాలను పరిశీలించిన ఆయన పనలు మీద తడిచిన పొలాలు 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం వాటికి నష్టపరిహారం వర్తించదని తెలిపారు. అలాగే కోయకుండా ఉన్న వరి పొలాలు 33 శాతం కంటే అధికంగా నష్టం వాటిల్లితే నష్టం పరిహారం నమోదు చేయుటకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏ డీ) టిఎస్ రాజ్‌కమల్, మండల వ్యవసాయధికారి ఉమప్రసాద్, వ్యవసాయ సహాయకులు సురేంద్ర, రాకేష్, గ్రామ సర్పంచ్ రమణ, ఎంపిటిసీ గోవిందు రైతులు పాల్గొన్నారు.

## నేడు కార్‌షెడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పీఎం పాలెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు 33/11 పీఎం పాలెం సబ్‌స్టేషన్‌లో 11 పీఎం పాలెం ఫీడర్, పెప్సీ ఫీడర్ మరమ్మత్తు పనులు చేపడుతున్నందున కార్ షెడ్, గాయత్రి నగర్, బాబా నగర్, సాంకేతిక కాలేజ్, పిలకవాని పాలెం ప్రాంతాలకు శుక్రవారం 16 డిసెంబర్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని తెలిపారు.

## పారిశుద్ధ్యానికి అదనపు నిధులు ఇవ్వండి

### అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీనివాస్తవకు విన్నవించిన పెద్దలబుడు సర్పంచు పెట్టెలి దాసుబాబు

**అరకులోయ, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



గ్రామాల్లో నిధులు లేక పారిశుధ్యం మెరు గుకు తగిన చర్యలు తీసుకోలేక పోతున్నామని పెద్దలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అరకులో ఆక స్మిక తనిఖీకి వచ్చిన అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవకు విన్నవించారు. అసిస్టెంట్ కలెక్టర్ గురువారం అరకులోని పారిశుధ్యం పనులు, ప్లాస్టిక్ నిషేధం అమలు తీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ బ్యాన్ పర్యాటక ప్రాంతం అరకులో ఏ విధంగా అమలు జరుగుతుందన్న విషయాన్ని ఆయన నేరుగా ప్రతి దుకాణం వద్దకు వెళ్లి పరి శీలించారు. అరకులో పారిశుధ్యం పనులు ఏ విధంగా జరుగుతున్నాయని నేరుగా పరిశీలించి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మ్యూజియాన్ని సందర్శించి ప్రత్యేకంగా తిలకించారు. గిరి జన సాంప్రదాయాల ఉట్టిపడే విధంగా ఉన్న అక్కడ కళాకృతులు, గిరిజన వ్యవసాయ ఉత్పత్తుల విత్తనాలు పరిశీలించి వాటి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయనకు పంచాయితీకి సంబంధించిన పలు సమస్యలను దాసుబాబు వివరించారు. నిధులు లేమితో పంచాయతీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాట్లాడారు. గిరిజన మ్యూజియానికి వచ్చే ఆదాయంలో కొంత భాగం గ్రామపంచాయితీకి ఇవ్వాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీనివాస్తవ్‌ని కోరారు. పర్యాటక ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధం జరిగితే ప్రకృతి అందాలను కాపాడిన వారమవుతామని దానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అసిస్టెంట్ కలెక్టర్‌కు సూచించారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్మించిన వ్యాపార సముదాయంలో దుకాణాలను గిరిజన నిరుద్యోగ యువతకు అందించే విధంగా తక్కువ అద్దె నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట ఎంపీడీవో వెంకటేష్, తహసిల్దార్ వేణుగోపాల్, పంచాయితీ సెక్రెటరీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా కన్వీనర్లు ఏర్పాటు



**ఆనందపురం డిసెంబర్15, ప్రభాతవార్త**

వైఎస్సార్సీపి పార్టీ పటిష్టతకు సచివాలయంలో ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేసి గెలిపే ధ్యేయంగా పనిచేయాలని భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి పసుపులేటి బాలరాజు శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆనందపురం మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం మూడు మండలాల నియోజవర్గ స్థాయి కన్వీనర్లు ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేసే విధంగా నాయకులు కార్యకర్తలు కన్వీనర్లు పనిచేయాలన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలు తావు ఇవ్వకుండా పనిచేయాలన్నారు ఇందుకు కింద స్థాయి నుండి సమాచారం అందించాలన్నారు. ప్రతి సచివాలయంలో కన్వీనర్‌లు నియామకం లో భాగంగా ముగ్గురిలో ఒక మహిళ ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు నాయకులు కాకర్లపూడి వరహాలరాజు దాట్ల పెదబాబు మణి శంకర్ నాయుడు వైస్ ఎంపీపీ పంద్రంకి శ్రీను, కోరాడ ముసలి నాయుడు బోట్ట రామకృష్ణ, గన్ రెడ్డి శ్రీను బిఆర్‌బి నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ మూడు మండలాల వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలో 49 అంగన్వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

**పాడేరు, డిసెంబర్15, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఖాళీగా ఉన్న 49 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 37 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, రంపచోడవరం డివిజన్ ఫరిధిలో చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు అంగన్వాడీ ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చింతూరు డివిజన్ ఫరిడిలో ఖాళీగా ఉన్న ఏడు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2022 డిసెంబర్ 17 నుండి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దర ఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2022 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సం.లు పూర్తి చేసి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18 సంవత్సరాలు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## తహశీల్దార్ ఆత్మహత్యపై నిష్పాక్షికంగా విచారణ జరిపించాలి

### అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి డిమాండ్

**పాడేరు, డిసెంబర్15, ప్రభాతవార్త**

పెదబయలు మండల తహశీల్దార్ శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని, ఈయన మరణానికి ప్రభుత్వం, ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణయే బాధ్యత వహించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం అన్నారు. తహశీల్దార్‌పై తీవ్రమైన పని ఒత్తిడి, ప్రాజెక్టు అధికారి పరుష పదజాలంతో దుర్భాషలాడటం, అవమానించడం వలన అతను మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గతంలో అనేక మార్లు ఎంతోమంది ఉద్యోగులను వ్యక్తిగతంగా పరుష పదజాలంతో దూషించి, అవమానించారని ఇది తగదన్నారు. ఆయన మాటలతో ఉద్యోగులు ఎంతో మానసికక్షోభకు గురి చేశారని తెలిపారు. గతంలో సీఆర్టీ ఉపాధ్యాయులను, ఉద్యోగినులను, వివిధ ఉద్యోగ సంఘ నాయకులను అవమానించారని తెలిపారు. ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ తన మాట తీరు, పద్ధతి మార్చుకోవాలని, లేని పక్షంలో ఉద్యోగుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తన వైఖరి మార్చుకోకపోతే ఉద్యోగుల పక్షాన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతున్నారు. తహశీల్దార్ మరణానికి బాధ్యులను చేస్తూ ఉప తహశీల్దార్ కుమారస్వామిను, సీనియర్ అసిస్టెంట్ మత్స్యరాజులను సస్పెండ్ చేయడం ప్రాజెక్టు అధికారి తన తప్పుకు ఇంకొకరిని బలిపశువు చేయడమేనని అధ్యక్షులు ముఖిశేషాద్రి అన్నారు. వెంటనే సస్పెండ్ చేసిన ఉప తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్‌లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్‌కు ఎంపికైన మట్టిలో మాణిక్యం

**ఎస్.రాయవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు మట్టిలో మాణిక్యంలా తమ పాఠశాల విద్యార్థి ఎంపికయినట్లు కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు నమ్మి సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పి.లోకేష్ అండర్ 14 విభాగంలో జిల్లాస్థాయిలో జరిగిన క్రికెట్ పోటీలలో ఫాస్ట్ బౌలింగు వేయడం ద్వారా రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో తనదైన శైలిలో పొదుపుగా బౌలింగు చేయడం తన ప్రతిభకు నిదర్శనమన్నారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## కేంద్రం నిధులిస్తున్నా ఇళ్ళు కట్టలేని రాష్ట్రం

### బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు

**పాడేరు, డిసెంబర్15,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పట్టణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఇళ్ల నిర్మాణానికి 100 శాతం నిధులు కేంద్రమే ఇస్తున్నా, వాటిని వినియోగించుకుని పేదల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవటం దారుణం అని బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన (గ్రామీణ) పథకం కింద రాష్ట్రానికి 1.82 లక్షల గృహాలు కేటాయిస్తే ముడున్నారేళ్లలో 5 మాత్రమే పూర్తి చెయ్యటం, వైకాపా ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్త శుద్ధినీ తెలియజేస్తుందనీ గురువారం వెల్లడించారు. పేద ప్రజలు సొంత ఇళ్లల్లో ఉండటం వైసీపీ ప్రభుత్వానికి ఇష్టం లేనట్టుందని 2019-23 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాలు 97 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తే, ముఖ్య మంత్రి జగన్ 5 ఇళ్ళు మాత్రమే కట్టారు. సంక్షేమ ప్రభుత్వమని ఒకవైపు చెబుతూ మరో వైపు పేదలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం. గత ఆర్థిక సంవత్సరం 50 వేల సోలార్ పంపుసెట్లను అందించమని నిధులిస్తే, వాటిని వినియోగించకుండా తిరిగిచ్చేశారని కరోనా సమయంలోనూ కేంద్రం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని పక్కా దారి పట్టించి పేద ప్రజల పొట్ట కొట్టిన దుర్మార్గ ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని మండి పడ్డారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేశ్వరరావు, మినుముల గోపాల పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు జరపడంపై అభ్యంతరం

**భీమునిపట్నం,డిసెంబర్ 15, ప్రభాతవార్త**



భీమునిపట్నం పి.హెచ్.సి, (ప్రభుత్వ ఆసుపత్రి)లో క్రిస్మస్ వేడుకలు జరిగితే హిందూ పరిరక్షణ కమిటీ పాల్గోవడంపై వైకాపా నాయకులు అభ్యంతరం తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ 23న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిపారనీ ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ కన్వీనర్, నూకాలమ్మ అమ్మవారి ట్రస్ట్ చైర్మన్ వాసుపిల్లి కొండబాబు హాజరవడంపై తీవ్ర అభ్యంతరం చేశారు. హిందూమతం కు వ్యతిరేకులం కాదనీ, హిందూ మతం పట్ల ఎప్పుడూ గౌరవంతో ఉంటామనీ చెప్పారు. క్రిస్మస్ వేడుకలు ఎక్కడ అయినా జరిపేవిధంగా ఉండాలనీ, ఆసుపత్రిలో జరపడం రోగులకు ఇబ్బంది కరమనీ, రోగులు ప్రశాంతతో ఉండాలనీ, వారికి ఇబ్బందులు కలుగజేయకూడదనీ తెలిపారు. వైకాపా నాయకులు వాసుపిల్లి ఎల్లాజీ, కదిరి ఎల్లాజీ, గుండాసు మధునాయుడు, గౌరపల్లి సన్యాసిరావు, చెల్లూరి గౌరీనాయుడు, నాగేంద్ర, ప్రకాష్, మైలపిల్లి ఆదిశేషు, ఎచ్చెర్ల హరి పాల్గొన్నారు.

## సచివాలయాలు సందర్శించి పలు సూచనలు చేసిన మున్సిపల్ ఆర్‌డి



**యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలో గల పలు సచివాలయాలను గురువారం మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆయన సచివాలయాల సిబ్బందితో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రీవిన్సెస్ పరిష్కరించాలని సూచించారు. యలమంచిలి శేషు గెడ్డ వద్ద గల కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలించి మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పేకాట ఆడుతున్న వారి మీద పోలీసుల దాడి, నగదు స్వాధీనం

**యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మండలంలోని పులపర్తి, కొక్కిరాపల్లి గ్రామాల్లో పేకాట ఆడుతున్న వారిపై గురువారం రూరల్ ఎస్సై కె.సన్నిబాబు దాడి చేసి 10 మంది వ్యక్తులు నుంచి రూ.22,380ల నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

శుక్రవారం 16 డిసెంబర్ 2022


## రాజధాని వైజాగ్‌లో 12మినీ ఫ్లైఓవర్లకు
# రూ.350కోట్లు ఆమోదం..





అల్లిపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విశాఖ నగరాన్ని దశాబ్దాలుగా వేధిస్తోన్న ట్రాఫిక్ సమస్యలకు త్వరలో ముగింపు పలకనుంది. అనకాపల్లి నుంచి విశాఖ నగరం గుండా ఆనందపురం వరకు జాతీయ రహదారిపై 12మినీ ఫై బోర్లు నిరి ్మంచడానికి జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) సంసిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనల మేరకు వన్‌టైం ఇన్‌వెస్ట్‌మెంట్‌స్కీం కింద ఈ మినీ ఫ్లై ఓవర్లను మంజూరు చేసింది. కేవలం 67కి.మీ. పరిధిలోనే 12మినీ ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ఆమోదం తెలపడం విశేషం, విశాఖ, గంగవరం పోర్టులు, విశాఖ విమానశ్రయంతోపాటు త్వరలో నిర్మాణం ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదారుల జంక్షన్లలో ఈ మినీ ఫ్లై ఓవర్లు నిర్మిస్తారు. అందుకోసం రూ.350కోట్ల అంచనాలతో ఎన్‌హెచ్‌ఏఐ ప్రాథమికంగా అనుమతులు మంజూరు చేసింది. సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) లను రూపొందించేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి కన్సల్టెన్సీలను ఖరారు చేసింది. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ఆ 12జంక్షన్ల భౌగోళిక స్వరూపాన్ని అనుసరించి 3డిజైన్లలో ఫ్లై ఓవర్లు నిర్మించనుంది...నాలుగు రోడ్ల జంక్షన్ అయితే ప్లస్ మూడు రోడ్ల కూడలి అయితే వై రెండు రోడ్ల కూడలి అయితే టీ ఆకృతిలో వాటిని నిర్మించాలని నిర్ణయించారు. అవసరమైన ప్రదేశాలలో ంల అండర్ పాస్ లు నిర్మిస్తారు. భవిష్యత్తులో విశాఖ మెట్రో రైలు నిర్మాణానికి ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఏఐను కోరింది. 12మినీ ఫై ఓవర్ల నిర్మాణానికి డీపీఆర్‌లను 2023 జనవరి చివరినాటికి ఖరారు చేసి ఆమోదించాలని భావిస్తున్నట్లుగా ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. మార్చి ఏప్రిల్ లో టెండర్ల ప్రక్రియ చేపట్టి ఏడాదిన్నరలో పూర్తిచేయాలని భావిస్తోంది. మినీ ఫ్లై ఓవర్లు నిర్మించే జంక్షన్లు ఇవే లంకెలపాలెం, దువ్వాడ, స్టీల్‌ప్లాంట్ మెయిన్‌గేట్, గాజువాక, డెయిరీ ఫాం, తాటిచెట్ల పాలెం, అక్కయ్యపాలెం, గురుద్వారా, సీతమ్మధార, మద్దిలపాలెం, ఎండాడ , మధురవాడ, ప్రదేశాలులో వుంటాయి అని పేర్కొన్నారు.

## కటకటాల్లోకి మర్డర్ నిందితులు

గోపాలపట్నం, డిసెంబరు 15, ప్రభాతవార్తః

వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులు కటకటాల పాలయ్యారు. పోలీసులందించిన వివరాల ప్రకారం మాధవధార ప్రాంతానికి చెందిన కర్రి కృష్ణ(57), బండి నారాయణరావు(39), కెల్లి వేణుగోపాలరావు(41), యమ్మల చంటి (40)లు స్నేహితులు. మేస్త్రి పనుల చేసుకునే నలుగురు త్రాగుడుకు బానిసలు. కాగా కృష్ణ గత కొంత కాలంగా మేస్త్రి పనులతో పాటు పనసకాయల వ్యాపారాన్ని కూడా నడిపే బండి నారాయణ భార్యతో పరిచయం పెంచుకుని అనుచితంగా ప్రవర్తించేవాడు. ఈ విషయంలోనే కృష్ణకు నారాయణరావుకు మధ్య వివాదం నడుస్తుంది. కాగా మనస్తాపం చెందిన నారాయణరావు తన మిత్రులయిన వేణుగోపాలరావు, చంటిలకు విషయం చెప్పి బాధపడ్డాడు. దీనిపై ముగ్గురు కూడబలుక్కుని కృష్ణను తుదముట్టించేందుకు పథకం పన్నారు. ఈ నెల 9 వ తేదీన ముందుగా బిర్లా జంక్షన్ దగ్గరలో వున్న హిమాలయా బార్‌లో నలుగురు మద్యం సేవించారు. ఆనక కొత్తపాలెం చౌరస్తా వద్ద మద్యం, బిర్యానీలను కొనుగోలు చేసి మధ్యాహ్నం ప్రాంతంలో డిఎఆర్ నగర్ శివారు మూడు గుడుల సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ కూడా మద్యం సేవించి బిర్యాని ఆరగించారు. ఆనక ముందుగా అనుకున్న ప్రకారం వేణుగోపాలరావు తన ఫ్యాంటుకు వున్న బెల్టును తీసి కృష్ణ మెడకు చంటి సాయంతో బిగించాడు. నారాయణరావు మద్యం సీసాతో కృష్ణ తల పగులగొట్టాడు. చివరగా చంటి అక్కడే వున్న రాయితో కృష్ణ తలపై బలంగా మోదాడు. కృష్ణ చనిపోయాడని నిర్ధారించుకున్న ముగ్గురు నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల అందించిన సమాచారం మేరకు యల్లపువానిపాలెం విఆర్వో ఇల్లపు శివ సత్య హరి సంఘటనా స్థలానికి చేరుకుని హత్య విషయాన్ని పోలీసులకు సమాచారమందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాపు ప్రారంభించారు. ముందుగా హతుని వివరాలు తెలియకపోవడంతో పరిసర ప్రాంతాలలోని సిసి టివి ఫుటేజీలను పరిశీలించారు. కొత్తపాలెం జంక్షన్ వద్ద నలుగురు వ్యక్తులు మద్యం, తినుబండారాలను కొనుగోలు చేసినట్టు సమాచారం అందుకున్నారు. కాగా దినపత్రికల్లో మర్డర్ విషయాన్ని తెలుసుకున్న కృష్ణ గోపాలపట్నం పోలీసులను సంప్రదించాడు. తన తండ్రి గత మూడు రోజులుగా కనిపించడం లేదని చెప్పడంతో ఆయనను కెజిహెచ్‌కు తీసుకువెళ్ళగా మృతుడు తన తండ్రి కృష్ణగా గుర్తించాడు. దీంతో తీగ లాగిన పోలీసులకు నిందితులు పట్టుబడ్డారు. హిమాలయా బార్‌లో మద్యం సేవించిన నలుగురిని అక్కడి సిబ్బంది గుర్తుపట్టడంతో కేసు చిక్కుముడి వీడింది. తన భార్య పట్ల అనుచితంగా ప్రవర్తి ంచినందుకు మర్డర్ చేసామని, హత్యకు వేణుగోపాలరావు, చంటిలు సహకరించారని కృష్ణ అంగీకరిస్తు విఆర్వో శివ సత్య హరి వద్ద గురువారం లొంగిపోయాడు. హరి నారాయణరావును పోలీసులకు అప్పగించాడు. నారాయణరావుతో పాటు వేణుగోపాలరావు, చంటిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# దోసురులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దోసురు సచివాలయం దోసురు గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఎలమంచిలి శాసన సభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ(తేజ) నిర్వహించారు. జగనన్న మూడుళ్లే పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందలేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం తక్షనమే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈకార్యక్రమం దోసురు ఎస్‌సి కాలనీలో కడు పేదరికం లో వుండి ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించుకోలేక ఎమ్మెల్యే ని సహాయం కోరగా నూకరత్నంకు 10వేల రూపాయలు ఎమ్మెల్యే , తేజ ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమం అనంతరం హోసూర్ సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర ప్రూఫ్ బ్యాగ్స్ ను యువ నాయకుడు తేజ చేతుల మీదుగా అందజేయడమైనది ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మండాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.







### ప్రతీ సమస్యను సామరస్యంగా పరిష్కరించడమే
## గడపగడపకు కార్యక్రమం ముఖ్యఉద్దేశం...
### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి,(కోటపాడు) డిసెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో పాటుపడతామని అంతర్గత డ్రైనేజ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగుపరచాలని అధికారులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. కోటపాడు మండలం దీక్షితుల ఆగ్రహారం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన ఆయన గ్రామస్థులను పలకరించారు. గ్రామస్థుల నీటి అవసరాలు నిమిత్తం 29లక్షల రూపాయలతో ఇంటాంటికీ కుళాయిలు మిగతా11లో



## రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో నెంబర్ వన్

-రుషికొండను ధ్వంసం చేసిన అరాచక ముఖ్యమంత్రి జగన్

-మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు




అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో నెంబర్ వన్ గా మారిందని తక్షణమే రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ఆదాయంపై దృష్టి పెట్టి, ఆర్థికంగా రాష్ట్ర పరిపాలన ఎలావుందో చూడాలని మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరారు. గురువారం ఉదయం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవడం దురదృష్టమని అన్నారు.అవినీతి డబ్బు కండబలం, పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని గెలుస్తామని మిగతా11లో

## ఏపీ ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని ఏ సర్వే చెప్పింది.. బాబు

### అసెంబ్లీ ఎన్నికలకు 17నెలల ముందు ఎందుకీ ముందస్తు జోస్యాలు, అన్నయ్యా..



అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని కాబట్టి వచ్చే ఏడాది మే లేదా అక్టోబర్ మాసాల్లో ముందుస్తు అసెంబ్లీ ఎన్నికల జరగొచ్చని ఎన్నికల జ్యోతిష్యుడు ఎన్ చంద్రబాబు నాయుడు అమరావతిలో నిన్న జోస్యం చెప్పేశారు. 16నెలల్లో శాషన సభ ఎన్నికలు జరగనుండగా తెలుగుదేశం పార్టీని ఇంత వరకు మద్ధసన్నదత వైపు నడిపించలేకపోతున్న తండ్రీకొడుకులు తాము కోరుకున్న ఊహాలోకంలో విహరిస్తున్నారు. రాష్ట్ర సర్కారుపై జనంలో పెరుగుతున్న వ్యతిర్కేత తెలుగు రాజకీయ కురువృద్ధుడు చంద్రసేనుడి బుర్రలో పుట్టినదేగాని, ఏ సర్వేలోనూ తేలిన విషయం కాదు పోనీ ముందుస్తు ఎన్నికలు జరపాలనే ఆలోచన తమకు ఉందని పాలకపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలెంవరూ నవ్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి కి ఫోన్ చేసి చెప్పలేదు. మరి ఈ పెద్దాయనకు కలొచ్చిందేమో మిగతా11లో



### రోజురోజుకూ పార్టీ నిర్వీర్యం అయిపోతోందని
## మా చంద్ర అన్నయ్యే తేల్చేశాడు.
### ట్వీటర్ వేదికగా విజయసాయిరెడ్డి

మొన్న అచ్చన్న...నిన్న స్వయంగా చంద్రబాబే పార్టీ లేదు-బొక్కాలేదు అనేశాడే రోజురోజుకూ పార్టీ నిర్వీర్యం అయిపోతోందని మా చంద్ర అన్నయ్యే తేల్చేశాడు. ఎన్ని బాకాలు ఊదినా.. ఢిల్లీలో ఎంత పేలినా ఇక లాభం లేదు. టీడీపీకి 2024 మిగతా11లో

## మద్యం మత్తులో మహిళ వీరంగం



అర్ధరాత్రి బీచ్‌రోడ్డో బీరు, సిగరెట్ తాగుతూ హాల్‌చల్ -విధుల్లో ఉన్న ఏఎస్సైపై బీర్ బాటిల్‌తో దాడికి యత్నం... ఆపై దుర్భాషలు - కేసు నమోదు.. నిందితురాలికి రిమాండ్ 11లో

## అనాధల ఆదర్శమూర్తి మారెళ్ల సత్యనారాయణ



విశాఖపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రేమ సమాజాన్ని స్థాపించి అనాథలు, వృద్ధులు నిరపరాయులైన వారికి ఆశ్రయం కల్పించి గొప్ప ఆదర్శమూర్తిగా మారెడ్ల సత్యనారాయణ నిలిచారని ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం కమిటీ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం మందిరంలో గురువారం ప్రేమ సమాజం వ్యవస్థాపకులు స్వర్గీయ మారెడ్ల సత్యనారాయణ 60వ వర్థంతిని పురస్కరించుకుని సంస్మరణ సభ, ప్రభాతభేరి వివిధ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ముందుగా వ్యవస్థాపకులు మారెడ్ల సత్యనారాయణ, మహాలక్ష్మమ్మ దంపతులకు పూలమాలలు వేసి ఘన మిగతా11లో



# సింహాచలం దేవస్థానం అధికారులతో సమీక్ష సమావేశం



సింహాచలం(ప్రభాతవార్త -

భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో ఒక్కటి అయిన శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి కృష్ణాపురం ,గోశాల, నృసింహవనంలో దేవాదాయశాఖ గురువారం రివ్యూమీటింగ్ ఏర్పాటు చేశారు. ముందుగా ఉద్యోగులను పరిచయం చేసుకొన్న మంత్రి విధులు పట్ల భాధ్యతలను గుర్తుచేశారు. సింహాద్రినాధుని దేవాలయానికి ఎంతో భక్తితో వస్తారని ఆటువంటి వారికి ఎటువంటి అసౌకర్యం కలిగిన చూడాల్సిన భాధ్యత సంబంధిత విభాగాల అధిపతులదేనన్నారు. క్రింది స్థాయిలో తప్పు జరిగినా అధికారులనే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గోతులమయమైన ఘటరోడ్ పరిస్థితిని, చూసి ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అదే విధంగా మెట్లమార్గం ,పారిశుద్ధ్యం పై మంత్రి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. న్యాయవ్యవహారాలు, భూములు పరిరక్షణ విభాగాలను చూస్తున్న అధికారులను పొరపాటు జరిగితే మీరే భాధ్యత వహించాలనిమంత్రి అన్నారు. దేవాలయ భూములు అన్యాక్రాంతము అవుతున్నాయి అంటే అధికారులదే బాధ్యత అన్నారు.అధికారుల ప్రమేయం లేకుండా భూములు ఎలా అన్యాక్రాంతము అవుతున్నాయని మంత్రి ప్రశ్నించారు. న్యాయస్థానం స్టే పేరుతో ఆక్రమణలు ?ఆక్రమ నిర్మాణాలు జరిగిపోవడం దురదృష్టకరమన్నారు. సింహాచలం దేవస్థానంపై ఎన్నో ఫిర్యాదులు అందుతున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై పత్రికలలో వచ్చినంత వరకు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఇవే ఊరులో లేకపోతే ఏవరేలు భాధ్యత వహించారు అంటూ నిలదీశారు?.రివ్యూ వర్క్స్ అనుమతులు ఇవ్వని వారు ప్రశ్నలే అంతేమిటి ఎలా ? జరిగిపోతున్నాయంటూ మంత్రి నిలదీశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఎమ్.ఎల్.ఎ అదీప్‌రాజ్ దేవాదాయశాఖ కమిషనర్ హరిజవహర్ దేవస్థానం ఇవో త్రినాద్‌రావు ,అధికారులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకొన్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి



సింహాచలం ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు .సత్యనారాయణ, భీమిలి నియోజకవర్గ ఎ మ్.ఎల్.ఎ ముత్తంశెట్టి.శ్రీనివాసారావు, పెందుర్తి ఎమ్. ఎల్.ఎ.అన్నంరెడ్డి అదీప్‌రాజ్,దేవాదాయశాఖ కమిషనర్ హరి జవహర్ గురువారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి త్రినాద్‌రావు పర్యవేక్షకులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్తంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శాఖాగ్రంథాలయం వద్ద మహాత్ముల వర్ధంతి వేడుకలు



పాయకరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు అలాగే సర్దార్‌వల్లభాయ్‌పటేల్ వీరి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. గ్రంధాలయ పాఠకులతోపాటు చిత్రపటాలవద్ద జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. వీరు చేసిన త్యాగాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జి లైబ్రేరియన్ వామలలక్ష్మణరావు, ఎన్.టి.సీతారామమూర్తి, రాఘవరాజు, సూరిబాబు, వినాగరాజు, తుమ్మలగణేష్ పెద్దలు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డా... పంప్‌హౌస్ గడ్డ

## భయాందోళనలు చెందుతున్న ప్రజలు -పట్టించుకోని అధికారులు





పాయకరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పాయకరావుపేట నడిబొడ్డున ఉన్న అరటికాయలమార్కెట్‌లోని ప్రభుత్వపంప్‌హౌస్ మందుబాబులకు అడ్డాగామారింది. ఈపంప్‌హౌస్ ప్రాంతంలో మూడు వాటర్‌ట్యాంకులున్నాయి. పంప్‌హౌస్‌చుట్టూ సెక్యూరిటీకోసం ప్రహరీగోడ నిర్మించారు. ఈపంప్‌హౌస్‌ఎంట్రన్సులో ఒక చిన్నగదిని నిర్మించారు. ఈగదిలో పంప్‌హౌస్‌కి సంబంధించిన సామగ్రిఉంచుతారు. ఈపంప్‌హౌస్‌లో కాపలాగా ఒక వాచ్‌మెన్ గతంలో ఉండేవాడు. సుమారుపదిఏళ్లనుండి ఇక్కడ వాచ్‌మెన్‌ను తీసేశారు. దీంతో పంప్‌హౌస్‌గదికి ఉన్న ప్రాంగణంలో రాత్రివేళ మందుబాబులు వచ్చి తమసొంత ఇళ్లలో మాదిరిగా మందుతాగాలనిపిస్తే ఇక్కడికి చేరుకుంటున్నారు. తాగిన మైకంలో అరుపులు కేకలతో మందుబాబులు ఆప్రాంతంలోఅలజడి చేస్తున్నారు. ఈపంప్‌హౌస్ ఆనుకుని నారాయణపేట అనే ఆటోపెద్దకాలనీ ఉంది. ఈపేటవాసులు మందుబాబుల ఆగడాల వల్ల తమకు ఎలాంటి ఇబ్బంది వస్తుందోనన్నభయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. ఎదిగిన ఆడపిల్లలతో నివాసిస్తున్న కుటుంబాలు మరింతఆందోళనకు గురవుతున్నారు. ఈపంప్‌హౌస్ ప్రాంతంలో కొంతమంది ప్రజాప్రతినిధులు సైతంమద్యంసేవిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాక కొంతమంది వ్యభిచారంనిమిత్తం ఈపంప్‌హౌస్ వినియోగించుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మరికొంతమంది ఇక్కడ ప్రదేశంలో మలమూత్రవిసర్జనలు చేస్తున్నట్లు చెపుతున్నారు. దుర్గంధంతో ఉంటున్న ఈపంప్‌హౌస్ ప్రాంగణంలో ఉదయం సమయంలో నీళ్ళువదిలేందుకువెళుతున్న సిబ్బంది దుర్వాసనతో నానాఅవస్థలు పడుతున్నట్లు నారాయణపేట ప్రాంతవాసులు చెపుతున్నారు. తక్షణమే అధికారులు ఈపంప్‌హౌస్ వద్ద వాచ్‌మెన్‌ను నియమించిమందుబాబుల ఆగడాలు ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టవేయాలనిప్రాంతప్రజలు ఈసందర్భంగా కోరుతున్నారు.

# దద్దోజనం విజిటేబుల్ ఆహారం పంపిణీ



పాయకరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత చలివాతావరణ పరిస్థితులలో చలికి తట్టుకోలేక నానాఅవస్థలు పడుతున్న రోడ్డుప్రక్కనునివసించేటటువంటి జీవనం సాగిస్తున్న నిరుపేద నిరాశ్రయులకు రెడ్డిసంక్షేమసంఘం ప్రెసిడెంట్ కర్రిశివశంకర్‌రెడ్డి దుప్పట్లు అందజేసి తమ పెద్దమనసు చాటుకున్నారు. గతలో జు రా త్రి10 గంటల ప్రాంతంలో పాయకరావుపేట, తుని ప్రాంతాలలో రోడ్డుప్రక్కన చలికి తట్టుకోలేకవణుకుతున్న నిరాశ్రయులు 50మందికి దుప్పట్లు అందచేశారు. మానవసేవే మాధవసేవఅంటూనిరుపేదనిరాశ్రయులను ఆదరి కేటలలో అలమటించే నిరుపేద నిర్భాగ్యులను ఆదుకోవడంలోనేమానవత్వం ఉంటుందని వీరికోసం ప్రత్యేకంగా రెడ్డిసంక్షేమసంఘం ఏర్పాటుద్వారాసేవచేయడానికి సేవామార్గంలో ముందుకు అడుగులు వేస్తున్నట్లు కర్రిశివశంకర్ రెడ్డి తెలియచేశారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి, సెక్రటరీ పిల్లికోటిశివరెడ్డి కార్యదర్శి సభ్యులు ఉన్నారు. అలాగే శ్రీనరసింహ విద్యా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ గురు వారం ఆరోటిసి ప్రాంగణం వద్ద ప్రయాణికులకు వీటులకు 200మందికి సరిపడా దద్దోజనం, విజిటేబుల్ ఆహారంతో పాటూ వాటర్‌ప్యాకెట్లు పంపిణీచేశారు. దాతలసహాయసహకారాలతో ఈకార్యక్రమం నిత్యం చేపడుతున్నట్లు శివరామకృష్ణ తెలిపారు. అన్నంపరబ్రహ్మస్వరూపంగా దాతలు చేస్తున్న సేవాకార్యక్రమాలకుకృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు శివరామకృష్ణ తెలియచేశారు.


# ఇందిరాకోలనీలో ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమం



పాయకరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణం ఇందిరాకోలనీ ప్రాంతంలో టిడిపి రాష్ట్రమహిళాకార్యదర్శులు వంగలపూడిఅనిత ఆదేశాలమేరకు 76, 77 భూత్ కన్వీనర్లు పల్లాజయ కుమారి, బోడపాటిశ్రీను ఆధ్వర్యంలోనిర్వహించిన ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు పాల్గొని ప్రాంతప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. వాటిల్లెన విద్యుత్ సమస్యలపై ప్రాంతవాసులు తెలియచేశారు. పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, ఉమ్మడివిశాఖజిల్లా ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి పల్లాపలియాలరేరి, ఎంపిటిసి నియోజకవర్గమహిళాఅధ్యక్షురాలు రమాకుమారి, ఎంపిటిసి కొంకోసవత్తిబాబు, వేములపూడిఅప్పారావు, బిసినాయకులు పల్లాశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్‌కు రమణమహర్షి చిత్రపటం అందచేత



పాయకరావుపేటరూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం కేశవరం ప్రాంతంలో ఉన్న డెక్కన్‌ఫైన్‌కెమికల్‌ఫ్యాక్టరీ వెంకటలక్ష్మీపతి తిరుమల శ్రీనరసింహవిద్యాసేవాసంస్థ అధ్యక్షులు శివరామకృష్ణ రమణమహర్షి చిత్రపటం బహూకరించి వారు. డిసెంబర్ 30తేదీ రమణమహర్షిజయంతి సందర్భంగా జరగనున్న కార్యక్రమానికి శివరామకృష్ణ వెంకటలక్ష్మీపతిగారును ప్రత్యేకంగా ఆహ్వానించారు. కందువానేడి రమ ణమహర్షిరూపంతో ఉన్న చిత్రపటం బహూకరించారు. ఈకార్యక్రమంలో సంస్థప్రతినిధులు వీరారెడ్డి, రెడ్డిసంక్షేమసంఘం ప్రెసిడెంట్ కర్రిశివశంకర్‌రెడ్డి, రోటేరియన్ రోటర్సక్లబ్ సభ్యులు వల్లమాంగారావు తదితరులు ఉన్నారు

# 15వ మెగా రక్తదాన శిబిరం

చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

స్థానిక ఉపోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 17న శనివారం ఉదయం 9గంటలకు ఉపోదయ విద్యాసంస్థల మరియు జె.రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని గ్రామ ప్రజలు విద్యార్థుల సహకారం అందించాలని ట్రస్ట్ వ్యవస్థాపకుడు జె.రమణాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు 14 సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రస్తుత 15వ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

# పేదల గడపవద్దకే సంక్షేమం.. అదే సీఎం జగన్ లక్ష్యం

## ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

సీఎం జగన్ పాలనో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేశారు. పేదల సంక్షమమే ధ్యేయంగా సీఎం జగన్‌పాలన అందిస్తూ పేదింటి పెద్దకొడుకుగా పిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శంగా అవినీతి లేనివిధంగా పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను మరింత సమర్థవంతంగా పటిష్టంగా అమలు చేసేందుకు సమస్యల పరిష్కారమే లక్ష్యం గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత వుండి సాంకేతిక ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింప చేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా అదేశించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షమ్త పథకాలు అర్హులైన వారి ఇంటికి సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో విజ్ఞప్తి చేశారు. ముందుగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ బొడ్డేడ సూర్యనారాయణ ఎంపీపీ గాడి కాసులమ్మ, గునూరు చిన్న అచ్చిబాబు, అలమండ బంగారయ్య పేదలకు ప్రకాష్ అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో పాటు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశం



చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గంలో చోడవరం మండలంలో శాసన మండలి ఎన్నికల (ఎంఎల్‌సీ) 2022కు సంబంధించి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి ప్రమీల గాంధీ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నందు చేర్పులు మరియు తొలగింపులు (ఫార్మ్-6, ఫార్మ్-7) కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్‌డీశ్యామ్ సుందర్‌వారు పంచాయతీ విస్తరణాధికారి మరియు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది బీఎల్‌వో లతో సమావేశం ఏర్పాటు చేశారు.

# ఘనంగా పొట్టి శ్రీరాముల వర్ధంతి



చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు కలగర్ల శేషగిరిరావు స్థానిక కన్యకా పరమేశ్వరి సత్రంలో ఏపీ ఏర్పాటు కావడానికి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 70వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు శంకర్‌కుమార్ వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ వీరుడుకు ఘన స్వాగతం



చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం అడవి అగ్రహారానికి చెందిన మారునాయుడు ఇండి యన్ ఆర్మీలో పనిచేస్తున్నాడు. ఇతడు ఈ నెల 10వ తేదీ నుంచి 10వ తేదీ వరకు థాయిలాండ్‌లో జరిగిన 13వ ప్రపంచ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని 70కేజీల విభాగంలో 2వస్థానం కైవసం చేసుకుని మన దేశానికి పేరు ప్రతిష్టం తీసుకురావడం జరిగింది. వియం సాధంచి తిరిగి వచ్చిన మారునాయుడుకు దేశంలో ఆర్మీ బృందాలు ఘనంగా సా ్వగతం పలికాయి. ఇంత గొప్ప క్రీడాకారుడు మన గ్రామీణ ప్రాంతానికి చెందడం గర్వకారణమని గ్రామీణ యువత చెడు అలవాడులకు పోకుండా ఇటువంటి క్రీడల్లో పాల్గొని గ్రామానికి దేశానికి పేరు తీసుకువచ్చే విధంగా స్ఫూర్తి పొందాలని గణేష్ డీఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు. ఇతడు విజయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఖాళీ కుర్చీలతో చోడవరం పంచాయితీ గ్రామసభ



చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త

చోడవరం మేజర్ పంచాయతీలో గ్రామసభకు ఖాళీ కుర్చీలతో సమావేశం ముగించే పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ అధికారులు చోడవరంలో వున్న అవినీతిపై గ్రామంలో వున్న ప్రజలు అఖిలపక్ష పార్టీలు విమర్శిస్తాయని కనీసం అఖిల పక్ష పార్టీలకు సమాచారం ఇవ్వకుండా ఖాళీ కుర్చీలతో గ్రామసభను ముగిస్తున్నట్టు సచివాలయ సిబ్బంది చేత సంతకాలు చేయించుకుని సభను ముగించారు. చోడవరంలో బ్లీచింగ్ క్లోరినేషన్ పూర్తిగా లేకుండా పోయింది. పంచాయతీ అధికారులు కనీసం చోడవరం ప్రజలు ఆరోగ్యంపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికే చోడవరంలో జి ప్లస్ ఫోర్ నిర్మాణాలు ఎక్కువ అవుతాయి. అనాథరైజ్డ్ లేఔట్ అమ్మకాలు పూర్తిగా సాగుతున్న పంచాయతీ అధికారులు వాటిపై స ్పందన లేదు. పంచాయతీకి రావాల్సి న ఆదాయం గండి కొడతా వుంది. చోడవరంలోని శ్మశానాలు పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు. జలజీవన్ మిషన్ పేరుతో ఇంటింటికి కొళాయిని వున్న సీసీ రోడ్లన్నీ పూర్తిగా నాశనం చేస్తున్న అధికారుల స్పందన లేదు. అధికారులు పాలకవర్గం స్పందించి వెంటనే అఖిలపక్ష పార్టీలతో కలిసి గ్రామసభ నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.


# అసమసమర్ధ పాలనకు చరమగీతం పాడాలి : అయ్యన్నపాత్రుడు



మాకవరపాలెం డిశంబరు 15 ప్రభాతవార్త ః రాష్ట్రంలో అసమస్త పాలన సాగుతుందని ఇటువంటి ముఖ్యమంత్రి పాలనలో అభివృద్ధి పూర్తిగా లేకుండా పోయిందని మాజీ మంత్రి చింతకాలయ అయ్యన్నపాత్రుడు తీవ్రస్తాయిలో ధ్వజమెత్తారు, ఈమేరకు గురువారం మండలంలోని లచ్చన్నపాలెంలో తెలుగుదేశంపార్టీ అధ్వర్యంలో రాష్ట్రానికి ఇదే ఖర్మ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా నియోజవర్గంలో రాజీకీయ ప్రచారానికి అయ్యన్నపాత్రుడు లచ్చన్నపాలెం గ్రామంలో ప్రారంభించడం అయనకు సెంటుమెంటుగా భావింవిస్తుంటారు. దీనలో భాగంగా గురువారం ఉదయం 8గంటలకే లచ్చన్నపాలెం చేరుకున్న అయ్యన్నకు మండల పార్టీ నాయకులుతో పాటు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పోతల అప్పలనాయుడు టిడిపి నాయకులు పోతల రాంబాబు అధ్వర్యంలో ఘణస్వాగతం పలికారు. ముందుగా రామాలయంలో ప్రత్యేకపూజలు చేసిన అయ్యన్న ఈసందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన చేతకాని జగన్మోహన్‌రెడ్డి వంటి ముఖ్యమంత్రి చేత పాలన జరగడం ఇదేఖర్మ అన్నారు. మాట మార్చను మడం తిప్పను అనే చెప్పుకునే జగన్‌రెడ్డి పాలనలో రా ష్ట్రం అదోగతి పాలౌతుందన్నారు. రాష్టంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేయడానికి తాను శక్తివంచలేకుండా పనిచేస్తానని ఇదే తరహాలో ప్రతీ కార్యకర్త పనిచేయాలని అయన పిలుపు నిచ్చారు. ఈరోజు నుంచి నర్సీపట్నం నియోజవర్గం నాలుగు మండలాల్లో 60రోజుల ప్రణాళికతో ప్రచార ం చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు రెండు గ్రామాలు చొప్పన తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అంతక ముందు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు ప్రభుత్వం వ్యక్తిరేక విధానాలుపై ధుయ్యపట్టారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలిరెడ్డి వె ంకటరమణ(గోవింద)టిడిపి నాయకులు పోతల రామూర్తి మాష్టారు అయ్యన్న తనయుడు రాజేష్ అధిఖ సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# దుకాణాలు ముందు అపారిశుధ్యం పేరుకుపోతే చర్యలు తప్పవు

## చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు -అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ



అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

అందాల అరకులోయ లో దుకాణాలు దారులు తమ దుకాణాలు మందు అపారిశుధ్యం పేరుకుపోకుండా చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే చర్యలు తప్ప వని అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ హెచ్చరించారు. గురువారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అరకు లోయ లో పర్యటించారు. దీనిలో బాగంగా ప్రతి దుకాణం ను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ పారిశుధ్యం గురించి ఆరా తీసారు. దుకాణాలు ముందు చెత్తా, చెదారాలు పేరుకుపోకుండా అదికారులు, పంచాయతీ సర్పంచ్, పంచాయతీ అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దుకాణదారుడు తమ దుకాణాలు వద్ద తడి, పొడి చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అందాల అరకులోయ ను మరింత అందంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కాగా సమాచారం విస్తరలో బాగంగా బిఎస్ఎన్ఎల్ మరియు జియో టవర్లును ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా ఇటీవల జిపిడి గురించి జరిగిన సమావేశం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దారు వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, ఈఓఆర్డీ రాజ్‌కుమార్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, వార్డు సభ్యులు త్రినాధ్, టీడీపి నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో కార్మిక ప్రదర్శన, మహాసభ



పరవాడ,డిశెంబర్15, ప్రభాతవార్త

సిఐటియు ఆద్వర్యంలో పరవాడలో కార్మిక ప్రదర్శన, మహా సభను ఈనెల 18,19 తేదిల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సిఐటియు కార్యదర్శి గణిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు గురువారం మహా సభ, ప్రదర్శన కు సంభందించిన గోడ పత్రికను స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు రాష్ట్ర అద్యక్షులు సిహెచ్ నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి కే స్వరూపారాణి, జిల్లా అద్యక్షులు శంఖర్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావులు హాజరు కానున్నారని అన్నారు. ఈ సభలో కార్మిక యోధులు పాల్గొనాలని కోరుతు సభల విజయవంతంకు మండలంలో గల కార్మికులు అందరు హాజరు కావాలని కోరుతున్నానని అన్నారు.

# ఆదివాసీ గర్జన, బహిరంగ సభ విజయవంతం కోరుతూ ర్యాలీ



అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

పాడేరు లో ఈనెల 30 వ తేదీ శుక్రవారం నాడు జరగబోయే ఆదివాసీ గర్జన వియవంతం కోరుతూ గురువారం అరకులోయ లో గిరిజన ఉద్యోగుల సంఘం, జెఎస్‌యు, విధ్యార్థులు సంయుక్తంగా ర్యాలి నిర్వహించారు. బోయ వాల్మీకిలు మరియు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానకి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అల్లూరి జిల్లాలో ఆదివాసి హక్కుల పరిరక్షణ యాత్ర జరుగుతున్న సంగతి విదితమే. దీనిలో బాగంగా నాయకులు కోడా సింహాద్రి, నందో, సాంబశివరావు, లోకోయి మహదేవ్ తదితరుల ఆద్వర్యంలో విద్యార్ధులు కలిసి ర్యాలి నిర్వహించారు. బోయ వాల్మీకి మరియు బెంతు ఒరియాలను ఎస్టీ జాబితా లో చేర్చడానికి జారీ చేసిన జిఓ నెంబర్ 52 ను తక్షణ మే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అలాగే స్థానిక ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్నారు. జిఓ నెంబర్ 3 రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ ఫిటీషన్ వేయాలని డిమాండ్ చేసారు. ఈ నేపథ్యంలో పాడేరు లో ఈ నెల 30 న జరగనున్న ఆదివాసీ గర్జన మరియు బహిరంగ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

# ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు



పరవాడ,డిశెంబర్15, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన పై ఇదేం ఖర్మ అంటు తెలుగుదేశం పార్టీ తరుపున నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలకు పాలన వ్యవహారంపై తెలియజేస్తున్నామని మాజి ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు అన్నారు. గురువారం రాత్రి వాడచీపురుపల్లి శివారు పోలిరెడ్డిపాలెంలో గ్రామ టిడిపి నాయకులతో కలిసి ఎంపిపి మాసవరపు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైన పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో వాడచీపురు పల్లి సర్పంచ్ శివలంక లక్ష్మి, ఉపసర్పంచ్ శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారులు, ప్రజా ప్రతినిధులు సిగ్గుపడే సంఘటన

## - చందాలు వేసుకుని రోడ్డుపై పడిన గుంతలు కప్పుతున్న ఆటో డ్రైవర్‌లు



పరవాడ,డిశెంబర్15, ప్రభాతవార్త

ప్రధాన రహదారి, మూడు రోడ్ల కూడలిలో నిత్యం వందలాది భారీ వాహణాలు తిరిగే ప్రాంతంలో రోడ్డుపై భారీ గుంతలు పడడంతో వాహణాలు ప్రయాణిస్తున్న సమయంలో అనుకోని ప్రమాదాలు జరిగే అవకాసం ఉందంటు పలువురు అనేక మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులుకు ఫిర్యాదులు చేస్తునే ఉన్నారు. అయిన వారి నుండి స్పందన లేకపోడంతో మండల పరిషత్ కార్యాలయ సెంటర్‌లో ఉన్న మరిడిమాంబ ఆటో యూనియన్ సభ్యులు చందాలు వేసుకుని రోడ్డుపై ఏర్పడ్డ గుంతలును గ్రావిల్ వేసి శ్రమధానం తో కప్పారు. ఈసందర్బంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతు నిత్యం ఇదే రోడ్డుపై పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తిరుగుతునే ఉన్నారు. వారి వాహణాలు కూడా రోడ్డు గుంతల్లో పడుతున్నాయి. గత 6నెలలుగా ఇక్కడ రోడ్డు సమస్యపై అనేక మందికి తెలిపి చివరకు వారు స్పందించకపోవడంతో చివరకు తామే చందాలు వేసుకుని గ్రావిల్ కొనుగోలు చేసి, జెసిబి సహాయంతో రోడ్డుపై గుంతలు కప్పామని తెలిపారు. ఇకనైనా సంభందిత అధికారులు ఇక్కడ రహదారిని సిసి రహదారిగా మార్చు చేయడానికి ముందుకువస్తారని ఆశిస్తున్నామని అన్నారు. కాగా రోడ్డుపై భారీ గుంతలు కప్పిన ఆటో డ్రైవర్‌లను పలువురు అభినందిస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఈసంఘటనతో కనువిప్పు కలిగి మిగిలిన గుంతలు రోడ్డులు అయిన సకాలంలో బాగుచేయించాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఫార్మాసిటిలో ఉద్యోగాలు స్ధానికులకు కల్పించాలి

## - మాజి వైసిపి మండల అధ్యక్షులు బొద్దపు

పరవాడ,డిశెంబర్15, ప్రభాతవార్త

ఫార్మాసిటిలో కాంట్రాక్టు ఉద్యోగాలు బయటి వారికి అమ్ముకోవద్దు స్ధానికులకే ఇవ్వాలంటు మండల వైసిపి మాజి అధ్యక్షులు బొద్దపు చిన్నారావు గురువారం ఒక ప్రకటనలో ఫార్మా యాజమాన్యాలను కోరారు. ఈసందర్బంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఫార్మాసిటిలో ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి స్ధానిక నిర్వాసితులకు 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని అదేశాలు జారీ చేస్తె తమ పార్టీకి చెందిన కొందరు ఫార్మాసిటిలో ఉద్యోగాలకు స్ధానికులకు ఇవ్వకుండా బయటివారికి అమ్ముకుంటున్నారని అన్నారు. ఇటీవల ఫార్మాసిటిలో అనేక పోస్టుల్లో నిర్వాసిత యువతను కాదని బయటి వ్యక్తులకు అమ్ముకున్నారని వీటిపై ఆధారాలు బయటపెట్టానని పార్టీలో పెద్దలకు ఇచ్చిన వారు చర్యలు తీసుకోలేదని అన్నారు. తమ పార్టీకి చెంది కొందరు ఫార్మాసిటిలో స్ధానికులను కాదని బయటి ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాసాలు కల్పించడంతో ఇప్పటికే స్ధానిక నిర్వాసిత యువతకోసం పోరాటం చేసి తన పదవికి రాజీనామా చేసానని అన్నారు. ఇకనైనా ఫార్మాసిటిలో ఉద్యోగ అవకాసాలుకు మొదటి ప్రాధాన్యత నిర్వాసితులకు ఇవ్వకుండా ఇదే పద్దతి అనుసరిస్తె ఉద్యోగ విషయాలు నిర్వాసిత యువతకు చెప్పా వారితో పాటే భవిష్యత్‌లో ఉద్యమించాల్సి వస్తుందని తమ నాయకులను తెలుపుతున్నానని అన్నారు. వెంటనే ఫార్మాసిటిలో ఇటీవల బయటి ప్రాంతాల వారిని నియమించిన ఉద్యోగాల్లో నిర్వాసిత యువతకు అవకాసం ఇవ్వాలని తాను ఫార్మా పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులను కోరుతున్నానని అన్నారు.

# ఎంతో దుస్థితిలో 'నాడు'.. సరస్వతీ నిలయాలుగా 'నేడు'!

## నల్లబిల్లి పాఠశాల భవన నిర్మాణ పనుల భూమిపూజలో ఎంపిపి




కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త

విద్యార్ధులు విద్యాభ్యాసానికి కూడా వీలుకాని దుస్తితిలో నాడు ఉండే పాఠశాలలతీరు 'నాడు-నేడు' కార్యక్రమంతో నేడు పూర్తిగా మారిపోయి, పాఠశాలలు సరస్వతీని లయా లుగా మారిపోతున్నాయని ఎంపిపి బడుగురమేష్ అభి వర్ణించారు. మండలంలోని బూదరాళ్లపంచాయితీ, మారు మూల నల్లబిల్లి ప్రాధమికపాఠ శాల భవన నిర్మాణా నికిగాను 'నాడు-నేడు'పథకంలోభాగంగా రూ.24లక్షల నిధులతో నిర్మించేందుకుగాను గురు వారం సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబర్ సంజీవ్, ఎంపిటిసి వంతలకుమారి పంచాయితీకార్యదర్శి శ్రీనువాస్, ఉపాధ్యాయుడు అంబటిరామారావు, విద్యాశాఖ సిఆర్పీ పరమేష్, సిఆర్టీ వరలక్ష్మి తదితరులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ-బూదరాళ్లపంచాయితీ అతిమా రుమూల రోడ్డుసౌకర్యంలేకుండా ఉన్నప్పటికీ పంచాయితీపరిధిలోని గరిమండపాఠశాలను ఇప్పటికే నాడునేడులో తీర్చిదిద్దినట్టు తెలిపారు. అటుపై నల్లబిల్లి, కునుకూరు పాఠశాలలుకూడా ఈ పథకంతో ఆకర్షణీయంగా మార నున్నట్టు వివరించారు. మిగతాపాఠశాలలకు కూడా త్వరలో నాడునేడు పథకంలో భవనాలు నిర్మించనున్నట్టు వివరించారు. అలాగే మారుమూలగల బూదరాళ్లపంచాయితీలోని పలుగ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఓల సహకారంతో మిషన్‌కనక్ట్‌పాడేరులో భాగంగా రోడ్డుసౌకర్యం కల్పించ దానికి అధికప్రాధాన్యతనిచ్చి అటుపై తాగునీరు, విద్య, వైద్యానికి, సెల్‌టవర్లకు ప్రాముఖ్యతనివ్వనున్నట్టు తెలిపారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధికార్యక్రమాలకు గ్రామస్థుల సహకారం ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చీడిపాలెంసర్పంచ్ సోమన్నదొర, బల్లాప్రసాద్, స్కూలుకమిటీచైర్మన్ వంతలదేవి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. అటుపై చీడిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపిపి రమేష్ బృందం గ్రామంలో పాఠశాలను తనిఖీచేసి, సెల్‌టవర్‌నిర్మాణపనులను, ఆధార్‌సెంటర్ పనితీరును పరిశీలించారు.

# మంచి, మానవత్వం ప్రశాంతతకు మార్గం క్రైస్తత్వం

## కునుకూరు ఐక్య క్రిస్మస్ వేడుకలో ఎంపిపి బడుగు రమేష్




కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త

సమాజంలో మంచి, మానవత్వం, ప్రశాంతత పెంపొందించేందుకు క్రైస్తత్వమే ఏకైకమార్గమని ఎంపిపి బడుగురమేష్‌బాబు అభిప్రాయపడ్డారు. గురువారం మండలంలోని బూదరాళ్లపంచాయితీ, కునుకూరు చర్చిలో స్థానికపాస్టర్ జోషప్ నేతృత్వంలో ఐక్యక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రపాలెం యునైటెడ్‌చర్చి పాస్టర్ సీయోనుకుమారి, చర్చిదైవజనులు దొరబాబు, బల్లాప్రసాద్, పాల్, గణేష్, పౌల్‌రాజ్ తదితరులు అతిధులుగా విచ్చేయగా, ఎంపిపి బడుగురమేష్, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, బూదరాళ్లవార్డుమెంబర్ సాగినసంజీవ్, పంచాయితీకార్యదర్శి శ్రీనువాస్ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ-ప్రపంచంలో నేడు ఎక్కువమంది క్రైస్తత్వంవైపు మొగ్గుచూపడానికి కారణం క్రైస్తవుల్లో ఉన్న నిబద్ధత, నిజాయితీ, నిలకడే కారణమన్నారు. క్రైస్తవులు చెప్పడమేకాక ఆచరిస్తారన్నారు. క్రైస్తత్వం పెరగడంవలన యాదృచ్ఛికంగానే సమాజంలో ప్రశాంతతనెలకొని అల్లర్లు, అరాచకాలు తగ్గుముఖం పట్టాయన్నారు. నిస్సహాయులకోసం ఆశ్రయంగా ప్రభువైన యేసుక్రీస్తు మారారన్నారు. ఈ వేడుకల్లో ఇంకా పలువురు దైవజనులుపాల్గొని ప్రేమవిందును స్వీకరించారు.

# 'పిల్లతల్లులు' కాదు సుమీ..పిల్లలే..!

## విద్యకు దూరం.. అందుకే తప్పని మోతభారం



కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త

'అమ్మలా లాలించనా..నాన్నలా పాలించనా' అన్నచందంగా కొన్నిమారుమూల గ్రామాల్లో పసిపిల్లలను సంకనెత్తుకుని లాలించే మైనర్‌బాలికలే ఎక్కువగా దర్శనమిస్తుంటారు. వీరిని చూసి ఇంతచిన్న వయస్సులో పిల్లతల్లులా అని అనుకుంటే పొరపాటు పడ్డట్టే. తల్లిదండ్రుల మాట వినకుండా విద్యాభ్యాసాన్ని మద్యలోనే ఆపేసి ఇంటిబాటపట్టిన కొంతమంది బాలికలకు వారివారి తల్లిదండ్రులు తప్పక అదనపుభారం అప్పగిస్తున్నారు. ఇంట్లోనున్న పసిపిల్లలను లాలించే బాధ్యత పెడుతున్నారు. కొన్నిగ్రామాల్లో కేవలం తల్లిదండ్రులు పెట్టిన ఈ భారంవల్లే బాలబాలికలు విద్యాభ్యాసానికి దూరమైతే, మరికొన్ని గ్రామాల్లో ఇందుకు విరుద్ధంగా విద్యాభ్యాసానికి వెళ్లకుండా మారాంచేస్తూ ఇంటిపట్టున ఉండేపిల్లలపై తప్పక తల్లిదండ్రులు ఈ భారాన్ని మోపుతున్నారు. ఏదిఏమైనా ఈ రెండు పరిస్తితుల్లోనూ విద్యాభ్యాసానికి నోచుకోక బాలబాలికలు తమ భవిష్యత్ పాడుచేసుకుంటున్నారు. గురువారం మండలంలోని నల్లబిల్లి గ్రామంలో కనిపించిన ఈ దృశ్యం చూపరులను ఆశ్చర్యానికి గురిచేసింది.

## ముందస్తు వేడి పెంచేసిన జగన్ వైసీపీతో పాటు విపక్షాల్లోనూ టర్నింగ్ పాయింట్

అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఏపీ లో 2019ఎన్నికల తర్వాత 2024 లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది కానీ ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడంటే 2024 లోనే అని ఖచ్చితంగా రాజకీయ పార్టీలు చెప్పలేకపోతున్నాయి. ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు సిద్ధంగా ఉండాలంటూ తమ క్యాడర్ కు రాజకీయ పార్టీల అధినేతలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. కేంద్రంతో సత్సంబంధాలు నెరపుతున్న జగన్ అదును చూసి ముందస్తు ఎన్నికలు పెట్టేస్తారన్న భయం ఇప్పుడు ఏపీలో విపక్షాలను వెంటాడుతోంది. దీంతో చంద్రబాబు పవన్, లోకేష్ ఇలా ప్రతీ ఒక్కరూ రోడ్లపైనే ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏపీలో ఎన్నికలు ఏపీలో 2024 లో సార్వత్రిక ఎన్నికల జరగాల్సి ఉంది. అయితే ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడని అడిగితే ఏపీలో రాజకీయ పార్టీలే కాదు సాధారణ ప్రజలు సైతం కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. దీనంతటికీ ప్రధాన కారణం సీఎం జగన్ అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలే దీంతో 2024 కు బదులుగా వచ్చే ఏడాదిలోనే ఎన్నికలు ఉండొచ్చన్న వాదనను కొట్టిపారేసేందుకు సైతం రాజకీయ పార్టీలు సందేహిస్తున్నాయి. అటు సొంత పార్టీ అయిన వైసీపీ నేతలకు సైతం జగన్ ఇవే సంకేతాలు ఇస్తున్నారు. పైకి మాత్రం 2024 లోనే ఎన్నికలకు వెళ్తామని సజ్జల వంటి నేతలు చెప్తున్నా లోలోపల మాత్రం ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలన్న సంకేతాలు వెళ్తున్నాయి. ముందస్తుకు రెడీ చేసిన జగన్ ఏపీలో ఈ ఏడాది ముందస్తు ఎన్నికలపై ఓ రేంజ్ లో ప్రచారం జరిగింది. దీనికి ప్రధాన కారణం వైఎస్ జగన్. అందరి కంటే ముందే ఎన్నికల గురించి మాట్లాడటం మొదలు పెట్టిన జగన్..తమ పార్టీ శ్రేణుల్ని నేతల్ని ఆ దిశగా నడిపించడం ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డిజైన్ చేయించడమే కాకుండా అందులో పార్టీ నేతలంతా తప్పనిసరిగా పాల్గొనేలా చేయడంలో జగన్ సక్సెస్ అయ్యారు .ఇప్పుడు గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనకపోతే వచ్చే ఎన్నికల్లో టికెట్ కష్టమేనన్న ఆలోచనకు వైసీపీ నేతలంతా వచ్చేశారు. దీంతో జగన్ అనుకున్న విధంగానే పార్టీని ముందస్తు ఎన్నికల దిశగా నడిపిస్తున్నారు. ఇప్పటికే గడపగడపకు కార్యక్రమం దాదాపు 90శాతం పూర్తయినట్లు చెప్తున్నారు. ఇందులో వైసీపీ నేతల వారాహిత ది చూస్తుంటే ముందుగా ఎన్నికలు వచ్చినా ఇబ్బంది లేకుండా ఉంటుందని కనిపిస్తోంది. జగన్ దూకుడుతో చంద్రబాబు గడపగడపకు ప్రభుత్వం పేరుతో వైఎస్ జగన్ మొదలుపెట్టిన కార్యక్రమం విపక్ష నేత చంద్రబాబును పరుగులు తీయిస్తో_ంది దీంతో ఆయన ముందుగా దానికి దగ్గరగా ఉండేలా బాదుడే బాదుడు కార్యక్రమాన్ని డిజైన్ చేసుకున్నారు. ఇది సరిపోవడం లేదని ఆ తర్వాత ఇదేం ఖర్మ రాష్ట్రానికిలాంటి మరో కార్యక్రమం కూడా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పుడు తన పర్యటనలకు ఈ రెండింటిలో ఏదో ఒక టైటిల్ ఉండేలా చంద్రబాబు చూసుకుంటున్నారు. జగన్ దూకుడుతో ముందస్తు ఎప్పుడైనా రావొచ్చని పార్టీ నేతలకు చంద్రబాబు ఇప్ _టికే పదుల సంఖ్యలో చెప్పేశారు. దీంతో టీడీపీ నేతలు కూడా చాలా చోట్ల దూకుడు పెంచారు గతంలో కేసులకు, దాడులకు భయపడి ఇళ్లలో కూర్చున్న నేతలంతా ఇప్పుడు రోడ్లపైకి కనిపిస్తున్నారు. నారా లోకేష్ జనవరిలో మొదలుపెట్టే రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర కూడా ఇందులో భాగమే. జగన్ దూకుడుతో పవన్ జగన్ దూకుడు చూసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా దూకుడు పెంచారు ప్రస్తుతం జనసేన ఉన్న పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో సైతం గత ఎన్నికల ఫలితాలు రిపీట్ కావడం తథ్యమని భావించిన పవన్.. వైసీపీపై సమరశంఖం పూరించారు పార్టీ 9వ ఆవిర్భావ సభలో వైసీపీ కి వ్యతిరేకంగా విపక్షాల్ని ఏకం చేస్తానని ప్రకటించిన పవన్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన విపక్ష నేత చంద్రబాబుతో భేటీ అయిన పవన్, అటు ప్రధాని మోడీతోనూ విశాఖలో భేటీ అయి చర్చలు జరిపారు తద్వారా వచ్చే ఎన్నికల నాటికి వీలైతే మళ్లీ బీజేపీ, టీడీపీ కూటమి ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ కి జగన్ కు ప్రత్యామ్నాయంగా నిలవాలని ప్రయత్నిస్తున్నారు అదే సమయంలో జనంలో ఉండేందుకు రాష్ట్రవ్యాప్త యాత్ర ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం వారాహి పేరుతో భారీ వాహనాన్ని సైతం పవన్ సిద్ధం చేసుకున్నారు. త్వరలో వారాహిపై పవన్ యాత్ర ప్రారంభం కాబోతోంది. ఇలా ఈ ఏడాది లో జగన్ తన సొంత పార్టీ వైసీపీతో పాటు విపక్షాలను సైతం ఎన్నికల దిశగా నడిపించడంలో సక్సెస్ అయ్యారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు





అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను హౌసింగ్, పెన్షన్ ఇళ్ల పట్టాలు, కోసం దరఖాస్తులు కె కె రాజు కి స్వయంగా విన్నవిచంఆరు. వారివద్దనుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిస్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు కిరణ్‌రాజుర, వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ, నీలి రవి, షేక్ జుబైర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముడసర్లోవలో వాకర్స్ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించిన నగర మేయర్ గొలగాని





అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆరోగ్య రీత్యా ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట పాటు శారీరిక శ్రమ చేయాలని అందుకు వాకింగ్ లేదా యోగ మార్గాన్ని ఎంచుకోవాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు గురువారం రెండవ జోన్ 13వ వార్డు పరిధి ముడసర్లోవ లోని స్కిల్ డెవలప్మెంట్ ప్రక్కన ముడసర్లోవలో వాకర్ అసోసియేషన్ భవనం ప్రారంభోత్సవానికి వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత తో కలిసి ముఖ్యఅతిధిగా హాజరై భవనాన్నికి వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత తో కలిసి ముఖ్య అతిధిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేడు ఆధునిక యోగ పేరుతో మనిషి బద్ధకస్తునిగా మారారని ప్రతి వస్తువు కాళ్ల దగ్గరికి రావడంతో వారిలో శారీరక శ్రమ పూర్తిగా క్షీణించిందని ఈ పరిస్థితిలో మనిషికి ఎన్నో రకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్యరీత్యా ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంటపాటు నటక లేదా యోగ, ధ్యానం ఏదో ఒక దానిని ఎంచుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల విన్నపం మేరకు జీవీఎంసీ తరపున షెడ్డు నిర్మించేందుకు స్థలం కేటాయించామని, దానిలో వారు షెడ్డు నిర్మించారని యోగ, ధ్యాన, శిక్షణ శిబరం ఇందులో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముడసర్లోవ వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మూర్తి, సెక్రటరీ ఈశ్వరరావు, విశిష్ట అతిధి మోహన్‌రావు, ఇతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. 387/2020**

**Between:**
**Union Bank Of India (e-Andhra Bank),** A U Campus Branch, Visakhapatnam-530003. **...APPLICANT BANK**
**And**
1. **M/s Kaliber Enterprises, Sri Karunakar Velagala,** E-44, Survey No: 57, APIIC, Pedagantyada, Visakhapatnam-530044.
2. **Sri Karunakar Velagala, S/o Velagala Bhaskar,** LIG-158, Samathanagar, Pedagantyada, Gajuwaka, Visakhapatnam - 530044.
3. **Sri Lakshmi Dwaraka, W/o Appala Reddy,** D.No: 17-2-10, Venkannapalem, Pedagantyada, Visakhapatnam-530044.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED**


**Defendants-1: M/s Kaliber Enterprises,** Sri Karunakar Velagala, E-44, Survey No: 57, APIIC, Pedagantyada, Visakhapatnam - 530044.
**Defendants-2: Sri Karunakar Velagala S/o Velagala Bhaskar,** LIG-158, Samathanagar, Pedagantyada, Gajuwaka, Visakhapatnam - 530044.
**Defendants-3: Sri Lakshmi Dwaraka, W/o Appala Reddy,** D.No: 17-2-10, Venkannapalem, Pedagantyada, Visakhapatnam - 530044. **...Defendants**

1. WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 3) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10:30 A.M or at such time immediately thereafter according to the convenience of the Tribunal on 26.12.2022 to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the Written Statement.
4. You should file your registered address and a Memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

**Give under my hand and seal of the Tribunal on this the 24th day of November, 2022 at Visakhapatnam**
**Signature of the Officer Authorized**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

## 18, 19 తేదీల్లో దీర్ఘకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స

అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



దీర్ఘకాల రో గాలతో బాద పడే వారికి ఆయుర్వేద పంచకర్మ వి ధానం ద్వారా చికిత్స అందిం చేందుకు డిసెంబర్ 18, 19 తేదీలల్లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్న ట్టు కేరళ ఆ యుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ వినుప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ రెండు రోజుల పాటు ఈ కేంద్రంలో అందు బాటులో ఉంటారని తెలిపారు. ఆర్థరైటిస్ (కీళ్ళ వ్యాధులు) నడుంనొప్పి, స్పాండిలైటిస్, చర్మ సం బంధించిన నాడీ సమస్యలు ఎదుర్కొం టున్న వారు లింగ సంపర్క సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళినగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించాలనుకే వారు అపాయిం ట్మెంట్ కొరకు 9030568264నెంబర్లో సంప్రదించవచ్చునన్నారు.

## ఏపీలో మరో 11 పట్టణాల్లో క్లీన్ ఎయిర్

### -రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం(అల్లిపురం), డిసెంబర్ 15, ప్రభాతవార్త



నేషనల్ క్లీన్ ఎయిర్‌ప్రోగ్రామ్ కింద గాలి నాణ్యతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్లో విజయవాడ, విశాఖపట్నం తోపాటు అదనంగా మరో 11పట్టణాలను ఎంపిక చేసినట్లు పర్యవరణ శాఖ మంత్రి సహాయ మంత్రి అశ్వినీకుమార్ బౌబే వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తు 15వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్ లో విజయవాడ,విశాఖపట్నం కు అదనంగా మరో 11పట్టణాలను గుర్తించినట్లు తెలిపారు. ఎంపిక చేసినపట్టణాల్లో శ్రీకాకుళం, చిత్తూరు, ఒంగోలు, విజయనగరం, ఏలూరు , రాజమహేంద్రవరం, అనంతపురం, కడప, కర్నూలు, గుంటూరు, నెల్లూరు ఉన్నట్లు చెప్పారు. జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం కింద పైన పేర్కొన్న పట్టణాల్లో గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం విజయవాడ నగరాలల్లో గాలి నాణ్యతను మెరుగు పరచేందుకు పనితీరు ఆధారిత గ్రాంట్‌ను ఇస్తూ 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. ఈ గ్రాంట్ మంత్రి పేర్కొన్నారు. అలాగే 2022-23సంవత్సరం వరకు విశాఖ నగరానికి 148కోట్లు కేటాయించగా , 2021-22 లో 100.35 కోట్లు కేటాయించగా, 2021-22 వరకు 100.75కోట్లు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## అవతార్ సినిమాతో ఎస్‌పి4కె-55 లేజర్ ప్రొజెక్టర్ ప్రారంభం

### -జగదాంబ థియేటర్‌లో ఎస్పి 4కే-55 లేజర్ సరికొత్త ఆవిష్కరణ





అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

దేశంలోనే ప్రప్రథమంగా విశాఖ జగదాంబ థియేటర్లో ఎస్పి 4కే-55 లేజర్ ప్రొజెక్టర్తో సినిమాలను ప్రదర్శించనున్నట్లు థియేటర్ అధినేత వేగి జగదీష్‌కుమార్ తెలిపారు. థియేటర్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ప్రజలకు అత్యంత సాంకేతిక విలువలతో కూడిన లేజర్ 4కే డిజిటల్ రిజల్యూషన్‌తో కూడిన హైల్యూమినస్ ప్రొజెక్టర్ సినిమా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ ప్రొజెక్టర్ ను మొట్టమొదటి సారిగా ఈనెల 16న అవతార్ 2 సినిమాతో ప్రదర్శనతో ఈ ప్రొజెక్టర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తద్వారా ప్రేక్షకుడికి డైరెక్టర్ కెమెరామెన్ అభిరుచి తగ్గట్టుగా సహజసిద్ధమైన కలర్స్తో హైఫ్రేమ్ స్క్రీన్తో ప్రేక్షకుడికి చిత్రం యొక్క మంచి అనుభూతిని అందిస్తుందని పేర్కొన్నారు. ఇండియా లో మొట్టమొదటిగా ఈ అత్యాధునిక టెక్నాలజీ తో తమ థియేటర్‌లో ఈ ప్రాజెక్టర్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొజెక్టర్ ఇంజనీర్ వెంకటేశ్, సీఆర్వో కేశరావు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమమే లక్ష్యం : కె కె రాజు





అల్లిపురం, డిసెంబర్ 15,ప్రభాతవార్త

గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కె కె రాజు హాజరయ్యారు. 51వ వార్డు గాంధీనగర్-3 సచివాలయం వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర చిట్టిబాబు కాలనీ , గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు ముందుగా సమీప వెంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కె కె రాజు గడపగడపకు వెళ్ళి ప్రజల వద్ద నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు వికలాంగులకు అందుతున్న పెన్షన్ పై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర అనంతరం అధికార బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో తెలుసుకున్న ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆయా సమస్యలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ గడిచిన మూడేళ్ళ పాలనలో అమలు చేసి చూపించారని అన్నారు ముఖ్యంగా ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తూ అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వృద్ధులలకు భరోసా కల్పిస్తూ ముందుకు వెళు_న్నారని పేర్కొన్నారు. ఆయా సంక్షేమాలు ప్రజలకు నేరుగా గడపగడపకు చేరే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు ప్రజల్లో మమేకం కావాలనే ఉద్దేశంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు రూపకల్పన చేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కిరణ్‌రాజు, పేడాడ రమణికుమారి, డైరెక్టర్ పైడి శ్రీను, రాయుడు శ్రీను, యన్ రవికుమార్,ప్రసున రెడ్డి, దిడ్డి రమేష్, శైలేష్, బి కిరణ్, హరి పట్నాయక్ నమ్మి నాగేశ్వరరావు, తిరుమల రావు, విశ్వనాథ్, రాజు షేక్ బాబ్జి, చిరంజీవి కె చిన్న , వెంకట్, రత్నం, కె సుశీల, ధమాయతి, లత, వరలక్ష్మి, ధర్మవతి, రాణి, జ్ఞానేష్, ఎం వి రెడ్డి పైడి రాజు, రమణరెడ్డి సమెట్ల వెంకటేశ్,నేపాల్ శ్రీను, అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల పోలింగ్ కేంద్రాలు మార్పుకు అవకాశం : తహశీల్దారు వై.వి.సుబ్రహ్మణ్యాచారి

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త



ఓటర్లు తమగ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఓటును వేయకుండా సుదూర ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలకు వెళ్ళి ఓటు వేయకుండా మార్పు చేసుకునే అవకాశం వచ్చిందని మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యా చారి రాజకీయ పార్టీల నేతలకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల తహశీల్దారు కార్యాలయంలో రాజకీమపార్టీల నేతలతో సమావేశం జరిగింది. కొత్త ఓట్లు నమోదు, చనిపోయిన ఓట్లు తొలగింపు ఇలా బి.యల్.ఓలు చేసే కార్యక్రమాలను రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని తహశీల్దారు అన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పుకు అర్జీ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వైయస్ఆర్ పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ,మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల బిజెపి అద్యక్షులు తాము సూరిబాబు, మండల సిపియం నేత కుంజం జగన్నాధం, జనసేన మండల యువనేత కొచ్చా లోకేష్, బియల్‌ఓలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆరిలోవలో విద్యుత్ లైన్లు నిర్వహణ పను లు నేపధ్యంలో శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఆపరేషన్, జోన్ - 3 ఆదేశాలు మేరకు 33బై11కెవి సబ్‌స్టేషన్ విమ్స్‌కి సంబందించిన 11కెవి కైలాసగిరి మరియు ఇందిరానగర్ పలు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల, విద్యుత్ తీగలకు అనుకొని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించిన కారణంగా ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల వరకు ఇందిరానగర్, ఆదర్శ నగర్, రవీంధ్రనగర్, విశాలాక్షినగర్, రెవెన్యూకాలనీ, బీఎస్‌ఆర్‌నగర్, తోటగరువు, హనుమంతవాక కొండ, కైలాసగిరి రోడ్డు, పరిసరా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గురువారం ఎఇఇ ఎస్. శ్వేత తెలిపారు.

## సచివాలయ, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్‌లు ప్రారంభించిన యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం తంతడి గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం , రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ (హస్పిటల్) నూతన భవనాలను ఎలమంచిలి శాసనసభ్యులు యు వి రామణమూర్తిరాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) రిబ్బన్



కటింగ్ చేసి ప్రారంభం చేశారు. ఈకార్యక్రమంలో అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



అల్లిపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) అచ్యుతాపురం మండలం మాజీ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన సంగతి విధితమే అని కావున గురువారం ఎమ్మెల్యే కన్నబాబురాజు,తేజ లు రాజన్నపాలెంలోని వారి ఇంటికి వెళి రమేష్, ని మరియు వారి కుటుంబ సభ్యులు పలకరించడమైనది. ఈకార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పూర్తిగా పారిశుధ్య నిర్మూలనపై దృష్టి సారించాలి

రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త



గ్రామాల్లో పూర్తిగా పారిశుద్య నిర్మూలనపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని మండల ఇఓపిఆర్డీ వి.వి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో దూసరపాము, లబ్బర్తి, శరభవరం సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీలను చేసారు. రికార్డులను పరిశీలించారు. విధులకు సకాలంలో హాజరుకావాలని సూచించారు. చెత్త సంపద కేంద్రాలను చేసారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వి.శ్రీనివాస సుబ్రమణ్యం, వంశీకృష్ణారెడ్డి, ఆర్.కిషోర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎలాన్ వర్సిటీ బృందం గీతం సందర్శన



రుషికొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఎలాన్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ కాన్‌స్టెన్‌స కన్నీ లిడక్స్ బూక్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించింది. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభారత్ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేకరన్, ప్రోవైస్ ఛాన్స్‌లర్‌లు, వివిధ కళాశాలల డీన్‌లు డైరెక్టర్లతో ఎలాన్ వర్సిటీ ప్రతినిధులు సమావేశం అయ్యారు రెండు విశ్వవిద్యాలయాల మధ్య మేధోపరమైన సహకారం, సంయుక్త కోర్సుల నిర్వహణ తదితర సమావేశం అయ్యారు. రెండు విశ్వవిద్యాలయాలు మధ్య మేధోపరమైన సహకారం సంయుక్త కోర్సుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ భారతదేశంలోని ఉన్నత విద్యారంగం పరిస్థితులు, గీతం విశ్వవిద్యాలయం ప్రణాళికలు, భవిష్య లక్ష్యాలని వివరించారు. వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం మాట్లాడుతూ గీతంలో బోధన, పరిశోధనలు, కోర్సుల వివరాలను తెలియజేశారు. ఎలాన్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ కాన్‌స్టెన్స్ కన్నీ లిడక్స్ బూక్ తమ విశ్వవిద్యాలయం బోధనా విశ్వవిద్యాలయంగా ఎదిగిన తీరును నూతన విద్యావిధానాలు, భవిష్య ప్రణాళికలను వివరించారు. కార్యక్రమంలో ఎలాన్ వర్సిటీ బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ తాడేపల్లి రఘు, అసోకసియేట్ డీన్ ప్రొఫెసర్ హయ అజ్జన్ , గీతం చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎన్ క్రిష్, గీతం రీసెర్చి కన్సల్టెన్సి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా పప్పు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎలాన్ విశ్వవిద్యాలయం ప్రతినిధులను గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సన్మానించారు.

## తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి సత్కారం

నక్కపల్లి,డిసెంబర్15,ప్రభాతవార్త:



అతి తక్కువ రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించిన తహశీల్దార్ డిఎస్ సుబ్రహ్మణ్య శాస్త్రిని మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గురువారం డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రిని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, డి.టి. లు నీరజ, తాతాచారిలు, ఆర్‌డబ్ల్యుఎస్ జే.ఈ నాగభూషణం మండల సర్వేయర్ ఈ.నర్సింహమూర్తి, నక్కపల్లి ఈ.ఓ పి.వి.పి.రాజశేఖర్, ఆర్.ఐలు ప్రసాద్, నర్సింగరావు తదితరులు ఘనంగా సత్కరించారు. నక్కపల్లి మండల తహశీల్దార్‌గా పనిచేస్తూ, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి దక్కడం మండలానికే మంచిపేరని వీసం నానాజీ అన్నారు. అతి తక్కువ రోజుల్లో మంచి అధికారిగా మండలంలో అందరి అధికారులతో పాటు గుర్తింపు తెచ్చుకున్న వ్యక్_ని , ఆయనకి పదోన్నతి రావడం మనందరికి గర్వకారణమని అన్నారు. విఆర్వో సంఘ నాయకులు కామరాజు, రమేష్, రాజబాబు తదితరులు ఉన్నారు.



## టీడీపీ నిరసన

నక్కపల్లి,డిసెంబర్15,ప్రభాతవార్త:

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు, పెదతీనార్ల గ్రామాల్లో ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే సాధ్యమవుతుందని చెబుతూ, రాష్ట్ర ప్రభుత్వ తీరుతెన్నులపై అభిప్రాయాలు సేకరించారు. పెదతీనార్లలో ఎంపిటిసి మేరుగ నాగేశ్వర్రావు, జిల్లా నాయకులు గోసల చినతాతారావు ఆధ్వర్యంలో నూకరాజు, కిషోర్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఇదిలా ఉండగా, వేంపాడులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పల్లా రాంబాబు, కల్లేపల్లి వెంకటపతిరాజు, ఎంపిటిసి కుంచే మధు, పల్లా నాగరాజు తదితరులు ఇంటింటికి సర్వే నిర్వహించారు.



విశాఖపట్నం సౌత్ నియోజకవర్గంలో జరిగిన వైఎస్సార్ సీపీ ముఖ్యనాయకుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కాపకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రసంగిస్తున్న దృశ్యం.

## పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

నక్కపల్లి,డిసెంబర్15,ప్రభాతవార్త:



రాష్ట్ర హక్కుల సాధనకోసం ప్రాణత్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులు పొట్టిశ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంధాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ. అప్పలరాజు, వి.రమణమ్మ తదితరులు ఉన్నారు.

**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I KILARI SEEMAYUVA RAJU W/o K Yuvaraju R/o Yamini 16, Naval Park Pedagan tyada Vizag has Changed my name to SEEMA YUVARAJU vide affidavit dated 8.12.22 at Vizag.
(Ro.No.44081)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**స్టాఫ్ రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 21-12-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312, 8500297996

## ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో భాగస్వాములవుదాం
### ముంచంగిపుట్ మండల అధికారుల సమీక్షలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, డిసెంబర్ 15 ప్రభాతవార్త
ప్రభుత్వ లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చేందుకు ముందుండాలని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలుద్దామని చెప్పారు. ముంచంగిపుట్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిరణ్ కుమార్, తహశీల్దార్ నర్సమ్మ, ఐసిడిఎస్ పిఓ రాజేశ్వరి, ఎంఈఓ చెల్లయ్యతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఈ మూడున్నరేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులతో చర్చించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, విద్యాశాఖ, ఐసిడిఎస్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలతో పనిచేస్తుందని సర్కార్ ఆశయాలు అమలు పర్చాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని చిత్తశుద్ధితో పని చేస్తే ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. పారదర్శకమైన పాలనను ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న లక్ష్యాన్ని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధికారులదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలున్నా ముఖ్యమంత్రి వాటిని అధిగమించి మంచి పాలన అందిస్తున్నందుకు అందులో మనం భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉందని చెప్పారు.

## పల్లెలను ప్రగతి పథంలో నడుపుదాం: జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, డిసెంబర్ 15 ప్రభాతవార్త
పల్లెలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రయత్నిద్దామని అందులో సర్పంచుల కీలక పాత్రని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని దానిలో భాగంగానే గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని చెప్పారు. ముంచంగిపుట్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులతో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర గురువారం సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్పన్నమవుతున్న సమస్యలు- వాటి పరిష్కారాలపై అవగాహన కల్పించారు. ఇటీవల జిల్లా పరిషత్తులు జిపిడిపి, బిపిడిపిపై శిక్షణ తరగతులు ఇచ్చిన విషయాన్ని ఇక్కడ గుర్తు చేశారు. ఆయా గ్రామాల అభివృద్ధికి తయారు చేయాల్సిన ప్రణాళికలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర, నిధులు సేకరణ వంటి వాటిపై పూర్తిస్థాయిలో చర్చించారు. సుభద్ర మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలని దానికి వివిధ మార్గాల ద్వారా నిధులను సేకరించు కోవాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామాల పరిధి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరో రూ.20 లక్షలు అదనంగా చెల్లించేందుకు జగన్మోహన్ రెడ్డి సూత్రప్రాయంగా అంగీకరించారని త్వరలో అవి కూడా మనకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. సర్పంచులు జే నోయినా, నీలకంఠం, పి.జనార్దన్, వసంత, బి.భాగ్యవతి, కే.త్రినాద్ ఎస్ సుభాష్, ఎస్ పార్వతి, ఎల్ లక్ష్మణ్ రావు, ఎస్ నర్సింగరావు, వి రమేష్, టి పాలమూతి, కె శివశంకర్, కె.లక్ష్మి, వి.రత్న ఎంపీటీసీలులి లక్ష్మీపురం ఎంపీటీసీ సాధురామ్, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టాలు నాకు తెలుసు : ఎమ్మెల్యే చెట్టిపాల్గుణ



హుకుంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
నేను నిరంతర శ్రామికుడిని.. మీ కష్టాలు నాకు తెలుసునని అవి తీర్చడానికి తప్పక ప్రయత్నిస్తానని అరకు ఎమ్మెల్యే చెట్టిపాల్గుణ అన్నారు. గురువారం హుకుంపేట మండలంలో గల పాతకోట సచివాలయ పరిధిలో గల మర్రిపాలెం సూదిమెట్ట చింతల వీధి సోడా గ్రామాల్లో పరిధిలో గల 155 గడపలను సూర్యోదయానికి ముందే చేరుకుని వారి యోగ యోగక్షేమాలను ప్రభుత్వ పరిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అమలు తీరులను వివరాలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అమలులో ఎవరికైనా చేరువ కాకుంటే తమకు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. నేను నిరంతర శ్రామికుడనని ప్రజల సమస్యల కోసం తప్పక పోరాడుతానని మీలో ఒకడిగా నన్ను సమస్యలపై పరిష్కార దిశగా చూపేందుకు తప్పక చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వాన్ని దించి ఎలాగైనా అధికారం పొందాలని చూస్తున్న రాజకీయ పార్టీలకు ప్రజలు మర లా గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. హుకుంపేట మండల జడ్పిటిసి సభ్యుడు రెగం మత్స్యలింగం ఎంపీపీ కూడా రాజబాబు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్యే కొండబాబు కిలో రామకృష్ణ గొల్లూరి భూషణం మజ్జి పాట్టి లక్ష్మి సంబాయి కొండమ్మ కొట్టగుల్లి బాలన్న వంతు శ్యాములు తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల వ్యాయంతో 7 గ్రామాలలో మౌళిక సదుపాయాలు



హుకుంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
మండల కేంద్రంలో గల కుతుర్ల పంచాయితీ రంగపల్లి, డబ్బాబందా, పెట్టుగోడలు, నక్కలపుటు, మొట్టుజోరు, నక్కల తడేపుటు, రంగపల్లి, గ్రామాలలో గురువారం అరుకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ కే.సాంబ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులు ద్వారా సురక్షితమైన త్రాగునీరు, సీసీ రోడ్స్, డ్రైనేజ్ మౌళిక సదుపాయాల కోసం 7 గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి రూ.2 నుండి 3 లక్షల వ్యయంతో సుమారు రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని గ్రామస్తులు ఈ పనులను నాణ్యతగా చేసుకుని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. వార్డు మెంబర్స్ ఏం.పద్మ, జి.గీత వైఎస్ఆర్‌సిపి నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### సత్యా కళాశాలలో పెస్ట్ కంట్రోలింగ్ పరిశ్రమలు ..
## ఫ్యూచర్ ఆపర్చునిటీస్‌పైన అవగాహన సదస్సు



మాధవధార, డిసెంబర్ 15 ప్రభాతవార్త
స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం పెస్ట్ కంట్రోలింగ్ పరిశ్రమలు, వాటిలో ఉండే ఉద్యోగ అవకాశాలు మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్‌గా ఎన్వియు కంపెనీ హైదరాబాద్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్న డా.ప్రవీణ్ కుమార్ కాత్రాజు వచ్చి పై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సు తృతీయ సంవత్సరం డిగ్రీ చదువుతున్న కెమిస్ట్రీ విద్యార్థులందరికీ కూడా నిర్వహించారు. ఈ సదస్సులో ప్రవీణ్ పెస్ట్ కంట్రోలింగ్ ఎలా చేయాలి దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి అలాగే ఈ పరిశ్రమల్లో ఉండే ఉద్యోగ అవకాశాలు ఏమి టి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఎలా ఉంటాయి? వాటిలో ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా ఉంటాయి అనే అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహనను కల్పించారు. విద్యార్థులు ఒక ఫార్మా కంపెనీలు పైన ఆధారపడకుండా ఇటువంటి పరిశ్రమలు కూడా కల్పించే ఉద్యోగ అవకాశాలపై అవగాహన కోసమే ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమని తెలియజేశారు.

## పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి



మాధవధార, డిసెంబర్ 15 ప్రభాతవార్త
ఆంధ్ర రాష్ట్ర సాధకులు స్వ.పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఉపరవాణా కమిషనరు, ఇతర రవాణా శాఖ అధికారులు సహా సిబ్బందితో కలిసి ఘన నివాళులర్పించారు. జి.సి.రాతారత్నం మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు.

### ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ మెడికల్ క్యాంప్‌ను
## పరిశీలించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



జి.మాడుగుల, డిసెంబర్ 15 ప్రభాతవార్త
జి.మాడుగుల మండలం, పి.హెచ్.సి గెమ్మెలి పరిధి సొలభంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ మెడికల్ క్యాంప్‌ను పరిశీలించడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె లీలా ప్రసాద్ తెలిపారు. 104 వాహనం ద్వారా రోగులకు అందిస్తున్న సేవలను, చెకప్‌లను పరిశీలించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ మెడికల్ క్యాంప్ లలో గ్రామాలలో నిర్దే శించిన రోజున క్యాంపు వద్దకు రోగులకు తీసుకువచ్చి సరైన వైద్యం అందునట్లు చర్యలు తీసు కోవాలని తెలిపారు. వంతాల గ్రామ సచివాలయం పరిధి వేలంగరువు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఆశ కార్యకర్తపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టడం జరిగిందని, త్వరలోనే ఉన్నతాధి కారులకు నివేదికను సమర్పించడం జరుగునని తెలియజేశారు. పి.హెచ్.సి జి.మాడుగులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డా.ఎస్. విగ్నేష్, పి.హెచ్.సి జి.మాడుగుల వైద్యాధికారి డా.రవి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 18కి వాయిదా పడిన వెలమ వన సమారాధన మహోత్సవం



మాధవధార, డిసెంబర్ 15 ప్రభాతవార్త
మురళీనగర్ మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 11న మాధవస్వామి గుడి దగ్గర మామిడి తోటలో జరగవలసిన ఉత్తర నియోజకవర్గం వెలమల వన సమారాధన మహోత్సవం తుఫాన్ కారణంగా వాయిదా పడిందని తిరిగి ఈ నెల ఆదివారం 18న నిర్వహించడం జరుగుతుందని మురళీనగర్ మాధవధార వెలమ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త
మార్గశిర మాసోత్సవాలలో భాగంగా నాల్గవ గురువారం పట్టణ ధర్మవరం వీధులో గల శ్రీ కనకమహలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద భక్తులు పోటెత్తారు. యలమంచిలి పరిసర ప్రాంతాల నుంచి మహిళలు గురువారం తెల్లవారు జామున నుంచే అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పసుపు, కుంకుమ, రవిక, చీరలు సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం 1008 మంది స్త్రీలు లక్ష పుష్పాల పుణ్యవ్రతంలో పాల్గొనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నప్పటికి ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఉప విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ కుమార్



యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త
యలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా గురువారం ఎన్.ప్రేమ్ కుమార్ యలమంచిలి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ డిప్యూటీ డీఈఓగా పనిచేసిన లక్ష్మణరావు విశాఖపట్నం డిఈఓ కార్యాలయంలో ఏడిగా బదిలీ అయ్యారు.

## వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నం మండలం కొత్తలక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసిపి చేస్తున్న అరాచకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గడిచిన మూడున్నర కాలంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. మాట్లాడే నాయకులపై కేసులు పెడుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నాపైన ఎన్ని కేసులు పెట్టినా నేను భయపడేది లేదన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను తీసేశారన్నారు. నిత్యావసర సరుకులు ఘోరంగా పెరిగిపోయాయన్నారు. పంచాయితీ నిధులు సర్పంచ్లకు ఇవ్వడం లేదన్నారు. రేషన్ బియ్యం ఒకటే ఇస్తున్నారని, పంచదారకు సబ్సిడి కూడా ఇవ్వడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఆర్టీసి, కరెంట్ చార్జీలు, ఇసుక ధరలు విపరీతంగా పెంచారన్నారు. పెళ్లికానుక, నిరుద్యోగ భృతి, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా వంటివి ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వడం లేదాన్నరు. ఈ దుష్టపాలనను ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టులు చేసి దౌర్జన్యపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. రేపు జరగబోవు ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటిసి సుకల రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, కెఎల్.పురం మాజీ సర్పంచ్ గెడ్డం వీర్రాజు, టిడిపి నాయకులు రాజమల్లు, నర్సీపట్నం మున్సిపాలిటీ టీడీపీ కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, మున్సిపల్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, సుకలు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో సమస్యల వినతులు





ఎస్.రాయవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త
మండలంలోని భీమవరం గ్రామంలో జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావుకు సమస్యల వినతులు స్వాగతం పలికాయి. గురువారం ఉదయం భీమవరంలో జరిగిన గడప గడపకు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో డ్రైనేజీలు లేక మురుగు నీటితో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. జగనన్న ఇంటి బిల్లులు రాలేదని, అర్హులైన వారున్న పెన్షన్‌లు లేవని ఎమ్మెల్యేకు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు సూచించి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈయన వెంట పోలిశెట్టి పెద ఈశ్వరరావు నూకనాయుడు తదితతరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై శిక్షణ



మాడుగుల డిసెంబర్ 15 ప్రభాతవార్త
ధాన్యం కొనుగోలుపై ఆర్‌బికే సిబ్బందికి గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కొనుగోలు కేంద్రంలో 17 శాతం కన్నా తక్కువ తేమ శాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, గ్రేడ్ వన్ రకానికి రూ.2060, సాధారణ రకానికి రూ.2040 చెల్లించడం జరుగుతుందనీ వివరించారు. అలాగే రైతు కల నుంచి కొనుగోలు కేంద్రం వరకు అయ్యే రవాణా కూలి ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. ఒకవేళ చార్జీలు రైతు చెల్లిస్తే తిరిగి రైతు డబ్బుతో కలిపి తిరిగి చెల్లించడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి ఆర్‌బికే సిబ్బంది రైతులకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు డి.సత్యనారాయణ బి జగన్నాథరావు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలన:ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
### పేదవాడి స్థితిగతులను తెలుసుకోవడమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



గూడెంకొత్తవీధి/పాడేరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త
గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా పల్లెలను ప్రగతి పథంలో నడిపించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రతి పేదవాడూ ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా ఉత్తమ పాలన అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. గూడెంకొత్తవీధి మండలంలో భూసుమాను వీధి, చెరుకుమల్లు, కిల్లోగూడ, బొరుకుల గొంది, అన్నవరం, మాదిమాల్లు, చోడరాయి గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు 470 గడప లను సందర్శించి ప్రజా సమస్యని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. గ్రామాల పురోభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయాలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడపగడపలోను సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు. సర్పంచులు కొర్రా కమల, వైస్ సర్పంచ్ జోరంగి వెంకటరమణ, ఎంపిటీసీ గాదెల జ్ఞాన దీపిక, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సిహెచ్ ఆనంద్, దేముడు, ఎంపిటిసి పి.నాగమణి, ఎం.రమణ, సర్పంచ్ ఎం. రాజు, వార్డు మెంబర్లు పార్వతమ్మ, కే.సత్తిబాబు, కే సుబ్బారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు కే బొంజు బాబు, జె చిట్టిబాబు, కే. మూర్తి పాల్గొన్నారు.

## పొట్టి శ్రీ రాములుకు టిడిపి ఘననివాళులు



పాడేరు, డిసెంబర్15,ప్రభాతవార్త
పొట్టి శ్రీ రాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ వంజంగి. కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి, మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాకూరు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం




అడ్డతీగల, డిసెంబరు15, ప్రభాతవార్త
అడ్డతీగల మండలం దుర్భర్తి గ్రామానికి చెందిన పల్లాల వెన్నెలకు మార్గ మధ్యలో 108 సిబ్బంది పురుడు పోయడంతో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దుర్భర్తి గ్రామం నుండి అడ్డతీగల సిహెచ్‌సికు తీసుకురావడంతో నొప్పులు రావడంతో కాన్పు కష్టమవుతుందని వైద్య సిబ్బంది తెలపడంతో అడ్డతీగల సిహెచ్ నుండి రంపచోడవరం ఏరియా హాస్పిటల్‌కు తీసుకుని వెళుతుండగా పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో మార్గ మధ్యలో జడేరు గ్రామ సమీపంలో 108 వాహనాన్ని ప్రక్కకు నిలిపి 108 సిబ్బంది ఈఎంటి వెం కట్, కె.సురేష్, గవర్రాజులు సహాయంతో వాహనంలోనే ప్రసవం అయ్యేలా చేశారు. అనంతరం ఆమెను వైద్య సేవలు కోసం అడ్డతీగల సిహెచ్‌కి తీసుకువచ్చారు. పుట్టిన ఆడబిడ్డ, తల్లి క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## బాలికలపై తప్పుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు



రంపచోడవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త
ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న బాలికలపై తప్పు చేసిన ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ కుంభ రవిబాబు పేర్కొన్నారు. గురువారం రంపచోడవరం మండలం కాకవాడ బాలికల ఆశ్రమ పాఠశాలను ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, రంపచోడవరం శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు మాట్లా డుతూ రంపచోడవరం మండలం కాకవాడ ఆశ్రమ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు భర్త విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకు నేందుకు తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రధాన ఉపాధ్యాయుల భర్త ఈ ఆశ్రమ పాఠశాలలోకి ఎందుకు రావాల్సి వచ్చింది ఎవరి అనుమతితో రావాల్సి వచ్చింది ఈ ఆశ్రమ పాఠశాలకు ఆయనకు ఇటువంటి సంబంధం ఉన్నది తదితర వివరాలు ఉపాధ్యా యులను ఒక్కొక్కరిని ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయు రాలు వారి భర్త మాపై అసభ్యకరంగా ప్రవర్తించే వారిని కొంతమంది విద్యార్థులు చైర్మన్ ఎమ్మె ల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని రంపచోడవరం పోలీసులు కంప్లైంట్ చేసిన ఎందుకు ఎఫ్ఐఆర్ కట్టలేదని సంబంధిత పోలీసు అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసుపై సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు భర్తపై ఏ చర్యలు తీసుకున్నది అదేవిధంగా దీనిపై ఏ చర్యలు తీసుకున్నది ఆయన ఆరా తీశారు. దీనికి సంబంధించిన విషయాలన్నీ ఏ చర్యలు తీసుకున్నది సంబంధిత నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కాకవాడ ఆశ్రమ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను, వార్డెన్‌ను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలం ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాలను ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి పరిశీలించారు. రంపచోడవరంలో బెర్షభ చర్చిలో ఐక్య క్రిస్టమస్‌లో పాల్గొని పాస్టర్ల సమస్యలు తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఈటిడబ్ల్యూఓ రామ తులసి, రంపచోడవరం మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదాపై గోడపత్రికలు ఆవిష్కరణ



ఆనందపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త
ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ ఆదాపై గురువారం జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మంత్రి బాలరాజు గోడ పత్రికలను ఆవిష్కరించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యుత్ విలువైనది వృథా కాకుండా కాపాడుకుందాం అన్నారు. అందరూ ఎల్ఈడి బల్బులను, 5స్టార్ రేటెడ్ విద్యుత్ ఉప కరణాలను వాడి విద్యుత్తును ఆదా చేయాలన్నారు. బాలరాజు మాట్లాడుతూ ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే 2యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే అని అన్నారు. జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి సత్సంకల్పం రేపటి వెలుగుల సాకారం విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గ ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు జోన్-3 విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు-నేడు అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవం చేసిన అవంతి




భీమునిపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త
భీమిలి జోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాడు-నేడులో భాగంగా రూ.2కోట్ల 8 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అవంతికి డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. క్యాండెట్లు రక్షణ దళ సాంప్రదాయ మార్చ్‌తో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన తరగతి గదులు ప్రారంభోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాల మైదానంలో మొక్కలను నాటారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన విద్యార్థిని అవంతి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో నవరత్నాలు అమలు చేసిన సంక్షేమ పాలనతో పాటు ఆయన విద్య వైద్యం అనే రెండు విషయాలకు ప్రాముఖ్యమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, జడ్పీ.పి.టి.సి. గాడు వెంకటప్పుడు, ఎంపిపి వాసు రాజు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, కొప్పల రమేష్, కొప్పుల ప్రభావతి, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు అక్కరమాని రామనాయుడు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించండి
### రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



పాడేరు డిసెంబర్ 15,ప్రభాతవార్త
ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. గురువారం అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వే చేసి కొత్త ఓటర్లను గుర్తించాలని చెప్పారు. పివిటిజి ఓటరుల నమోదుపై ప్రత్యేక దృష్టి సాధించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1లక్ష 35వేల 417 పివిటిజీ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 89 వేల ఓటర్లను సర్వే చేయడం జరిగిందన్నారు. డోర్ టు డోర్ సర్వేలో 16,719 కొత్త ఓటర్లను గుర్తించమన్నారు. ఫారం-6 ప్రకారం 46వేలు ఎంక్వయిరీ చేయాల్సి ఉందన్నారు. ఈనెల 23 నాటికి ఎంక్వయిరీ పూర్తి చేయడానికి అధికారులను ఆదేశించమన్నారు. 49 వేల 439 ఒకే రకమైన ఫోటోలు ఉన్నాయని సమగ్రమైన విచారణ చేసి డూప్లికేట్ ఓటర్లను తొలగిస్తామని చెప్పారు. పట్టభద్రుల వాటర్ జాబితాను పక్కాగా రూపొందించడానికి అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## కాఫీపళ్ళు సేకరణ, రోజు వారీ కూలి రేట్లు పెంచక పోతే సమ్మె



పాడేరు, డిసెంబర్15,ప్రభాతవార్త
కాఫీ కార్మికులు సమస్యలు పరిష్కరించకపోతే 19వ తారీకు సోమవారం నుండి సమ్మెకు వెళ్తామని పాడేరు ఏపీఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్‌కి సిఐటియు, కాఫీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు మాట్లాడుతూ గత నెల నవంబర్ 18న కలెక్టర్ గెజిట్ అన్ని డివిజన్ స్థాయి అధికారులు, రీజనల్ మేనేజర్‌కి అందించామని కానీ నేటికి కాఫీపండ్ల సేకరణ రేటు, రోజువారి కూలిరేట్లు పెంచలేదన్నారు. అలాగే వివిధ స్థాయిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బందికి నియామకాలు చేపట్టాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఈపీఎఫ్ సమస్యల పరిష్కారం చేయాలని, క్వార్టర్స్ రిపేర్ చేయాలని అధికారులకు సమర్పించినప్పటికీ, నేటికి సమస్య పరిష్కారం చేయకపోగా, కార్మికులకు రావలసినటువంటి రోజువారి వేతనాల్లో నష్టం జరుగుతుందని అన్నారు. కావున సమస్య పరిస్కారం చెయ్యాలని అన్నారు. లేదా 19 డిసెంబర్‌న సోమవారం నుండి కార్మికులు కాఫీపల్ల సేకరణ ఆపిస్తామని పాడేరు డివిజ నల్ మేనేజర్ జి.కృష్ణ బాబుకి సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లాక్కు, చిట్టిబాబు సత్యనారాయణ, బొజ్జన్న, కార్మికులు పాల్గొన్నారు.

## క్రైస్తవులను రంజింప చేసిన బ్రదర్ అనిల్‌కుమార్ సందేశం



భీమునిపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త
భీమిలి మండలం లక్ష్మీపురంలో క్రైస్త కేర్ కూర్ మినిస్ట్రీస్ గ్రామంలో గురువారం జరిగిన ఏ డబ్ల్యూఈ మినిస్ట్రీస్ బ్రదర్ అనిల్ కుమార్ క్రైస్తవులను రాజ్యపు చేసింది. రెండు గంటలు అనిల్ కుమార్ సందేశం ఇచ్చారు. అనంతరం సీసీసీఎమ్ రెండో సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాన్ కిప్పురు, బిషప్ మామిడి మోహన్ రావు, కె.ఎస్.ఎన్. సుధాకర్, డి.జె. మోహన్‌కుమార్, ఎం.ప్రేమ్ కుమార్, ప్రొఫెసర్ దీనా బంధు, ప్రతాపను, దున్న అబ్రహం, జాన్ విక్టర్ పాల్గొన్నారు.

## యోగాలో బంగారు, కాంస్య పతకాలు సాధించిన సెబ్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేరాల కట్టడిలోనే కాదు పతకాల వేటలోను ముందు ఉన్నామని అంటోంది విశాఖ పోలీస్ విభాగం. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇంటలిజెన్స్ ఇన్ స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టెంక కళ్యాణి పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో జరుగుతున్న 71వ అఖిల భారత వాలీబాల్ క్లస్టర్ పోటిల్లో యోగ విభాగంలో బంగారు, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. కళ్యాణి వరుసగా మూడేళ్లగా యోగలో బంగారు పతకాలు సాధిస్తున్నారు. పోలీస్‌గా ఎంతో నిబద్ధతగా పనిచేసే కళ్యాణ క్రీడల్లోను అత్యుత్తమ ప్రతిభ కనపర్చడం పట్ల నగర కమీషనర్ శ్రీకాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ కళ్యాణిను సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనాధుడు అభినందించారు.

## మద్యం మత్తులో మహిళ వీరంగం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో సాగర తీరంలో రాత్రి వేళ ఓ మహిళ మద్యం సేవిస్తూ విధుల్లో ఉన్న ఏఎస్సై దుర్భాషలాడి ఆపై బీర్ బాటిల్‌తో దాడికి యత్నించింది. మద్యం మత్తులో వీరంగం సృష్టించి పోలీసుల విధులకు భంగం కలిగించిన ఆమెపై కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పి.వి.వి.సత్యనారాయణ ఏఎస్సైగా విధులు నిర్వర్తి స్తున్నారు. అధికారుల సూచనల మేరకు మంగళవారం నైట్ పెట్రోలింగ్ డ్యూటీని నిర్వహించ డానికి, రక్షక్ వాహనం డ్రైవర్ శేషుతో కలిసి స్టేషన్ నుండి ప్రారంభించి పెట్రోలింగ్ డ్యూటీకి హాజరయ్యారు. పెట్రోలింగ్ సమయంలో సుమారు రాత్రి 11.20 గంటల సమయంలో అతను పోలీసు కంట్రోల్ రూమ్ నుండి డయల్ 112 సందేశాన్ని అందుకుని కురుపాం టవర్‌ల వద్దకు వెళ్లాడు. అక్కడ ఏఎస్సై సత్యనారాయణ ఫోన్‌లో కాలర్ హేమలతను సమస్య గురించి అడి గాడు. ఒక మహిళ బహిరంగంగా బీర్ తాగుతున్నట్లు, చాలా మంది ఆమె చుట్టూ గుమిగూ డారని కాలర్ తెలిపింది. స్కూటీపై పార్క్ హోటల్ రోడ్ వైపు వెళ్తుండగా చూసి కాల్ చేసినట్టు ఏఎస్సైకు తెలిపింది. సదర విషయాన్నీ ఏఎస్సై కంట్రోల్ రూమ్‌కు తెలియజేసి, వీధి వ్యాపారుల దుకాణాలను మూసివేయించడానికి రాత్రి 11.30 గంటలకు వై.ఎం.సి.ఏ జంక్షన్ వైపు వెళ్ళాడు. అక్కడ ఫోన్లో చెప్పబడిన మహిళ వై.ఎం.సి.ఏ జంక్షన్ వద్ద ఉండటంతో పాటుగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం, స్కూటీపై కూర్చుని సిగరెట్ తాగడం గమనించాడు. దీంతో ఏఎస్సై ఆమె వద్దకు వెళ్లి బహిరంగ ప్రదేశంలో బీర్ తీసుకోవద్దని చెప్పి, తన ఇంటికి వెళ్లమని ఆమెను కోరాడు. దానికి ఆమె అతనిపై మండిపడింది. మద్యం మత్తులో అతనిని దుర్భాషలా డింది. బీర్ బాటిల్‌తో కొట్టడానికి ప్రయత్నించింది. కానీ ఏఎస్సైతప్పించుకోగా, ఆమె అతని భుజం ఫ్లాప్‌లను (ర్యాంక్‌లు) పట్టుకుంది. అతని కళ్ళద్దాలను కూడా పగలగొట్టింది. మహిళ అతనిపై దాడి చేయడం ద్వారా అతని చట్టబద్ధమైన విధిని అడ్డుకోవడంతో, అతను వెంటనే కంట్రోల్ రూమ్, నైట్ రౌండ్ జోన్ ఆఫీసర్ ఫోర్త్ టౌన్ సిఐ శ్రీనివాసరావుకి కాల్ చేశాడు. తదనంతరం నైట్ రౌండ్ జోన్ అధికారి శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ లక్ష్మి, దిశ వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. నిందితురాలు బీర్ బాటిల్ దాడి నుండి ఏఎస్సై తప్పించు కోగలిగినప్పటికీ బాటిల్ సమీపంలోని గోవింద్ అనే వ్యక్తి ఎడమ కంటికి తగిలి అతను గాయ పడ్డాడు.గొడవ సమయంలో నిందితురాలు తన యూనిఫాం చొక్కా చింపి, కళ్లద్దాలు పగలగొ ట్టిందని ఏఎస్సై తెలిపారు. నిందితురాలు మద్యం మత్తులో ఉన్నందున, పోలీసులు ఆమెకు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించారు. తర్వాత విచారణలో ఏఎస్సైపై దాడి చేసిన మహిళ అమూల్య అని తెలుసుకొన్నారు. తన విధిని నిర్వర్తిస్తున్నప్పుడు నిందితురాలు అతనిపై దాడి చేసినందున, నిందితురాలిపై అవసరమైన చర్య తీసుకోవాలని ఏఎస్సై త్రీటౌన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో నిందితురాలు అమూల్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం రిమాండ్‌కు తరలించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం యలమంచిలి పట్టణ మార్కెట్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహార దీక్ష పూని తన ప్రాణాలనే పణంగా పెట్టి తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకు తిరిగేలా చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రూరల్ జిల్లా అధ్యక్షులు కట్టా సత్యనారాయణ, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గొర్లె నానాజీ, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ ఇత్తంశెట్టి రాజు, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు,పార్టీ నాయకులు ఆడారి ఆదిమూర్తి, సన్యాసినాయుడు, శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, బి.నాగేశ్వరరావు, జి శ్రీనివాస రావు రాంబిల్లి మహిళా అధ్యక్షురాలు కొఠారు దర్జమ్మ దేవి, సాగర్ సాయిరామ్, కరణం రవి, సుబ్బయ్య నాయుడు, శ్రీను, గొర్లె బాబూరావు, మల్ల చిన్నారావు, ఠాగూర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

యలమంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణ పరిధిలో 24వ వార్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలను కలిసి కర పత్రాలను అంద జేశారు. టౌన్ ప్రెసిడెంట్ నానాజీ, కౌన్సిలర్ ఎం.రామకృష్ణ, పాల్గొన్నారు.

## విశాఖలో వ్యూహాత్మకంగా ట్రాఫిక్ నియంత్రణ

**-ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు ప్రకటనలో ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అందుబాటులో ఉన్న రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలు తగినంతగా లేనప్పటికీ, ప్రజలకు గాని, వాహన దారులకు గాని ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేయుటకు విశాఖ సిటి ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు తగు వ్యూహాలతో ప్రణాళికలు సిద్ధం చేస్తూ, దానికి అనుగుణంగా నిరంతరం విధులను నిర్వహిస్తున్నారని ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా వివిధ శాఖల అధికారులతో పాటు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలసి నగరంలో అన్ని ముఖ్యమైన కూడళ్లను పరిశీలించి, అక్కడ ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే కొంత వరకు ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని ప్రణాళిక బద్ధంగా నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా జివిఎంసి కమిషనర్ సహకారంతో స్మార్ట్ సిటి పోల్స్, డిజిటల్ స్క్రీన్స్ ద్వారా నిరంతరం ట్రాఫిక్ రూల్స్‌పై అవగా హన కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నిత్యం పరిశీలించి, కారణాలను గుర్తించి మరల అక్కడ ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండటకు జివిఎంసి, ఎన్. హెచ్.ఏ.ఐ శాఖలకు గుర్తించబడిన ప్రదేశములలో ఉదాహరణకు వేమన మందిరం నుండి సంపత్ వినాయక టెంపుల్ రోడ్, స్వర్ణ భారతి స్టేడియం వద్ద, రామాటాకీస్ నుండి సత్యం జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద గల అండర్ పాస్ వే, గొల్లలపాలెం నుండి జగదాంబ, హనుమంతవాక నుండి వెంకోజీపాలెం, మధురవాడ, గాజువాక, నాతయ్యపాలెం జంక్షన్‌లతో పాటు నగరంలోని అన్ని ముఖ్య కూడళ్లలో ప్రమాదాల నివారణ నిమిత్తం పోలీసులు తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకొంటూ, సంబంధిత శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యలు గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు. నిరంతరం పోలీసు కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తూ, రద్దీ ప్రదేశాలను గుర్తించి, సంబంధిత ట్రాఫిక్ పోలీసులను ఆదేశిస్తూ, త్వరితగతిన ట్రాఫిక్ క్రమ బద్ధీకరిస్తున్నారన్నారు. పండుగలు, ఉత్సవాలు, సభలు సమావేశాలు, ప్రముఖుల పర్యటనల సందర్భాలలో సాధారణ వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ అడ్వైజరీ ద్వారా ప్రత్యామ్నాయ మార్గాల మాపులు ముందస్తు ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలియజేస్తున్నారు. అంబులెన్సు వంటి ఎమర్జెన్సీ వాహనాలకు ఎటువంటి షరతులు లేకుండా గ్రీన్ చానెల్‌లో పంపిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సిబ్బంది (హోం గార్డ్ నుండి పై స్థాయి అధికారి వరకు) అందరూ బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్నారని ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా పేర్కొన్నారు. కావున ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో గానీ, రోడ్డు ప్రమాదాల నివారణలో గానీ ప్రజల నుండి సలహాలు, సూచనలను స్వీకరించి తగుచర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ట్రాఫిక్ సమస్యలు ఏమైనా ఉంటే పోలీసు వాట్సప్ 9493336633 ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు.

## దేశం పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు నివాళులు

మాడుగుల డిసెంబర్ 15 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండల టిడిపి కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాడు గుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు, పార్టీ పరిశీలకులు లోడగల కృష్ణ, ఇన్‌ఛార్జి పివిజి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, మండలంలోని పలు పంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవయవ వక్రతను సరిచేసిన అపోలో వైద్యులు

**నాలుగేళ్ల చిన్నారి మోకాలికి అరుదైన శస్త్ర చికిత్స**

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త




పుట్టుకతోనే అవయవ వక్రతతో జన్మించిన ఓ పాపకి తాము అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి సరిచేశామని అపోలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పట్టిపల్లి రవిచంద్ర అన్నారు. ఈ మేరకు గురువారం అపోలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన 4 సంవత్సరాల వయస్సుగల పాపకి పుట్టుకతోనే ఎడమ కాలు వక్రతతో వుండటం వల్ల నడవలేని స్థితిలో బాలికను తమ వద్దకు తీసుకు వచ్చారన్నారు. తాము చేసిన వైద్య పరీక్షల్లో పాప మోకాలు చిప్ప సరి అయిన స్థితిలో లేనట్లు గుర్తించామన్నారు. అర్థోపెడిక్ రంగంలో ఇటువంటి కేసు రావటం ఇదే మొదటిసారికాగా, కేసు క్లిష్టతను గుర్తించిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్ కలిసి పాపకు అతి క్లిష్టమైన ఈ సమస్యను తమ ఆసుపత్రిలోని నిపుణులైన వైద్య బృందం కూలంకుషంగా చిర్చించి, ప్రపంచలోనే అత్యంత అరుదుగా వచ్చే ఈ సమస్యను పరిష్కరించడం కోసం శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించామన్నారు. ఈ శస్త్ర చికిత్సలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ పి,ఆర్.కె. ప్రసాద్, తమ ఆసుపత్రికి చెందిన నిపుణులైన అనస్తీషియా వైద్యుల సహాకారంతో క్లిష్టమైన ఈ శస్త్ర చికిత్సను దిగ్విజయంగి నిర్వహించి సమస్యను పరిష్కారించామన్నారు.

## 17న విశాఖ ఉత్కర్ష్-22

జ్ఞానాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త

వాల్తేరు రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన విశాఖ ఉత్కర్ష్-22 పేరుతో స్పోర్ట్స్ -కల్చర్ ఫీస్ట్‌ను నిర్వహించనున్నట్టు రైల్వే డివిజనల్ మేనేజర్(డిఆర్ఎం) అనూప్ సత్‌పతి తెలిపారు. డిసెంబరు 17 శనివారం ఈ కార్యక్రమాన్ని సాగర్‌మాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోషియేషన్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఉమన్స్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వ హిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే తరపున పలు ఈవెంట్స్‌లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులను సాదించిన వారిని ఘనంగా సన్మానించనున్నట్టు సత్‌పతి తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫోక్ డాన్స్‌లు, ఇతర క్లాసికల్ నృత్యాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యమానికి పోర్టు ఛైర్మన్ కె. రామ మోహన్ రావు ముఖ్య అతిదిగా వ్యవహారించనున్నారు. గౌరవ అతిదిగా డిఆర్ఎం అనూప్ సత్‌పతి , ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఉమన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ప్రజిత సత్‌పతి తదితరులు ముఖ్య భూమిక పోషించనున్నట్టు డిఆర్ఎం తెలిపారు. దీనికి సంబందించిన పోస్టర్‌ను డిఆర్ఎం సత్‌పతి విడుదల చేశారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఎడిఆర్ఎం మనోజ్ కుమార్ షాహు, స్పోర్ట్స్ అదికారి ప్రవీణ్‌భటి, ప్రదాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## విశాఖ నుంచి కొల్లాం, టాటానగర్‌కు ప్రత్యేక కోచ్‌లతో రైళ్లు...

జ్ఞానాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త

విశాఖ-కొల్లాం, విశాఖ-టాటా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 18వ తేదీ నుంచి కొన్ని మార్పులతో నడుపనున్నట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. విశాఖ-కొల్లాం-విశాఖ (18567) ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 22వ తేదీ నుంచి ఎల్‌హెచ్‌బి కోచ్‌స్‌తో నడుపనున్నారు. అలాగే కొల్లాం-విశాఖ రైలు (18568) రైలు ఈ నెల 23వ తేదీన కొల్లాం నుంచి బయలుదేరనుంది. విశాఖ-టాటానగర్ (20816) ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18వ తేదీ నుంచి రైల్వే చేసిన మార్పులతో నడుపనున్నారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు 20815 నెంబర్‌తో టాటానగర్-విశాఖల మధ్య ఈ నెల 19వ తేదీ నుంచి నడుపనున్నారు. ఈ రైళ్ళకు 20 ఎల్‌హెచ్‌బి కోచెస్‌తో పాటు రెండు ఏసి-1, మూడోశ్రేణి ఏసి బోగీలు 6, స్లీపర్‌క్లాస్-7, జనరల్ బోగీలు 4లతో పాటు వికలాంగులు, మహిళా కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## భర్త ఆయువు తీసిన భార్య ..

**వరకట్న వేధింపులు, విడాకుల కేసుల విషయంలో గొడవలు -రాడ్‌తో భర్తను హతమార్చిన భార్య -పోలీసులు అదుపులో నిందితురాలు -పెందుర్తి, లక్ష్మిపురంలో ఘటన**

పెందుర్తి ప్రభాతవార్త



తాళికట్టిన భర్త ఆయువును తీసింది ఓ భార్య ... కోర్టు కేసుల విషయంలో భార్యభర్తలు మధ్య వివాదం నడుస్తుండగా ఈ ఘటన వెలుగుచూసింది. విశాఖలోని పెందుర్తి మండలం, లక్ష్మిపురం ప్రాంతంలో బుధవారం ఈ సంఘటన జరిగింది. పోలీసుల సమాచారం మేరకు పెందుర్తి మండలం ,దుర్గనగర్ ,లక్ష్మిపురం దారి ప్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన నాగేశ్వరరావు పై భార్య జగదీశ్వరి నివాసం ఉంటున్నారు. భర్త నాగేశ్వరారవు పై భార్య జగదీశ్వరి 498 కేసు పెటడ్డంతో పాటుగా కోర్టులో విడాకులకు కోరుతూ కేసు ఫైల్ చేసింది. దీంతో భార్యభర్తల మధ్య నడుస్తున్న కోర్టు కేసుల కారణంగా వివాదం నడుస్తుంది. ఈ విషయమై తరుచూ ఇద్దరూ గోడవలు పడుతూనే ఉన్నారు. తాజాగా మళ్ళీ ఇద్దరి మధ్య గోడవ తారాస్థాయికి చేరింది. ఈ మేరకు భార్య వద్దకు భర్త వెళ్లి కోర్టులో కేసుల వెనక్కి తీసుకోవాలని లేదంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తర్వాత అంతు చూస్తానని ఇనుప రాడ్ తీసుకోని భార్య మీదకు వెళ్లగా దీంతో భార్య కోపం కట్టలు తెంచుకుని ఆగ్రహంతో ఊగిపోతూ అదే రాడ్ తో భర్తతలపై కోట్టి హతమార్చింది. ఈ ఘటనతో భర్త నాగేశ్వరారవు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. వెస్ట్‌జోన్ ఏసిపి అన్నెపు నరసింహామూర్తి ఆదేశాలు మేరకు పెందుర్తి సిఐ గోలగాని.అప్పారావు కేసు నమోదు చేపి దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి


గొలుగొండ డిసెంబర్ 15,ప్రభాతవార్త



మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి జన మ్రదినం సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అధ్వర్యంలో నిర్వహించే రక్తదాన విభిరం గోడపత్రికను మండల నాయుకులు అవిష్కరించారు. మండల పరిషత్ సమావేశం మదిరంలో రక్తదాన శిభిరం విజయవతం చేయాలని జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 21 మఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భగా పెదబొడ్డేపల్లి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే రక్తదానంలో పాల్గోవాలని అన్నారు. అలాగే వైఎస్ఆర్ పార్టీ అవిర్భావం నుండి ముఖ్యమంత్రి పుట్టినరోజు ప్రతీఏడాది ఎమ్మెల్యే అధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తు వస్తున్నారన్నారు. రక్తదానం చేసి మరొక్కరికి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు లోచుల సుజాత,ఎఎసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,వైస్ఎంపిపి సుర్ల అదినారాయణ,సర్పంచ్‌ల ఫోర్ అధ్యక్షుడు లగుడు శ్రీనివాసరావు,సర్పంచ్‌లు కొసిపల్లి అప్పారావు,పందిరి సత్యంనాయుడు,సూపర్ సర్పంచ్‌లు జువ్వల దేముడు,జాగు రామకృష్ణ,పెదిరెడ్ల అప్పలనాయుడు,జక్కు అప్పలస్వామినాయుడు,మాజీ ఎంపిటీసి గండెం ఈశ్వరరావు,ఎంపిటీసి మామిడి కృష్ణ పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయితో హ్యాండ్‌బాల్ పోటీలకు చోద్యం విద్యార్థులఎంపిక

గొలుగొండ డిసెంబర్ 15,ప్రభాతవార్త




అండర్ 14 స్కూలు గేమ్స్ విబాగంలో చోద్యం హైస్కూలు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సింహచలం మహత్మగాంధీ జ్యోతిరావుపూలే పాళశాల నందు బుదవారం నిర్వహించిన జిల్లా స్థాయి స్కూలు గేమ్స్‌లో హ్యాండ్‌బాల్ పోటీలల్లో ముగ్గురు విధ్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఏంపిక అయినట్లు హైస్కూలు ప్రాధాన ఉపాధ్యాయురాలు జి రత్నాజీ తెలిపారు. అండర్ 14కు రాష్ట్ర స్థాయిలో అండేందకు సిహెచ్ ధనలక్ష్మి,పి మౌనిక,వై రేవతి ఏంపిక చేసారని అన్నారు. ఈ సందర్భంగా హైస్కూ ప్రాధాన ఉపాధ్యాయులుతో పాటు పిఇటీలు నర్సింగరావు,నూకరాజు,ఉపాధ్యయులు,తల్లిదండ్రులు విధ్యార్థులను అభినందనలు తెలియజేసారు. అలాగే ముగ్గురు విధ్యార్థులు అనతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలల్లో పాల్గోంటారని హెచ్ఎం రత్నాజీ తెలిపారు. అభినందించారు.

## ప్రతీ సమస్యను సామరస్యంగా పరిష్కరించడమే గడపగడపకు కార్యక్రమం ముఖ్యఉద్దేశం...

7వపేజీ తరువాయి

ఏర్పాటు చేశామని తెలిపారు. పింద్రంగి రరెవెన్యూ పంచాయితీలో ఉన్న దీక్షితులు వపాలెం గ్రామం ఆ గ్రామస్థుల కోరిక మేరకు దీక్షితుల అగ్రహారం రెవెన్యూ గ్రామంలో చేర్చలాని గ్రామస్తులు మంత్రి కి విజ్ఞాపన చేశారు. ప్రజలు కోరిక మేరకు గ్రామ పంచాయితీ నుండి దీక్షిత అగ్రమారం పంచాయితీలోకి చేర్చడానికి మంత్రి ఆమోదం తెలపడం జరిగింది.

## ఏపీ ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని ఏ సర్వే చెప్పింది.. బాబు

7వపేజీ తరువాయి

ఏ పాలకపక్షమైనా అత్యంత అనుకూల రాజకీయ సామాజిక ,ఆర్థిక వాతాకరణం సృష్టించుకుని షెడ్యూలు ప్రకారం ఎన్నికలకు వెళుతుంది. అంతేగాని ప్రతిపక్ష నేత పగలనకాని రాత్రినికాని పలకరిస్తున్నారు కదా అని అసెంబ్లీని రద్దుచేయించి మధ్యంత ఎన్నికలు జరిపించదు ఈమాత్రం పొలిటికల్ కామన్ సెన్స్ తెలుగుప్రజానీకానికి ఉంది ఈ లెక్కన టీడీపీ అధినేతకు ఈ ఎన్నికల కలవరింతలు ఎందుకో అదీగాక, గత మూడున్నరేళ్లుగా జనాదరణ, ర్పజా సంక్షేమం అభ్యుదయం పెంచుకుంటూ పోతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్యంత ఎన్నికలు జనం ముందుకు ఎందుకు తెస్తుంది ముందస్తు మధ్యంతర ఎన్నికలు వచ్చిపడుతున్నాయ్, తమ్ముళ్లూ, అని హెచ్చరిస్తే తప్ప తన పార్టీ నాయకులు శ్రేణులు ముందుకు కదలని స్థితిలో సాగిలబడి ఉన్నట్టు చంద్రబాబు గుర్తించినట్టున్నారు. అందుకే ఈ ఎన్నికల సంధీ ప్రేలాపనలు- అని పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో వచ్చేవి తన చివరి అసెంబ్లీ ఎన్నికలని గుర్తించిన మాజీ హైటెక్ సీఎం వాటి రాక కోసం మరి తొందరపడితే ప్రయోజనం ఉండదు. ఆయన తన కార్యకర్తలను, చోటామోటా నేతలను ముద్దు నిద్ర నుంచి మేల్కొలిపి, తన కాలూ చేయి కూడదీసుకునే పనిలో ఇకనైనా పడితే మంచిది అంతేకాని వస్తున్నాయ్ వస్తున్నాయ్, వస్తున్నాయ్ జగన్నాథ రథచక్రాలు వస్తున్నాయ్ అంటూ గావుకేకలు పెడితే ఎవరికీ లాభం ఉండదు ప్రగతి,సంక్షేమం , సుస్థిరత,శాంతి అనే నాలుగు చక్రాలపై ముందుకు సాగుతున్న ఏపీ పాలకపక్షంతో నేరుగా తలపడలేక చంద్రన్నయ్య తన కలలు కార్యక్షేత్రం అమరావతిలో ఇలా అప్పుడప్పుడూ రాజకీయ జోస్యాలు బెబుతుంటారు అని ఎంపీ వి.విజయసాయిరెడ్డి అన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

గొలుగొండ డిసెంబర్ 15,ప్రభాతవార్త



ప్రవస్ యెజన కార్యక్రమంలో కేంద్ర పథకాలను ప్రజలకు వివరించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బిజేపి రాష్ట్ర నాయుకులు గాదే శ్రీనివాస రావు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మిడి గణేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుదని అందరికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సుబ్బలక్ష్మీ మాట్లాడుతూ భూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ భలోపేతంకు కృషిచేయాలని అన్నారు. ప్రదాని నరేంద్రమెధీ అమలు చేస్తున్న అన్నో కార్యక్రమాలు ప్రతీ పల్లెకి చేరాలన్నారు. అలాగే గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలని కేంద్రం రాష్ట్రానికి అందిస్తున్న సహకారం,ప్రాజెక్టులు,సంక్షేమ పథకాలు అదిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సోంత పదకాలుగా అమలు చేస్తుదని తెలిపారు. అలాగే కేంద్రం యెక్క ప్రాముఖ్యత ప్రజలకు తెలియజేయాల్సిన భాద్యత ప్రతీ కార్యకర్తపై ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విదానలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలన్నారు.ఈకార్యక్రమంలో బిజేపి నాయుకులు ఎక్సు సర్వీస్‌మెన్ జిల్లా కో-కన్వినర్ పండా శ్రీనివాసరావు,యువమెర్చు జిల్లా ఉపాధ్యక్షులు నందమూరి అప్పలపాత్రుడు,మండల నాయుకులు కనకరాజు,గిరిబాబు,మజ్జి రామకృష్ణ,తదితరులు పాల్గోన్నారు.

## మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

గొలుగొండ డిసెంబర్ 15,ప్రహాతవార్త

మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్సన చీడిగుమ్మల హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ఎంపిపి గజ్జలపు మణికుమారి, జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన వివిద అకృతులను తిలకించారు. అలగే మండలంలో ఉన్న ఏడు హైస్కూళ్ళు నుండి విద్యార్థులు తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్సనలో ఉంచారు. గుండుపాల హైస్కూలు విద్యార్దులు ఈకో బ్రిక్సు,భాడీ పార్ట్సు కోత్తమల్లంపేట సాప్టువేర్ పార్ట్సు,జోగంపేట విద్యార్థులు మంకీగన్‌తో పాటు మరికోన్ని పాఠశాలు విజేతలుగా నిలిచారు. వీరికి జెడ్పిటీసి గిరిబాబు,ఎంపిపి మణికుమారి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంనకు జడ్జిలుగా నర్సీపట్నం జనియర్ కళాశాల అధ్యాపకులు లక్ష్మి,ఇందిరా ప్రియదర్సిని వ్యవహ రించారు. మండల నోడల్ ప్రదాన ఉపాధ్యాయులు కోత్తఏల్లవరం ఎవిఎన్ఎస్ మూర్తి,చీడిగుమ్మల ప్రదాన ఉపాధ్యయులు జివిఎస్ నాగేంద్ర పర్యవేక్షనలో విజా ్ఞన ప్రదర్సన కోనసాగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## భాషావాలంటీర్లకు నిధులను మంజూరు చేయాలి

**పార్లమెంటులో ప్రస్తావించిన అరకుఎంపి గొడ్డేటిమాధవి**

కొయ్యూరు, డిసెంబర్15, ప్రభాతవార్త

భాషావాలంటీర్ల కొరకు నిధులను మంజూరుచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అరకుఎంపి గొడ్డేటి మాధవి అభిప్రాయపడ్డారు. గురువారం జరిగిన పార్లమెంటు సమావేశంలో ఆమె ఈ విషయాన్ని ప్రస్తా వించి నట్టు ఎంపి కార్యాలయ వర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. పార్ల మెంటులో ఎంపిమాట్లాడుతూ- అరకు పార్లమె ంటుపరిధి వివిధభాషలు, విభిన్న సంస్కృతులతో నిలయమై ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధిని ప్రోత్స హించ డానికి సమగ్రశిక్షాప్రాజెక్టు అప్రూవల్‌బోర్డు గిరిజనప్రాంతాల్లో 36,811 మంది విద్యార్థులకు మద్దతుగా మాతృ భాషా ఆధారితవిద్యకోసం రూ.3.686కోట్లను ఆమోదించిందన్నారు. గిరిజనవిద్యార్థుల అభ్యాసాన్ని మెరుగు పర్చడానికి ఈ నిధులను వినియోగిస్తారన్నారు.అంతేగాక గిరిజనుల పుస్తకాల అనువాదపనులు, టిఎల్ఎం, ఉపాధ్యాయుల సామర్థ్యం పెంపుదల మొదలగువాటికి ఈ నిధులను వినియోగిస్తారని తెలిపారు. అల్లూరి సీతా రామరాజుజిల్లాకు ప్రతిసంవత్సరం భాషావిద్యావాలంటీర్లకు రూ.4కోట్లు అవసరమవుతాయన్నారు. అల్లూరి జిల్లాలో 721మంది వాలంటీర్లు ఉన్నారన్నారు. గిరిజనవిద్యార్థుల అభివృద్ధి తగినన్ని నిధులు కేటాయించాల్సి న ఆవశ్యకతుందన్నారు. వాలంటీర్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె పార్లమెంటుసాక్షిగా ప్రస్తావించారు.

## ఘనంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ వర్ధంతి

గాజువాక, డిసెంబర్15, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి పార్టీ కార్యాలయం లో సర్దార్ వల్లభాయి పటేల్ వర్ధంతి కార్యక్రమం నియో జకవర్గం కో-ఆర్డినేటర్ నరసింగరావు అధ్యక్షతన జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నరసింగరావు మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు ఆధునిక భారత ఐక్యత మూర్తి హైదరాబాద్ సంస్థాన విమోచకుడు సర్దార్ వల్భఆయిపటేల్ అని ఆయన భారత దేశ తొలి ఉపప్రధానిగా పనిచేసారని అన్నారు. నాయకులు గూటూరు శంకర్ం ావు, రోహిని, భువనేశ్వరి, కట్టా పద్మ, ప్లీడర్ ఈశ్వరరావు, వెంకటరావు, రామస్వామి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు ఘననివాళులు

గాజువాక, డిసెంబర్15, ప్రభాతవార్త



బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద వైసీపీ రాష్ట్ర ఎస్సీ ఎల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వ ర్యంలో స్వర్గీయ కీ.శే పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి తొలుత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ఈ రాష్ట్రం సాధించడం కొరకు ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి మద్రాస్ రాష్ట్రం కలిసి ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేయడానికి అనేక ఉద్యమాలు చేసి ప్రాణాన్ని కూడా లెక్క చేయకుండా రాష్ట్రం సాధించడం కొరకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సాధించారన్నారు. నాయకులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, మంత్రి శంకర్‌నారాయణ, చిత్రాడ వెంకటరమణ, పిట్టారెడ్డి, తోకాడ అప్పారావు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గేదెల మధుసూదన్‌రెడ్డి, బొడ్డ గోవింద్, కాకినాడ పెంటా రావు, శశిభూషణ్, కనితి వెంకటరావు, శివ, పలమేలమనోజ్, ఆడారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకూ పార్టీ నిర్వీర్యం అయిపోతోందని మా చంద్ర అన్నయ్యే తేల్చేశాడు

7వపేజీ తరువాయి

చివరి ఎన్నికలు, తమ్ముళ్ళూ సర్దుకోండిక. నీకు పార్లమెంట్లో పనుందా రొచ్చుబండా పెట్టలేకపోతున్నావా పార్లమెంట్లో నీకు ఓనామాలైనా వచ్చా రాజు ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిధిలోనే అప్పులు చేస్తుందిరా ఆలోచించు కనీసం బుర్రకేమైనా ఎక్కుతుందేమో. రొచ్చబండలో ఎన్నాళ్ళు చదువుతావురా ఆ పచ్చ కాగితాలు అరికాళ్ళు మోకాళ్లకు కాస్త మసాజ్‌చేయించుకో..బ్రెయిన్ కొద్దిగైనా పనిచేస్తుంది. అరికాళ్ళు నేలమీద మోపి ఆరకిలోమీటర్ నడవలేనోడివి నీకుందుకురా రాజు..అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.35 నియోజవర్గాల ఇన్‌చార్జిలనే పెట్టలేకపోయావని, మళ్లీ అధికారం అంటూ తెలుగు తమ్ముళ్ల జీవితాలతో ఆటలాడుకోవడం ఎందుకంటే చంద్రబాబునాయుడిని ట్విటర్ వేదికగా విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇది నీకు న్యాయం కాదని రాష్ట్ర రాజకీయ యవనికపై 2024 తర్వాత టీడీపీ కనిపించదనే భయంతో పొత్తుల కోసం పొర్లు దండాలు పెడుతున్నామని పోటీ చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా దొరక్క ముందస్తంటూ మభ్య పెడుతున్నావని ఇంకో ఏడాది పార్టీని బతికించుకోవడానికే ఈ తంటాలు పడుతున్నావు చంద్రం అన్నయ్యా అంటూ ఆయన అన్నారు.

## అనాధల ఆదర్శమూర్తి మారెళ్ల సత్యనారాయణ

7వపేజీ తరువాయి

నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ సమాజం ఉన్నంతకాలం వారి పేరుమీద చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. శరణాలయలేని రోజుల్లో ప్రేమ సమాజం విశాఖపట్నంలో స్థాపించి ఎందరికో దిక్కుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ, కోశాధికారి మట్టపల్లి హనుమంతరావు, డా.పి.విశ్వేశ్వరరావు, ఏ.నాగేశ్వరరావు, మోహనరావు, మారెడ్ల సత్యనారాయణ, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో వ్యూహాత్మకంగా ట్రాఫిక్ నియంత్రణ

7వపేజీ తరువాయి

ధీమాగా వైసీపీ నేతలు చెప్పుతున్నారని ధీమాగా వైసీపీ నేతలు చెపుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు కూడా సరైన సమయానికి ఇవ్వలేని పరిస్థితిలో వుందన్నారు. ఋషికొండను పూర్తి గా ధ్వంసం చేసిన అరాచక ప్రభుత్వం అని మండిపడ్డారు. స్వీట్ గా మాట్లాడి కేంద్రం నుంచి అప్పులు తేవడంలో ఆర్థిక శాఖ మంత్రి దిట్ట అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని హితవు పలికారు. జగన్ అన్న కాలనీలు ఒక మాయ అని రూ.35వేలు కడితే ఇస్తాం అంటున్నారని నిజంగా ఇస్తారా అని అంటూ ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలు గోలపెడుతున్నారని ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారని తెలిపారు. వారాహి కలర్ వల్ల అపోహ పడి అడ్డుకోవడం విడ్డూరమని చెప్పారు. వారాహిని ఎవరూ ఆపలేరని తెలిపారు. ప్రతిపక్ష భావాలను ఓట్ల రూపాల్లో పవన్ కళ్యాణ్ చూస్తున్నారని తెలిపారు. గడపగడపకు మంత్రి రోజాకు బాగానే ప్రజలు స్వాగతం పలుకుతున్నారని వారంతా ఓట్లు వేస్తారా అని అడిగారు. వైసీపీ అరాచక విధానాలను తప్పు పడతామని, 2024ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు బయటకు పంపిస్తారని జోష్యం చెప్పారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు

అనకాపల్లి, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమాలు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం జంక్షన్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి గురువారం ఉదయం మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశ రాజకీయ పటంలో మార్పులు జరగడానికి భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి కారణం పొట్టి శ్రీరాములు బలిదానమేనని వారి ఆశయాలనను ఆకాంక్షలను వల్లే వేయడం వరకే పరిమితమైన కాలంలో వాటిని అక్షరాల ఆచరించిన చూపిన ఆదర్శప్రాయుడని సమాజం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన అసమాన ఆసాధారణ త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని పొట్టి శ్రీరాములు త్యాగఫలంతోనే ఏపీ రాష్ట్రం ఏర్పడిందని అటువంటి మహానాయుడు దేశానికి ఆదర్శ అని అన్నారు.శ్రీరాములు వంటి కార్యదీక్ష పరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలో స్వాతంత్రం సాధించవచ్చునన్నారు. నాడు గాంధీజీ ఈ మాటలు పొట్టి శ్రీరాములు లోని కర్తవ్యపరాయనతకు కార్యదక్షతకు దృఢ సంకల్పానికి నిదర్శనం భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం 58రోజులు ఏకధాటిగా నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు నాటి పాలుకుల నిర్లక్ష్య ధోరణికి ప్రతీకగా నిలిచి ఆతా ్మర్పణం గావించారన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు భగీరధులని నిరాడంబరతకు నిలువెత్తు ప్రతీకాని జగదీష్ అన్నారు. సూరె సతీస్, బొడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్, మల్ల గణేష్, దూలం ప్రసాద్, దాడి వీర తపాల్గొన్నారు.

# ఏ సమస్యలు చెత్తబుట్టలో వెయ్యలేదు

**– డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర**



**సాలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసం జగన్మోహన్ రెడ్డి చేశారని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో పరిష్కరించే దిశగా వెళ్తుంటే టిడిపి అండ్ కో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అంటూ విష ప్రచారం చే స్తున్నారని డిప్యూటీ సీఎం పీడిక. రాజన్న దొర ప్రతిపక్ష టిడిపి పై మండిపడ్డారు. గురువారం ఉదయం స్థానిక 13 వ వార్డు కౌన్సిలర్ హరి.అప్పలకొండ ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించగా ఉప ముఖ్య మంత్రి పాల్గొన్నారు. అనంతరం టీబ్రేక్‌లో మీడియాతో మాట్లాడుతు ప్రజల యొక్క సమస్యలు అన్ని తెలుసుకుని రాసుకుంటున్నామని అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి వివరిస్తున్నామని అంతేకానీ గడపగడ పకు సమస్యలను చెత్తబుట్టలో వేయలేదన్నా రు. వృద్ధాప్య పింఛన్ వచ్చే జనవరి నుండి 250 పెంచ డం జరుగుతుందని అలాగే అనేక సంక్షేమ అభివృద్ధి కా ర్యక్రమాలు సీఎం రాష్ట్ర ప్రజలందరికీ కులమత బేధాలు లేకుండా అందిస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, కమిషనర్ శంకర రావు వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జర్జాపు సూరిబాబు, రాపాక మాధవరావు, వెంకటరమణ, పప్పల లక్ష్మణ, హరిబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం జగన్ పుట్టినరోజున రక్తదాన శిబిరం :**

స్థానిక శివాలయం రోడ్ కోదండరామ ధర్మశాల కళ్యాణ మండపంలో ఉచిత రక్తదాన శిబిరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామని అందరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయండి అని డిప్యూటీ సీఎం రాజన్నదొర ఈ సందర్భంగా తెలియజేశారు.

# రూ.10 లక్షలతో రహదారి పనులు



**కురుపాం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** కురుపాం మండలం లక్కిడిగూడ నుండి తోలుమ్‌గూడకు జరుగుతున్న పనులను కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నిమ్మల వెంకటరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ముదున్నారేళ్లుగా నియోజకవర్గ లో మారుమూల ప్రతి గిరిజన గ్రామానికి రహదారి నిర్మాణలను చేపట్టారని అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు ఉండాలనేది ఎమ్మెల్యే కల అని, ఆ కళనే వైస్సార్ ప్రభుత్వం లో నెర వేరుతుందన్నారు. లిక్కిడి గూడ నుండి తోలుమ్ గూడవరకు నూతనంగా గ్రావిల్, మెటల్ రోడ్డు నిర్మాణం10లక్షల తో ఒక కిలోమీటర్ వరకు నిర్మాణం పనులు జరుగుతున్నాయి అని అన్నారు.ఆయనతోపాటు మాజీ సర్పంచ్‌లు కె.అర్జున్, కె.అప్పలస్వామి, కె.మధు వైసీపీ నాయకులు పి.చిన్నారావు, ఏ.అలిమ్ తదితరాలు పాల్గొన్నారు.

# రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు

**– ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు**



**శృంగవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** రైతులు కోసమే రైతు బరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాస రావు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లకవరపుకోట మండలం జమ్మాదేవిపేటలోని రైతు బరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎమ్మెల్యే కడుబండి ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నుంచి ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని,మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవలసిన పనిలేదన్నారు. ముఖ్యంగా రైతులు దళారుల చేతిలో మోస పోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతు బరోసా కేంద్రాలును ఏర్పాటు చేసి రైతన్నకు మేలు చేశారన్నారు.రైతు సంక్షేమమే ముఖ్య మంత్రి జగన్ ఆశయమని రైతు శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ గేదల శ్రీనువాసరావు, వైస్ఎంపిపి ఆవాలు శ్యామల, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు,సర్పంచ్ బెహర వరహాలుబాబు, ఎఎంసి డైరెక్టర్ ఎర్ర శ్రీనువాసరావు, పలువురు వైసిపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక!



**గజపతినగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో అండర్ 17 స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సత్యనారాయణ గురువారం తెలిపారు. జిల్లా కేంద్రమైన విజయనగరంలో రాజీవ్ క్రీడా మైదానంలో బుధవారం జిల్లా జట్టు ఎంపిక చేపట్టినట్లు చెప్పారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా లో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 పోటీల లో జిల్లా జట్టుకు ఎంపికైన గెద్ద చరణ్ తేజ, దేవర వంశి ,గెద్ద గాయత్రి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.యశోద ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

**బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల**

# ప్రతిపాదనలు విరమించుకోవాలి

**– గిరిజన సంఘం డిమాండ్**




**పాచిపెంట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** బోయ వాల్మీక కులాలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాల చేర్చే ప్రతిపాదనలు విరమించుకోవాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. మండలంలో గురువారం మెట్టవలస కోడుమూరు గ్రామాల్లో గిరిజన సంఘం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం అధ్యక్షులు సూకూరు అప్పలస్వామి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇదే ఆలోచన తెస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేసామని ఆయన అన్నారు గిరిజన సంప్రదాయాలకు తెలియకుండా ఉన్నటువంటి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తారని ఇదే జరిగితే ఆదివాసీలంతా తీవ్రంగా నష్టపోయి విద్య వైద్యానికి దూరమై ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా నేటికీ గిరిజన బతుకులు మారలేదని రహదారి సౌకర్యం కల్పించే పరిస్థితిలో లేరని ఎన్నో గ్రామాలు డోలీలతోనే వైద్యం కోసం గిరిజనుల ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని గిరిజనులమనోభావాలు దెబ్బ తినకుండా ఆలోచించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు మారకపోతే గిరిజనులంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతారని అన్నారు. ఓట్ల కోసం ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తూ బోయ వాల్మీకులను ఎస్టీల్లో పెడితే సహించేది లేదని ఇప్పటికైనా గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర కళ్యాణ్ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 17న సెంచూరియన్ స్నాతకోత్సవానికి గవర్నర్ రాక

**– వైస్ చాన్స్‌లర్ జిఎస్ఎన్ రాజు వెల్లడి**

**– ఉత్తమ విద్యార్థులకు పతకాలు అందజేయనున్న గవర్నర్**



**నెల్లిమర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఈ నె 17న జరుగనున్న ద్వితీయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ రానున్నట్లు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు వెల్లడించారు. ఆ విశ్వవిద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజు మాట్లాడారు. ఈ నెల 17వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, పారా మెడికల్ సైన్సెస్‌కు సంబంధించి వివిధ బ్రాంచిలలో టాపర్లకు గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేయనున్నారని అన్నారు. అలాగే ప్రొఫెసర్ శాంతమ్మ ప్రోత్సాహంతో ఒక పేద విద్యార్థికి పది వేల రూపాయిల నగదు బహుమతిని అందజేయనున్నట్లు వెల్లడించారు. గౌరవ అతిధిగా కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి ఎం.సేవల నాయక్ పాల్గొంటారని అన్నారు. ఆ రోజు కార్యక్రమానికి ఛాన్సలర్ పద్మశ్రీ డాక్టర్ దేవి ప్రసన్న పట్నాయిక్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా దేశంలోనే నైపుణ్యం గల విశ్వవిద్యాలయంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎం.బి.ఎ కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. అలాగే వచ్చే ఏడాది నుంచి ద్వంద్వ డిగ్రీలు (డ్యుయెల్) అందజేస్తున్నామని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి వెస్టర్న్ సిడ్నీ యూనివర్శిటీతోనూ, న్యూజిలాండ్ యూనివర్శిటీతోనూ చర్చలు జరిపినట్లు చెప్పారు. ఇక్కడ విద్యార్థులకు ల్యాబ్ సదుపాయం, ఇంటర్న్‌షిప్ శిక్షణ, యంత్రాల తయారీ చేసే విధానంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. అందువల్లనే ఇక్కడ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు. ఇదిలా ఉండగా విద్యార్థులు ఇన్‌స్టా మనీ యాప్ రూపొందించారని, దీంతో పాటు విద్యార్థులు విమానం డిజైన్ తయారు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణా రావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డీన్ డాక్టర్ కృష్ణమూర్తి,డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ సన్నీడియోల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న చంద్రబాబు రాక!



**రామభద్రపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం టిడిపి మండల సమావేశం రాష్ట్ర సభ్యుడు చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిపి కరణం విజయబాస్కరరావు అద్యక్షతన జరిగింది. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు 23వ తేదీన బొబ్బిలి వస్తున్న కారణంగా మనమందరం ప్రణాళిక బద్ధంగా సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు చెప్పాలి. ఈ ప్రభుత్వం ప్రజలను రోఇంచుటలేదని భక్తిస్తోందన్నారు. మానవ మనుగడకు అతి దుర్ధిరమైన రోజులని వారన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు, మడక తిరుపతిరావు, శంకరరావు, చినమ్మతల్లి, మాస్టారు ప్రెసిడెంట్ రవ్వా ఈశ్వరరావు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు



**గరివిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** అమరజీవి ధన్యజీవి పొట్టి శ్రీరాములని వక్తలు కొనియాడారు. భాషా సంయుక్త రాష్ట్రాలు ఆవిర్భావానికి మూలపురుషుడు, త్యాగధనుడు తెలుగు ప్రజలు ఆరాధ్యుడు అమరజీవి అని వక్తలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు గురువారం గరివిడిలో ఘనంగా జరిగాయి. గరివిడి రైల్వే వంతెన దిగువన ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా గరివిడి ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరాజు, దుర్గా జగన్నాథరావు, కొండపాలెం-3 ప్రాదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు, ఆర్యవైశ్యసంఘ ప్రతినిదులు అమరా వాసుదేవరావు, పూసర్ల సూర్యారావు, తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్రకోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి, తెలుగు ప్రజల ఆరాద్యదైవం అమరజీవి అని వక్తలు శ్రీరాముల త్యాగాన్ని కీర్తించారు. వాసవి ఆలయం వద్ద శ్రీరాముల విగ్రహానికి వెంకటరజు, గుప్తా తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# విద్యుత్తులైన్‌ల పరిధిలో చెట్లు కొమ్మలు తొలగింపు



**గరుగుబిల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగూరు విద్యుత్తు సమస్య పరిధిలో విద్యుత్తు లైనులకు ఆనుకొని ఉన్న చెట్లు కొమ్మలను గురువారం తొలగించేందుకు అధికారులు తగుచర్యలు చేపట్టారు. ఈ మేరకు ఈ విద్యుత్తు లైన్ల పరిధిలో చెట్లు కొమ్మలు తొలగించడంతో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తును నిలుపుదల చేశామని మండల విద్యుత్‌శాఖ జూనియర్ ఇంజనీర్ బొంతాడ శంకరరావు, ఏ.ఎల్.ఎం.సాసుబిల్లి ఆది అప్పలనాయుడులుతెలిపారు. విద్యుత్తు లైన్లపరిధిలో చెట్లు కొమ్మలను తొలగించనియెడల గాలులు వీచే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున కొమ్మలను తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరాచేసేవిద్యుత్తు లైన్ల పరిధిలో ఉన్నచెట్లు కొమ్మలను తొలగించడం జరిగిందని జేఈ శంకరరావు ఏ.ఎల్.ఎం అప్పలనాయుడులు తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోవద్దు : మాజీ ఎంపీపీ



**డెంకాడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** డెంకాడ మండలంలో బంగారు రాజుపేట గ్రామంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ అనే ప్రచార కార్యక్రమం డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పతివాడ అప్పలనాయుడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోడ కూలి గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



**గంట్యాడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని కొండ తామరపల్లి గ్రామంలో చర్చి గోడ కూలిన ఘటనలో గాయాల పాలైన పత్రి నారాయణరావును జనసేన నాయకులు పిట్ట బాలు గురువారం పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు సారాధి అప్పలరాజు, లక్కీ డాం సర్పంచ్ వాసిరెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 16 డిసెంబర్ 2022

# హోరాహోరీగా జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**విజయనగరం (ప్రభాత వార్త) :** జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగుతుంది. విజయనగరం గడ్డపై ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న క్రికెట్ పోటీలకు పోటీలో పాల్గొన్న టీములతో పాటు వీక్షించడానికి వచ్చిన క్రీడాకారులు అతిథులు అవునాపు విక్రమ్, భావన దంపతులకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నారు. వీధుల్లో క్రికెట్ ఆడుతున్న ఓ సాధారణ క్రీడాకారులను ఓ మంచి వేదికకు వచ్చి ప్రతిభ కనబరిచే ఓ మంచి అవకాశాన్ని కల్పించిన విక్రమ్ దంపతులు జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాన్ని తమకు అందిస్తున్నారని క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు. ప్రతి మ్యాచ్‌లోను దగ్గరుండి క్రీడాకారులకు కావలసిన సకల సౌకర్యాలను కల్పించిన జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ చైర్మన్ అవనాపు విక్రమ్ మేనేజ్‌మెంట్ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవునాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వర్యంలో విజయనగరం కేంద్రంలో గల అయోధ్య మైదానంలో నిర్వహిస్తున్న జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ రెండో దశకు చేరుకుంది. రెండో రౌండ్‌లో గురువారం ఆరు మ్యాచులు మొదట రౌండ్‌లో గెలిచిన 12 జట్లు మధ్య నిర్వహించారు. ఈ పోటీల్లో డెవిల్ హంటర్స్, దత్తి అజయ్ లెవెన్స్, పూల్‌బాగ్ పైరేట్స్ పవర్ తండర్స్, జగనన్న లెవెన్స్, అంబేద్కర్ లెవెన్స్ విజయం సాధించి మూడో రౌండ్ పోటీలకు అర్హత సాధించాయి.

# కొలిక్కిరాని ముషిడిపల్లి ప్రధానపైపులైను మరమ్మతులు

**– మరో రెండురోజులు మంచినీటి సరఫరా బంద్**

**– మంచినీటికోసం నగరప్రజలు దాహం కేకలు**

**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** ముషిడిపల్లి పంపింగ్‌స్టేషన్ నుంచి విజయనగరం వరకు ఉన్న ప్రధాన పైపులైను లీకులు అరికట్టేందుకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు గత నాలుగు రోజుల నుంచి చేపడుతున్న మరమ్మతు పనులు ఒక కొలిక్కి రాలేదు. దీంతో మరోరెండురోజులు కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు పరిధిలో మంచినీటి సరఫరాకు అంతరాయడం ఏర్పడుతుంది. మూడురోజుల కిందట చేపట్టిన పైపులైనులీకు మరమ్మతులు పూర్తిస్థాయిలో జరగనందున మరో రెండురోజులు మరమ్మతు పనులు చేయాల్సి ఉన్నందున మంచినీటి సరఫరా జరిగే పరిస్థితి కనిపించడం లేదు. ముషిడిపల్లి పంపింగ్‌స్టేషన్ నుంచి మంచినీటి సరఫరా జరిగే ప్రధాన పైపులైనుకు తరుచూ మరమ్మతులు జరగడం వల్ల మంచినీటి సరఫరాకు అనేక అవంతరాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా పైపులైను లీకు వల్ల మంచినీరు బురదమయం కావడంతో పాటు రంగు కూడా మారడంతో కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు పరిధిలో ప్రజలు ఈ నీటిని వినియోగించుకోలేక అనేక ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. చాలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ పైపులైను ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురవడంతో మంచినీరు వృధాగా పోతోంది. నగరంలో మంచినీటి సరఫరాపై నగరపాలక సంస్థ పాలకవర్గసభ్యులు అధికారులపై గళమెత్తిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ముషిడిపల్లి పంపింగ్‌స్టేషన్‌లో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో పాలకవర్గసభ్యులు రెండు నెలల క్రితం సందర్శించిన సంగతి కూడా పాఠకులకు విదితమే. అయితే పంపింగ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే ప్రధాన పైపులైను తరుచూ దెబ్బతినడం వల్ల కొత్తపైపులైను ఏర్పాటు చేసేందుకు సుమారు 51 కోట్ల రూపాయలు అవసరమవుతాయని ఇంజనీరింగ్ అధికారులు నివేదించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని అప్పట్లో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. ఏదిఏమైనప్పటికీ ఈ పైపులైనును మార్చకపోతే భవిష్యత్‌లో మంచినీటికి మరిన్ని ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు పైపులైను లీకు అవడం, ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేపట్టడం తాత్కాలిక ఉపశమనమే అవుతుంది. ఈ నెల 12వతేదీన పైపులైనుకు చేపట్టిన మరమ్మతు పనులు ఒక కొలిక్కి రాకపోవడంతో ఈ నెల 17వ తేదీవరకు మరమ్మతులు జరుగుతాయని నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీనివాసరావు తెలిపారు. కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ముషిడిపల్లి పంపింగ్‌స్టేషన్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులను రెండురోజుల క్రితం పరిశీలించి గురువారం నుంచి మంచినీటి సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. అయితే మరమ్మతుపనులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో మరో రెండురోజులు మంచినీటి సరఫరాకు విఘాతం ఏర్పడుతుంది. 37,38,39,40,41,46,47 వార్డులతో పాటు వుడా కాలనీలోని ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3, ఫేజ్-4ల్లో కూడా మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసరావు చెప్పారు.

# పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం



**బొబ్బిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** అఖిల భారత పెన్షర్ల దినోత్సవ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం స్థానిక వెలమ కల్యాణ మండపంలో శనివారం ఉదయం పది గంటల నుంచి ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో జరుగుతున్నదని రాష్ట్ర సహాధ్యక్షులు రౌతు రామూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బేబినాయన, మున్సిపల్ చైర్మన్ మురళి, ఆర్డీఒ శేషశైలజ, డిసిఒ గణేష్, హాజరుకానున్నారని తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చయాలని ఆయన తెలియజేశారు.

# మధ్యాహ్నభోజన పథకం తీరును పరిశీలించిన మేయర్



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** నగరంలోని కస్పాహైస్కూల్‌లో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజనం అమలు తీరును నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి పరిశీలించారు. పౌష్టికాహారం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మధ్యాహ్నభోజన పథకంలో మార్పులు తీసుకు వచ్చి సంపూర్ణ పౌష్టికాహారం అందించేందుకు చర్యలు చేపట్టారని చెప్పారు. రుచికరమైన ఆహారంతో పాటు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, విద్యాకమిటీ సభ్యురాలు బాలిపద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

### – టిడిపి మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనలో అరాచకం పెరిగిపోయిందని పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ విమర్శించారు. మండలంలోని సతివాడ గ్రామంలో గురువారం టిడిపి ఆద్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి కార్యక్రమానికి ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజాస్వామ్యం రాజ్యమేలుతోందని అన్నారు. మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. ప్రజలు మేల్కోవాలని ఆయన సూచించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలు, ఆర్‌టిసి చార్జీలు దారుణంగా పెరిగిపోయాయని అన్నారు. ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులు విలవిల్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని వీధుల్లో తిరిగి ప్రభుత్వ పాలనా విధానంపై ప్రతి ఒక్కరి నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, భోగాపురం సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, సారిపల్లి బాబూరావు, సతివాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, రెల్లి వెంకటేష్, చింతపల్లి రమణ, కెల్ల రమణ, రెడ్డి సత్యం, కనిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు : నగర మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. 37వ డివిజన్ బి.సి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటింటికి అందుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ప్రజారంజకపాలన చేస్తూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ఎన్నుకునేందుకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో ఏదోక పథకం అందడం వలన ప్రజల్లో ఆనందం కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, కార్పొరేషన్ కడియాల రామకృష్ణ పాల్గొన్నారు.

## రోప్ స్కిప్పింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు తాటిగూడ విద్యార్థినులు

గరివిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని తాటిగూడ ఉన్నతపాఠశాలకు చెందిన సోపేటి శశికళ, యడ్ల భానుమతి అనే ఇద్దరు విద్యార్థినులు రోప్ స్కిప్పింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 24 నుంచి 26 వరకు తణుకులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శశికళ, భానుమతి పాల్గొనన్నారు. అండర్–14,17 విభాగాల్లో ఈ ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామారావు, కోచ్ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామారావు, కోచ్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఆంగ్లోపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వి.గౌరినాయుడు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని వారు ఆకాంక్షించారు.

## సీఎం జగన్‌ను కలిసిన నెల్లిమర్ల వైసీపీ నాయకులు





నెల్లిమర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త : ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు కుమారుడు మణిదీప్ వివాహ మహోత్సవానికి దాకమర్రి వచ్చిన సిఎం జగన్మోహనరెడ్డిని మండల వైసిపి నాయ కులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా సిఎం వారి గురించి ప్రతి ఒక్కరితోనూమాట్లాడారు. వీరిని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా పరిషత చైర్‌పర్స న్ మజ్జి శ్రీనివాసరావు పరిచయం చేశారు. సిఎం ను కలిసిన వారిలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్యరైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకట రమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, చిక్కాల సాంబశివరావు, రాష్ట్ర టూరిజం కార్పొ రేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తదితరులు ఉన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం : తెదేపా బాధ్యులు జయక్రిష్ణ



సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ విమర్శించారు. గురువారం సీతంపేట మన్యంలోని గిరిజన గ్రామాల్లో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కిల్లాడ పంచాయతీ పరిధి లోని గాడిదపాయి, పొంగళంగూడ, జయపురం, జయపురంగూడ, తాడిపాయి తదితర గ్రామాల్లో నిర్వహించిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

**మన్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు :**

మన్యం ప్రాంతంలోని గాడిదపాయి గ్రామంలో తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపఠానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల మహిళా అధ్యక్షురాలు సువర్ణ, సర్పంచ్ బిడ్డిక అప్పారావు, వరలక్ష్మి, సుందరావు, భూషన్, సునీల్, మాజీ సర్పంచ్ స్వామినాయుడు, సుబ్బారావు పాల్గొన్నారు.

## ఎపిపిఎస్ఎ ఆధ్వర్యంలో మాథ్స్ ప్రతిభా పరీక్ష



సంతకవిటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలలు (ఎపిపిఎస్ఎ) యూనియన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాలలో శ్రీ రామానుజన్ బర్త్ డే డిసెంబర్ 22 సందర్భంగా మాథ్స్ ప్రతిభా పరీక్ష గురువారం ప్రతిపాఠశాలలో నిర్వహించడం జరిగిందని, తరువాత సోమవారం మూడు జిల్లాల్లో ప్రతి నియోజకవర్గంలో ఈ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎపిపిఎస్ఎ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని (ఎపిపిఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ట జనార్దన్ రావు, జిల్లా కౌన్సిల్ వైస్ చైర్మన్ తమ్మినేని సింహాచలం, జిల్లా అధ్యక్షులు గట్టి పాపారావు తెలియజేశారు.

## పొట్టి శ్రీరాములు మహోన్నత వ్యక్తి : సంధ్యారాణి



సాలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీ రాములు మహోన్నత వ్యక్తని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జి.సంధ్యరాణి అన్నారు. గురువారం ఉదయం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి సంధ్యారాణి టిడిపి శ్రేణులతో కలిసి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పాటు నుండి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి ఆశయాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం నేడు తుంగలో తొక్కుతూ, రాష్ట్ర అభివృద్ధిని, పురోగతిని ప్రశ్నార్ధకం చేశారని జగన్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహానికి పొట్టి శ్రీరాములు ఆత్మ బాధపడుతుందన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

గరుగుబిల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రసాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివని మండల కేంద్రంశాఖ గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావుపేర్కొన్నారు. మండలకేంద్రంలోనిశాఖ గ్రంథాలయంలోగురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శాఖ గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదనరావు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేషకృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అదేవిధంగా క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న మహోన్నతుడు అనితెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక




శృంగవరపుకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లలో త్రోబాల్ పోటీలకు మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైయ్యారని పిడి పి.శ్రీరాములు తెలిపారు. అండర్17కు సంబంధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఈముగ్గురు విద్యార్థులు ఈనెల 17వ తేది నుంచి 19వ తేదివరకు కడప జిల్లాలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బెహర లక్ష్మి, రహీమ్ షేక్ లాల్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## పేదలకు అండగా వైఎస్ఆర్ భీమా



గుర్ల, డిసెంబర్ 15 ప్రభాతవార్త : వైఎస్ఆర్ భీమా నిరుపేదలు అండగా నిలుస్తుందని ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు. గురువారం పాలవలస గ్రామంలో గొలగాన శ్రీను మృతి చెందడంతో తక్షణ సహాయం నిమిత్తం వైయస్సార్ భీమా పదివేల రూపాయలు నగదును నామిని గంగమ్మకు ఎంపిపి పొట్నూరు. ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు అందజేశారు. మిగతా 90,000 రూపాయలు నామిని వ్యక్తిగత ఖాతాలో జమ అవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.శ్రీనివాసరావు, రామనాయుడు ఉన్నారు.

## హౌసింగ్ నిర్మాణాల వేగవంతానికి కృషిచేయండి : కమిషనర్



పాలకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పాలకొండ అర్బన్ లేఅవుట్‌లో చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి కృషిచేయాలని పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు ఆదేశించారు. గురువారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో సచివాలయ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. హౌసింగ్ స్టేజ్ అప్‌డేషన్‌పై జరిగిన ఈ సమీక్షలో అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నందున గృహలబ్దిదారులతో స్వయంగా మాట్లాడి నిర్మాణాల ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలన్నారు. అలాగే నగర పంచాయతీలో పన్నుల బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. పింజెవై ఆయుష్మాన్ భవ కార్డుల ఈకెవైసి పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని సచివాలయ సెక్రటరీలు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు




గంట్యాడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని కొండ తామరపల్లి జంక్షన్‌కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం విజయనగరం నుంచి ద్విచక్ర వాహనంపై తాటిపూడి వెళ్తూ తామరపల్లి జంక్షన్న సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న స్తంభానికి ఢీకొనడంతో తలకు గాయమైంది. దీంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో విజయనగరం కేంద్ర ఆసుపత్రికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం తరలించారు.

## ఐటిడిఎలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఐటిడిఎ కార్యాలయంలో ఏపీవో రోసిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా పొట్టి శ్రీరాములు చిత్రపఠానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏపీవో రోసిరెడ్డి మాట్లాడుతు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయరాణి, పిఏవో హరిక్రిష్ణ, ఏఎంవో కోటిబాబు, జీసిడివో రాములమ్మ, సిఎంవో చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణకు డాక్టరేట్.. సర్వత్రాహర్షం



వంగర, డిసెంబరు 15 ప్రభాతవార్త : వంగర మండలం కొప్పర గ్రామానికి చెందిన శీలంకి వెంకట రమణకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. విద్యా విభాగ ఆచార్యులు డాక్టర్ బి. శ్రీలత పర్యవేక్షణ లో "ప్రొఫెషనల్ ఏటిట్యూడ్ అండ్ ప్రొఫెషనల్ వేల్యూస్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్ "అనే అంశం పై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారు. వెంకటరణ 10 వతరగతి వరకు మండలంలో కొప్పర హైస్కూల్లో విద్యాభ్యాసం గావించారు. అనంతరం ఇంటర్మీడియేట్ బలిజిపేట జూనియర్ కాలేజీలో చదివారు. డిగ్రీ మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో పూర్తి చేశారు. ఎమ్.ఇడి ఆంధ్రా యూనివర్సిటీ విశాఖ లో చదవగా, డాక్టరేట్ మాత్రం నాగార్జున యూనివర్శిటీ గుంటూరులో పొందారు. ఈ యన డాక్టరేట్ పొంది నందుకు తల్లిదండ్రులు శీలంకి పకీరు నాయడు, జయలక్ష్మి, సోదరుడుచక్రపాణి లు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తమ గ్రామ వాసి డాక్టరేట్ డిగ్రీ సాధించటం పట్ల కొప్పర ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



విజయనగరం (ప్రభాత వార్త) : తన సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు కొనియాడారు. పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారాజు, కర్రోతు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై నేడు మెగా బైక్ ర్యాలీ!



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ప్లాస్టిక్ వినియోగంపై ఏర్పడే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు శుక్రవారం అవగాహన మెగా బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్ట రేట్ వద్ద కలెక్టర్ ఎ.సూర్యకుమారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తారు. కలెక్టర్ కార్యాలయం నుంచి కన్యకాపరమేశ్వరికోవెల, గంటస్తంభం, మూడులాంతర్లు జంక్షన్, డీసీసీబీ బ్యాంకు, గురజాడ అప్పారావు విగ్రహం, బాలాజీ జంక్షన్, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, దాసన్న పేట రైతుబజార్, ఫోర్ట్ జంక్షన్ వరకు ర్యాలీ జరుగుతుంది. ఈ సందర్భంగా హెల్త్‌ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించడం వలన అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయని ముఖ్యంగా పర్యావరణానికి హానికరమే కాకుండా అత్యంత ప్రమాదకరం కూడా అవుతుందని చెప్పారు. ప్లాస్టిక్ నిషేధాన్ని మరింత కష్టతరం చేస్తూ ప్రభుత్వం జి.వో విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌పై విధించిన నిషేధాజ్ఞలను పాటించని వారిపై జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం జరిగే ర్యాలీలో సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొంటారని ఆయన చెప్పారు.

## 100 సంవత్సరాలు చరిత్ర మార్చి శాశ్వత భూహక్కు పథకం

### – చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



బొబ్బిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : వందేళ్ళ చరిత్ర తిరిగివ్రాసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక రెవిన్యూ కార్యలయంలో డివిజనల్‌స్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశవలో ఇటీవల నిర్వహించిన జగన్న శ్వాత భూహక్కు ,భూరక్షణ పథకం పట్టాలు పంపిణీచేసారు. ముఖ్యఅతిదులుగా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా శాశ్యత భూమి హక్కు పత్రాలు అందజేయడం అన్నది ఇది ఒక చరిత్ర అని అన్నారు. హాక్కు ధారుని పేరును ఒక్క కంప్యూటర్ ఆఫరేటర్ మార్చేవాడు ఇప్పుడు ఆదిచేయడానికి వీలుపడదని అన్నారు. హక్కుదారుడు పట్టాతో నిబ్బరంగా ఉండవచ్చునన్నారు. జేసి మయూర్ అశోక్ మాట్లాడుతూ మీభూమి మీరు నిఇష్టంవచ్చినట్లు అమ్ముకొవచ్చు శాశ్యత పట్టాతో నీవు భయంలేకుండా ఉండవచ్చు అన్నారు. మీఊరువచ్చు మీభూములు సర్వేచేసి అక్కుదారుడు ఒక్క పైసా లేకండా మీకు హాక్కుపత్రం అందజేయబడతాదన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 180 గ్రామాల్లో రీసర్వే నిర్వహించామని బొబ్బిలి మండలం తొలివిడతగా పట్టలు పంపిణీ చేపట్టారు. నాభూమి పత్రాలు మార్చేసారని మెరకముడిదాం మండలం సోమలింగాపురం గ్రామంలో తనకు చెందిన భూమి పత్రాలు మార్చి బ్యాంకు అప్పుకూడా తీసుకొన్నారన్నారు. ఇదంతా గత ప్రభుత్వాలు హాయాంలో జరిగాయన్నారు. పటిష్టమైన వ్యవస్థ ద్వారా రికార్డులు సరి చేయించుకొన్నానన్నారు. ఈకార్యక్రమంఒ ఆర్‌డిఒ శేషశైలిజ ఇప్పటివరకు జరిగిన సర్వే వివరాలు తెలియజేసారు. నియోజకవర్గంలో 1.50లక్షల ఎకరాల్లో రీసర్వే చేయగా పూర్తి చేసామన్నారు 300 మందికి హుక్కలు పాత్రాలు అంద జేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, జెడ్పిటీసి శాంతకుమారి , బుడాచైర్మన్ ఇంటి పార్వతి ఇతరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం : కలెక్టర్



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి అజరామరమని కలెక్టర్ సూర్యకుమారి కొనియాడారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి పద్మావతి, డిఆర్‌డిఎ పీడీ కల్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

### వంగరలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో

## మాజీ మంత్రి కొండ్రు మురళి మోహన్



వంగర, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండల కేంద్రం వంగరలో తెలుగు దేశం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లినారా చంద్రబాబునాయుడు రాజాంలో ఈనెల 22న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలి అనే కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా వంగరమండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వేల సంఖ్యలో జన సమీకరణ చేసి మన నాయకుడు లినారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ వైసిపి ప్రభుత్వం ప్రత్యేకహోదా, రాజధాని విషయంలో పూర్తిగావిఫైలం అయిందని ఎద్దేవ చేశారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగర మాజీ జెడ్పిటిసి సభ్యులు బొత్స వాసుదేవరావు నాయుడు, పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు, అరసాడ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, పెట్రోల్ బంకు ఓనర్ లచ్చుబుక్త కృష్ణమూర్తి, బలిజ రెడ్డి శ్రీను, రవి, ఎస్సీ నాయకుడు గణపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు, వంగర మండలంలో ఉన్న అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



విజయనగరం (ప్రభాత వార్త) : తెలుగుజాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి డిప్యూటీ సిఇఒ కె.రాజ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి నిర్మలాదేవి, జెడ్‌పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17న '18 పేజెస్' ట్రైలర్



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్..నిఖిల్ సిద్ధా, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీ వాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్: సమర్పిస్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్ఇండియా హిట్ అందుకున్న నిఖిల్ , అనుపమ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందించారు. ఆయన శిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తున్నారు ఇటీవల విడుద లైన టీజర్కుమంచి స్పందన వచ్చింది.. పాటలకు కూడ అనూహ్యస్పందన వచ్చి సినిమాపై అంచనాలు పెంచేశాయి.. ఈ తరుణంలో ఈచిత్రం ట్రైలర్ను ఈనెల 17న విడుదల చేస్తున్నట్టు

# కథే హీరో అనేది నా నమ్మకం

శ్రీసింహా కోడూరి, నేహ సోలంకి జంటగా నటిస్తున్న సినిమా బాగ్ సాలే.. క్రైమ్, కామెడీ జానర్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేనితో కలిసి నిర్మిస్తున్నారు కళ్యాణ్ సింగనమల.. ఈచిత్రానికి ప్రణీత్సాయి దర్శకత్వం వహిస్తున్నారు.. అనేక చిత్రాలకు ఫైనాన్షియర్ గా వ్యవహరించిన కళ్యాణ్ సింగనమల బాగ్ సాలే చిత్రంతో నిర్మాతగా తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. త్వరలో ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. సినీ వ్యాలీ మూవీస్ పతాకంపై ఇకపై ఏడాదికి మూడు సినిమాలు నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. నేను అమెరికాలో స్థిరపడిన ఎన్నారైని.. సినిమాలంటే ఇష్టం గత 12 నుంచి 14 ఏళ్లుగా ఫైనాన్షియర్గా , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా పలు చిత్రాలకు పనిచేశాను.. అనేక పెద్ద ప్రొడక్షన్



## 'బాగ్సాలే' నిర్మాత కళ్యాణ్ సింగనమల

హౌస్లకు వర్క్చేశాన.. మధుర ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఫ్యాషన్ డిజైనర్, సన్ ఆఫ్ లేడీస్ టైలర్ , మాయా చిత్రాలకు కోప్రొడ్యూసర్గా వ్యవహరించినట్టు తెలిపారు. బాగ్ సాలే కథ చాలా కొత్తగా అన్పించింది.. క్రైమ్కామెడీ నేపథ్యంలో కథలో సోషియో ఫాంటసీ అంశాలు కలిసి ఉన్నాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది.. ఒక రోలర్ కోస్టర్ రైడ్ లాంటి అనుభూతిని ఇస్తుంది.. ఈసినిమా మన తెలుగు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మాను.. నేను అమెరికాలో ఉన్నా , ఎపుడూ మన ఇండస్ట్రీతో టచ్లోనే ఉన్నాను. ఇక్కడి మూవీస్ ట్రెండ్, ప్రేక్షకుల అభిరుచిని ఇక్కడి మిత్రుల ద్వారా ఎప్పటికపుడు తెలుసుకుంటూనే ఉన్నాను. దర్శకుడు ప్రణీత్సాయి ప్రతిభావంతుడు.. తన తొలిసినిమా సూర్యకాంతం చూశాను. సబ్జెక్టును చాలా బాగా టేకప్ చేశాడు .బాగ్ సాలే కథన మన ఊహకు అందనతం లాగా రాశాడు.. ప్రతి సీన్ కొత్తగా ఉంటుంది.. ఇందులో హీరో సినిమా అంతా పరుగులు పెడుతూనే ఉంటాడు.. ఈ సినిమా ప్రణీత్కు మరింత పేరు తీసుకొస్తుంది.. త్వరలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం.. నా దృష్టిలో కథే సినిమాకు హీరో.. ఇపుడున్న ట్రెండ్ చూస్తుంటే ప్రేక్షకులు క్లియర్గా ఉన్నారు.. వాళ్లకు కథ బాగుంటే చాలు హీరో ఎవరనేది పట్టించుకోవటం లేదు.. ఆ సినిమాను ఆదరిస్తున్నారు.. నిర్మాతగా విభిన్నమైన చిత్రాలు చేయాలనుకుంటున్నాను.. మా సంస్థపై తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలు నిర్మిస్తాం.. అన్నితరహా మూవీస్ చేఆస్తం.. ప్రసుత్తం మూడు చిత్రాలతోపాటు ఓ వెబ్సిరీస్ నిర్మిస్తున్నాను.

# 'కొరమీను' నుంచి మెలోడీ సాంగ్



ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కొరమీను.. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్ బాటిల్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై పెళ్లకూరు సమన్య రెడ్డి నిర్మిస్తున్న ఈసినిమా ఈనెల 31న విడుదల కానుంది.. శ్రీపతి కర్రి దర్శక త్వం వహిస్తున్నారు.. జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసు మీసాల రాజు ఎవరు తీసేశారనేది ఆసక్తికర మైన అంశంతో ముడి పడిన మూవీ ఇది.. ఓ డ్రైవర్, అహంకారంతో కూడిన, బాగా డబ్బున్న అతని యజమాని , వైజాగ్లో శక్తివంతమైన పోలీసు ఈ మూడు క్యారెక్టర్ల మధ్య నడిచే చిత్రమిది.. ప్రమోషన్స్ కూడ బాగా ఆకట్టుకుం టున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మీనాచ్చి, మీనాచ్చి అనే మెలోడీ సాంగ్నుయూనిట్ విడుదల చేసింది.. ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది..అనంత్ నారాయణన్ ఎజి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఆనంద్ రవికి జోడీగా కిషోరి ధాత్రక్ నటించింది. గంగ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై మహేశ్వర్రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.




# 'శాసన సభ' విలువను పెంచే కథ రాయటం గర్వంగా ఉంది

పొలిటికల్ జర్నలిస్టుగా కెరీర్ను ప్రారంభించిన ఆ తర్వాత సినీ జర్నలిస్టుగా , పీఆర్వోగా శాటిలైట్ కన్సల్టెంట్గా సినీ పరిశ్రమలో అందరికీ సుపరిచితుడు కె.రాఘవేంద్రరెడ్డి.. ఆయన తన అనుభవానికి, ప్రతిభను జోడించి శాసన సభ చిత్రం ద్వారా రచయితగా పరిచయం అవుతున్నారు..



ఇంద్రసేన హీరోగా , వేణు మడికంటి దర్శకత్వంలో సప్పాని బ్రదర్స్ నిర్మించిన పాన్ ఇండియా సినిమాగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రాఘవేంద్రరెడ్డితో ఇంటర్వ్యూ విశేషాలు.

**జర్నలిస్టుగా మీకున్న అనుభవంతో శాసనసభ పొలిటికల్ థ్రిల్లర్ కథను తయారు చేశారని అనుకోవచ్చా?**

ఇక ఇపుడు ఈ కథ రాయటానికి కారణం హీరో ఇంద్రసేన.. ఆయన నాకు మంచి స్నేహితుడు. అయన్ని చూస్తే కర్ణాటక హీరోలకు తీసిపోని విధంగా ఉంటారు. ఆయన కోసం రాసిన కథ ఇది.. మొదట్లో అసెంబ్లీ అనే వర్కింగ్ టైటిల్తో ఈసినిమా ప్రారంభించాం.. ఈసినిమా కథ నచ్చి సప్పని బ్రదర్స్ ముందుకు వచ్చారు.. వారివల్ల ప్రొడక్షన్ వాల్యూస్ పెరిగాయి.. నేను ఎంఎ పొలిటికల్ సైన్స్ చదవటం, రాజకీయ జర్నలిస్టుగా ఉన్న అనుభవం కూడ ఈసినిమా కథకు ఉపయోగపడింది.

**ఈచిత్రంలో కమర్షియల్ వాల్యూస్ ఏంమున్నాయి?**

రాజకీయాల్లో జరిగిన సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని శాసన సభ కథను రాశాను.. శాసన సభ అంటే పవిత్ర స్థలం.. దాన్నిదేవాలయంగా భావించాలి.. కానీ నేను శాసన సభ వాల్యూ మసక బారుతున్నట్టు అన్పించింది.. అందుకనే దాని వాల్యూను ఈ తరం వాళ్లకు తెలియజెప్పాలి అనే ఉద్దేశ్యంతో ఈ కథను రాశాను. శాసనసభ వాల్యూను పెంచేవిధంగా కమర్షియాలిటీ యాడ్చేసి ఈచిత్రాన్ని రూపొందించాం.. ఈచిత్రంలో ఏ ఒక్క వ్యక్తులను టార్గెట్ చేయలేదు.. కానీ రాజకీయ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను డిస్కస్ చేశాం. ఓటు విలువ తెలియజెప్పటం కోసం చేసి కథ. అందరికీ బాధ అన్పించే ఓ విషయాన్ని గుర్తుచేస్తున్నాం.

**రాజేంద్రప్రసాద్ పాత్ర ఎలా ఉంటుంది?**

రాజేంద్రప్రసాద్గారి పాత్ర చాలా పవర్ఫుల్గా ఉంటుంది.. నారాయణస్వామిగా ఓటు విలువ చెప్పే పాత్ర ఆయనది.. అందరి హృదయాలను హత్తుకునే విధంగా ఉంటుంది.. ఈచిత్రంలో చెప్పాలనుకున్న దాన్ని నిజాయితీగా చెప్పాం. తప్పకుండా ఈచిత్రం వల్ల ఒకరిద్దరు మారినా మా ప్రయత్నం సక్సెస్ అయినట్టే.. శాసన సభ ఓ బిల్డింగ్ కట్టడం కాదు.. ఇదొక పవిత్రస్థలం అని గుర్తుచేయటం మా సినిమా ముఖ్యఉద్దేశ్యం.. ఈసినిమాలో సమస్యతోపాటు పాటు పరిష్కారం కూడ ఉంటుంది.

**రచయితగా మీ తదుపరి చిత్రాలు?**

మరో పాన్ ఇండియా కథ తయారు చేశాను.. ప్రస్తుతం ఎన్నారై నిర్మాతలు నా కథతో ఓ యాక్షన్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ను నిర్మిస్తున్నారు.. సినిమా అంతా విదేశాల్లో షూటింగ్ జరుగుతుంది.. ఇది ఒక సమాజానికి ఉపయోగపడే కథ . ఇప్పటికే మూడు వారాలు కంటిన్యూగా చిత్రీకరణ పూర్తయింది. మరో క్రైమ్ థ్రిల్లర్కు కూడ కథను అందించాను.



# 75 మిలియన్ వ్యూస్..

ట్రెండ్కు అనుగుణంగా ప్రేక్షకుని అభిరుచి మారింది.. ఎంటర్టైన్మెంట్ ప్రపంచం విస్తృతి పెరిగిపోవటంతో రొటీన్ కంటెంట్ను కోరుకో వటం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్కు అలాంటి డిఫరెంట్న కంటెంట్ అందిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానం సంపాదించుకున్న ఓటిటి మాద్యమం జీ5.. తాజాగా మరోచిత్రాన్ని తన జాబితాలో చేర్చుకుంది.. అదే మాచర్ల నియోజక వర్గం.. నితిన్, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం డిసెంబర్ 9 నుంచి జీ5 ఓటిటిలో ఆడియెన్స్ను అలరిస్తోంది.. ఇప్పటివరకు ఈసినిమాకు 75 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్ వచ్చింది..ఎం రాజశేఖర్రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి జీ5లో 75 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్ రావటంపై టీం సంతోషం వ్యక్తచేసింది.

# 'కళ్యాణం కమనీయం' సాంగ్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఈ చిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ హీరోయిన్గా నటిసోతనంది.. ఈచిత్రంతో ఆమె టాలీవుడ్లోకి ఎంట్రీ ఇస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిసుతన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఓమనసా.. అనే లిరికల్ సాంగ్ను విడుదలచేశారు.. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం



అందించారు.. శ్రావణ్ భరధ్వాజ్ కంపోజ్ చేసి పాడారు.. ఓ యువ జంట పెళ్లి సంబంధం కుదిరినప్పటి నుంచి పెళ్లయ్యేదాకా సాగే సందర్భాలన్నీ ఈ పాటలో అందంగా చూపించారు. ఇటీవలే రిలీజైన ఈచిత్రం టైటిల్ మోషన్ పోస్టర్ ఫస్ట్లుక్కు మంచి స్పందన వచ్చింది.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతోంది.. పోస్ట్ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. జనవరి 14న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది .

# ఓటిటిలోకి 'వాళ్లిద్దరి మధ్య'

విరాజ్ అశ్విన్, నేహా కృష్ణ జంటగా నటించిన చిత్రం వాళ్లద్దరి మధ్య.. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్య తెరకెక్కించారు.. కాంటెంపరరీ లవ్స్టోరీగా రూపొందిన ఈచిత్రం నేరుగా ఈనెల 16న ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ కానుంది..ఈ చిత్రాన్ని వేదాంశ్ క్రియేషన్స్ వర్క్స్ పతాకంపై అర్జున్ దాస్యన్ నిర్మించారు.. ఫన్ అండ్ రొమాంటిక్ కామెడీగా ఈసినిమా ప్రేక్షకులను



అలరించబోతోంది.. ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా హైదరాబాద్లో మీడియాతో యూనిట్ మాట్లాడింది.. విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, డబ్బున్నవారి కంటే చదువుకున్న నిర్మాతలు ఇండస్ట్రీకి రావాలన అన్నారు.. అలాంటి నిర్మాత అర్జున్ దాస్యన్ అన్నారు. సినిమా అంటే ప్యాషన్తో ఇంద్రస్టీకి వచ్చారని, నా కెరీర్లో చూసిన బెస్ట్ ప్రొడ్యూసర్ అన్నారు. సహజత్వానికి దగ్గరగా ఉండేప్రేమకథా చిత్రమన్నారు..రెండు షేడ్స్ ఉనన హీరో క్యారెక్టర్లో విరాజ్ అశ్విన్ బాగా నటించాడని అన్నారు. నాయిక, నాయికల మధ్య ప్రదానంగా సాగే చిత్రమన్నారు. నాకు మరొక మంచి సినిమా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అర్జున్ దాస్యన్, ఆహా నుంచి శ్రీనివాస్, హీరో విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.

# కెఎల్పి మూవీస్ ప్రొడక్షన్ నెం 2

కాయగూరల లక్ష్మీపతి నిర్మాతగా కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్పి మూవీస్ బ్యానర్పై ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం అనౌన్స్మెంట్ గురువారం ఫిల్మ్ఛాంబర్లో జరిగింది.. ఈచిత్రానికి జిఎల్బి శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు.. పోలూరి ఘటికాచలం కథ, మాటలు అందిస్తున్నారు. ఈ బ్యానర్లో ఐక్యూ మొదటి




చిత్రం పూర్తయి తొలి కాపీ రావటంతో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత లక్ష్మీపతి మాట్లాడుతూ, ఈనెల 19న ఈచిత్రం షూటింగ్ మొదలవుతుందన్నారు. జిఎల్బి శ్రీనివాస్గారికి ధన్యవాదాలు అని, ఐక్యూ కంప్లీట్ చేశామన్నారు.. అందులో ఉన్నవారినే ఈచిత్రంలో కూడ తీసుకోవటం జరిగిందన్నారు. సుమన్ గారు ఈచిత్రానికి చాలా హెల్ప్చేశారన్నారు.. మెడికల్ కాన్సెప్ట్ పై వస్తున్న చిత్రమన్నారు. కార్యక్రమంలో దర్శకుడు జిఎల్బి శ్రీనివాస్, ప్రముఖ నటుడు సుమన్, బాబా, హీరో భూషణ్, హీరోయిన్ అంకిత తదితరులు మాట్లాడారు.

# 'పులి' ఆచిత్రాల స్థాయిలో ఉంటుంది

సిజు విల్సన్ ప్రధాన పాత్రలో కాయదు లోహర్హీరోయిన్గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియాడిక్ డ్రామా పాథోన్పథం నూట్టండు.. వినయన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మలయాళంలో బ్లాక్బస్టర్ హిట్ అందుకుంది. ఈసినిమా తెలుగు హక్కులను ప్రముఖ సీనియర్ నిర్మాత సుధాకర్ బాబు సొంతం చేసుకున్నారు.. ఆల్ ఇండియా ఎంటర్టైన్మెంట్ బ్యానంపై ఈచిత్రాన్ని పులి అనే టైటిల్తో తెలుగులో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈచిత్రం టీజర్ను విడుదలచేశారు..హీరో సిజు విల్సన్, హీరోయిన్ కాయాదు లోహర్, దర్శకుడు వినయన్, నిర్మాత సుధాకర్ బాబు, ప్రసాద్ నాయక్, కెఎల్ దామోదర్ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత సుధాకర్బాబు మాట్లాడుతూ, ఈసినిమాను తెలుగులో విడుదల చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో అసమానతలపై పోరాడిన ఓ వీరుడి కథ అన్నారు. అనంతపద్మనాభస్వామి నగలకు సంబంధించిన చరిత్ర కూడ ఇందులో ప్రధాన అంశంగా ఉంటుందన్నారు.. దర్శకుడు అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్తో అద్భుతంగా తెరకెక్కించారన్నారు.. ప్రతిసన్నివేశం క్లైమాక్స్లా ఉంటుందన్నారు.. ప్రతిఫ్రేమ్ రిచ్గా ఉంటుందన్నారు. థియేటర్లో అనుభూతి చెందాల్సిన సినిమా అన్నారు.. ప్రేక్షకులు తప్పకుండా వచ్చి చూస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్కెప్రసాద్ నాయక్, హీరో సిజువిల్సన్, కాయాదు లోహర్, కెఎల్ దామోదర్ప్రసాద్, డైరెక్టర్ వినయన్ మాట్లాడారు. ఎస్కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## చెత్త నుంచి విద్యుత్ తయారీ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



చెత్త నుంచి విద్యుత్ తయారవుతుందని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ అన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ వారోత్సవాల్లో భాగంగా సచివాలయం పరిధిలోని వీకే ఎస్, బాసువేపేట, అప్పన్నపేట, కొత్తవీధిలో ఇంటింటా అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ అందించిన చెత్తబుట్టలలో తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటేషన్ కార్యదర్శి బొడ్డేపల్లి ప్రియాంక, వెల్ఫేర్ సెక్రటరీ ఊర్వశి, అడ్మిన్ కనకరత్నం, డిజిటల్ అసిస్టెంట్ ప్రదీప్, ఆర్‌పి శ్రీదేవి, రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ కుమారి, రామలక్ష్మి, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సచివాలయం సేవలు మెరుగుపర్చండి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



సచివాలయం సేవలు మెరుగుపర్చాలని భారతీయ జనతాపార్టీ జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయిరామేష్ కోరారు. ఈ మేరకు డిప్యుటీ తహశీల్దార్ బలివాడ శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు రేషన్‌కార్డులు లేవని, ఇతర సంక్షేమపథకాలు అందడం లేదని వాలంటీర్లకు చెప్పినప్పటికి,సచివాలయంలో ఫిర్యాదు చేసినప్పటికి సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పారు. సాడి ధర్మరాజు, గుడియా అర్జిత, నౌపడ జనార్ధన్, సాడి ధర్మయ్య, తదితర బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి మంగి లక్ష్మి, కురసాపు, ధర్మరాజు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణిత ఒలింపియాడ్ ప్రతిభ పరీక్ష

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1వ రామానుజన్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖరరావు, కార్యదర్శి జనార్ధనరావు, సలహాదారు సుందరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గస్థాయిలో,జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు పోటీలునిర్వహించారు. 19న గణిత దినోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయిలో బహుమతులు అందిస్తామని రాష్ట్ర కార్యదర్శి దక్కత కృష్ణమూర్తిరెడ్డి చెప్పారు. కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల ప్రైవేట పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

**ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి:**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో 6వ తరగతి విద్యార్థి ఆదిత్య మహర్ష పొట్టిశ్రీరాములు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాణి బెహరా, మీనాకుమారి, ప్రశాంత్,మినా చంద్రమండల్, కృష్ణారావు, దేవికి, లక్ష్మికాంత్, వాణి, అమరేంద్ర, రాణి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం బిర్లంగి ఉన్నత పాఠశాలలో జోనల్‌స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగంలో ప్రథమస్థానం కైవసం చేసుకున్న క్రీడాకారులను హెచ్ఎం వాసంతిపట్నాయక్, ఫిజికల్ డైరెక్టర్ ధర్మరాజు, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 15వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 15వ వార్డులో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీరావు యాదవ్, బీసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పత్తి తవిటయ్య, గేదెల శేఖర్, నండికి జాని, రంగాల శ్రీను, గిరాయి కృష్ణ, జన్నెల సంతోష్‌యాదవ్, రెయ్యి జానకీరావు, దక్కత విశ్వనాధరెడ్డి, సంతోష్‌షో, పూనా సంతోష్, కొల్లాయి ధర్మరాజు, నాగరాజుపాత్రో, బత్తిన కృష్ణయ్య, నందిగాం కోటి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు పెద్దపీట

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మహిళ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. తులసిగాంలో మహిళా సమైఖ్య భవనం ప్రారంభించారు. అనంతరం లింగ వివక్షత వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యేపిరియా సాయిరాజ్ తెలుకలలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ రాజారెడ్డి, ఇసురు తులసీరాం, ఆర్.చిట్టిబాబు, మరద వలసయ్య, ఇసురు యాదవరెడ్డి, ఆశి ధర్మరాజురెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ పల్ల సురేఖ, ఎంపిపి బోర పుష్ప, వైఎస్ దేవరాజరెడ్డి, ఉప్పాడ నారాయణమ్మ, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, దక్కత నూకయ్య, ఆశి పురుషోత్తం, నీలాపు ఢిల్లీరావు, చిట్టిబాబు,భీన ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే శాంతి

పాతపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా దాకమర్రి జంక్షన్ రఘు ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద సిఎంను పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సంబంధిత పలు విషయాలను గుర్తు చేసుకున్నారు.

## అందాల తల్లికి అద్దాల మండపం

పాతపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవంగా దేశంలో నలుమూలల వ్యాప్తి చెందిన అమ్మతల్లిగా గ్రామ గ్రామాన వెలసియున్న పాతపట్నం అమ్మతల్లి, శ్రీనీల మణి దుర్గమ్మ, త్రినేత్ర దారిణిగా, ఓంకార శక్తి స్వరూపిణి అయిన శ్రీనీలమ్మని ఒడిస్సా, ఆంధ్ర సరిహద్దు ఆటు గజపతి జిల్లా ఇటు శ్రీకాకుళం జిల్లా మహేంద్ర తనయ నది పరివాహక ప్రాంతంలో పాతపట్నం పుడమిపై వెలసియున్న అందాల అమ్మ నీలమణి దుర్గమ్మ. పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆమె భర్త జ్ఞాపకార్థమై స్వర్గీయ రెడ్డి నాగభూషణం పేరిట అద్దాల మండపం నిర్మాణం చేయుటకు గాను భూమి పూజ చేపట్టారు. పాతపట్నం గజపతి రాజుల నుంచి నేటి పాలకుల వరకు అమ్మవారి ఆలయ అభివృద్ధికి దృష్టి సారించకపోవడం శోచనీయం. అమ్మవారి ఆదాయం ఈ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ఖజానాకు చేరుతుందే తప్ప దేవాదాయ శాఖ ద్వారా ఈనాటి వరకు ఏటువంటి అభివృద్ధి పనులు జరగకపోవడం శోచనీయం. అయితే ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పర్యాటక శాఖ నిధుల నుండి నాటి కలెక్టర్ లక్ష్మీనరసింహం ద్వారా లక్షల రూపాయలు మంజూరు చేయగా సామాజిక భవన నిర్మాణం జరిగింది. ఏది ఏమైనా ఈశాన్య దేశాన వెలసియున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి పాతపట్నం అమ్మతల్లి ఆలయంలో అద్దాల మండపాన్ని ఏర్పాటు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పనులు చేపట్టేందుకు ముందుకు రావడం పట్ల చిరస్మరణీయమైన వ్యక్తిగా ఈ ప్రాంతంలో గుర్తింపు పొందుతారని స్థానికులు, భక్తులు హర్షం వెలిబుచ్చారు.

## అమరజీవికి ఘన నివాళి

హిరమండలం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రమైన హిరమండలం పెద్ద కోరాడలోని శ్రీమేఘన డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా హిరమండలం పిఏసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్ ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళి గురువారం అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి యువతరం పొట్టి శ్రీరాములు ఎంతో స్ఫూర్తిదాయకులని మహాత్మా గాంధీ ప్రియ శిష్యులైన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి మరణించిన రోజు ఈ రోజు కావడం చాలా దురదృష్టకరమని కాని ఆయన ఆత్మ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి దోహదపడిందని, తెలుగువారి ఆత్మ గౌరవం కోసం ఆయన చేసిన కృషి తెలుగుజాతి మరువలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపీలరావు మాస్టారు, ఏ.ఏ. జి.సురేష్, ఆధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక భవనాలకు శంకుస్థాపన

సోంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త



సోంపేట మండలం జింకిభద్ర గ్రామ సచివాలయ పరిధిలో చిన్న దేవాంగులవీధి మరియు జాలరిపేటవీధిలో 10 లక్షల రూపాయల నిధులతో చెందనున్న సామాజిక భవనాల నిర్మాణ పనులకు ఎంపిపి నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, వార్డు మెంబర్లు, కులపెద్దలు, ఎర్ర లింగరాజు, జీవన్ అప్పారావు, నిమ్మన పార్వతీశం, తెలుగు బాబూరావు, బొర్లేపు నైకుంఠరావు, తెలుగు క్రిష్ణారావు, బత్తుల శంకరరావు, తెలుగు వేణు, సిఎఫ్‌లు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనానికి భూమిపూజ

మందస, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలో బుడార్సింగి పంచాయతీ పరిధిలో గల పాతకోట గ్రామంలో సుమారు 16 లక్షల వ్యయంతో మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్య భూమిపూజ చేశారు. మంత్రి అప్పలరాజు ప్రత్యేక చొరవతో ఐటిడిఎ నిధులను మంజూరు చేశారు. అదే విధంగా మందస పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థకు కూడా శంకుస్థాపన చేశారు. దానయ్య మాట్లాడుతూ మంత్రి అప్పలరాజు అన్ని విధాలుగా మందస మండలాన్ని అభివృద్ధి చెందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు లోకనాధం, మురళి, బృందావన గౌడ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణతర్లాలో అంతర పాఠశాలల బాలబాలికల ఆటల పోటీలు

పలాస, డిసెంబర్ 15 ప్రభాతవార్త



పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 66వ శ్రీకాకుళం ఒకటవ జోన్ అంతర పాఠశాలల బాల బాలికల జూనియర్స్, సీనియర్స్ ఆటలు (గ్రిగ్స్) మూడవ రోజు పోటీల్లో భాగంగా గురువారం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలలోని ఏడు మండలాలకు చెందిన బాలికల ఆటపోటీలు ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, విద్యాకమిటీ చైర్మన్ ఆర్.రమేషబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేడు మగవాళ్లతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇక క్రీడల్లో పీటీ ఉష, కరణం మల్లేశ్వరి, సానియా మీర్జా, సింధు, వినేష్ ఫోగత్, మేరీకోమ్, మిథాలీరాజ్, నిఖితా జరీన్ మొదలైన వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారని, వాళ్లని ఆదర్శంగా తీసుకుని బాలికలు ముందుకు సాగాలని తెలిపారు. గురువారం కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, రన్నింగ్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒకటవ జోన్ వ్యాయామ సంఘ అధ్యక్షులు పద్మనాభరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మలోచనం, తవిటయ్య, హరిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అడిషనల్ డైరెక్టర్

కొత్తూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అడిషనల్ డైరెక్టర్ బొడ్డేపల్లి రాజగోపాల్ సందర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒంద్రుజోల పంచాయతీ పరిధిలోని గులివిందలపేట గ్రామాన్ని సందర్శించి కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో కలిసి సంయుక్తంగా రైతుల నుంచి చేస్తున్న కొనుగోళ్ల తీరును స్వయంగా పరిశీలించారు. కొనుగోళ్ల కేంద్రాలలో జరుగుతున్న తీరుపై సిబ్బందితో పాటు రైతులకు కూడా పలు సూచనలు అందించారు. దీంతోపాటు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆయన తెలుపుతూ ఇంత వరకు మండలంలో సుమారు 750 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అలాగే కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులు గతంలో లాగా దళారుల వద్ద మోసపోయే బెడద లేకుండా నేరుగా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తూ గిట్టుబాటు ధరతో రైతులకు మేలు చేసే దిశగా కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ యేడాది ధాన్యం కొనుగోళ్లు పట్ల రైతులు కూడా సంతోషాన్ని వ్యక్తం ఏస్తున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ స్పష్టం చేశారు. మేలు రకం ధాన్యం క్వింటా ధర 2040 రూపాయలు ఉన్నాయని తద్వారా రైతులకు లాభం కల్పించే ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై తప్పుడు రాతలు మానుకోవాలి

సంతబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



వాలంటీర్లు గూఢచారులని కించపరుస్తూ ఈనాడు దినపత్రిక రాసే తప్పుడు రాతలు మానుకోవాలని సంతబొమ్మాళి మండలం, భావనపాడులో గురువారం సచివాలయం వాలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పత్రిక యజమాని రామోజీరావుకి వ్యతిరేకంగా రామోజీరావు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను తగులబెట్టారు. వాలంటీర్లకు వ్యతిరేకంగా తప్పుడు వార్తలు రాసినందుకు సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామ వాలంటీర్లు జగన్మోహన్‌రెడ్డి పనివారిగా జగన్మోహన్‌రెడ్డి కోసం పని చేసే వారిగా చూస్తూ మమ్మల్ని అవమానిస్తూ రాస్తున్న కథనాలను మేము తీవ్రంగా ఖండిస్తామన్నారు. మా సేవలు ప్రజలకు అందకపోయినా, ఇతర పార్టీలకు చెందిన వారికి మేము సంక్షేమ పథకాలు మంజూరు చేయకపోయినా దీనిపై రాయాలని, కాని ఇలా తప్పుడు రాతలు రాసి మమ్మల్ని కించపర్చవద్దన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఆమదాలవలస, డిసెంబర్ 15 ప్రభాతవార్త



నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని దానికి అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీకి సంబంధించి గాజుల కొల్లువలసలో సుమారు 1734 ఇళ్ల పట్టాలు మంజూరు చేశారన్నారు. ఈ లేఅవుట్‌ని గురువారం స్పీకర్ తమ్మినేని అధికారులతో వెళ్లి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1.70 లక్షల మంది లబ్ధిదారులకు 840 కోట్లు బిల్లులు చెల్లించదన్నారు. అందులో సిమెంట్, ఐరన్ మొదలగు నిర్మాణ సామాగ్రికి 132 కోట్లు చెల్లించిందన్నారు. ఇంతవరకు ఈ ఆర్థిక సంవత్సరానికి 6495 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో 31 లక్ష పట్టాలిచ్చామని అందులో 15లక్షల ఇళ్ల నిర్మాణంకు శంకుస్థాపన పూర్తి చేసుకుని నిర్మాణదశలో ఉన్నాయన్నారు. ఈ గృహాలన్నీ త్వరితగతిన పూరి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మొండేటి కూర్మారావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, కూన రామకృష్ణ, సాదు చిరంజీవి, చిన్నారావు, మెట్ట జోగారావు, బొడ్డేపల్లి రమణమూర్తి, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపవర్‌తో మెడిక్స్ గ్లోబల్ భాగస్వామ్యం

సరుబుజ్జిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

భారతదేశంలో మానసిక ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకు రావడానికి టెక్/డిజిటల్ సొల్యూషన్‌లను అందిస్తూనే, భారతదేశంలోని యువతరం అధికంగా మానసిక ఆరోగ్య సేవలను స్వీకరించేందుకు ఆరోగ్యవంతమైన సంభాషణలను ప్రోత్సహించడానికి ఎంపవర్‌తో మెడిక్స్ గ్లోబల్ భాగస్వామ్యం చేసుకుంది. ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్టుకు చెందిన కార్యక్రమం, ఎంపవర్‌ను డాక్టర్ నీరజ బిర్లా ప్రారంభించారు. విప్లవాత్మక సామాజిక వ్యాపార సంస్థగా సమగ్రమైన మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను భారతదేశంలో ఇది అందించనుంది. మానసిక ఆరోగ్య విభాగంలో అగ్రగామిగా ఎంపవర్ వెలుగొందుతుంది. తమతో పాటుగా 200 మందికి పైగా అనుభవజ్ఞులైన మానసిక ఆరోగ్య నిపుణులను తీసుకు వచ్చింది. వీరంతా కూడా ఎంపవర్‌తో భాగస్వామయ్యం చేసుకోవడంతో పాటుగా ప్రపంచ శ్రేణి గణనీయంగా నిరూపిత జోక్యపు సాంకేతికతలను ఉపయోగిస్తారు. వీరు 121 మిలియన్‌లకు పైగా జీవితాలను భారతదేశంలో మానసిక ఆరోగ్య సేవల ద్వారా మారుస్తుంది. అంతర్జాతీయ ఆరోగ్య నిర్వహణలో సుదీర్ఘమైన అనుభవాన్ని మెడిక్స్ తీసుకు వస్తుంది. భారతదేశంపై అధికంగా దృష్టి సారించి 300 మందికి పైగా డాక్టర్లను నియమించుకుంది. ప్రతి వైద్య విభాగంలోనూ సుప్రసిద్ధ స్పెషలిస్టలను కలిగి ఉండడంతో పాటుగా 8 మిలియన్‌ల మంది వినియోగదారులను అంతర్జాతీయంగా కలిగి ఉంది.

## శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన 'సిరిపురం'

కొత్తూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ తెదేపా మండల అధ్యక్షులు మాతల గాంధీ మాతృమూర్తి మాతల శాంతమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మరణించిన విషయం అందరికీ తెల్సిందే. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న ఔత్సాహిక రాజకీయ వేత్త ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త,స్థానిక నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు గురువారం తన అనుచరులతో కలిసి బలద గ్రామంలోని తెదేపా సీనియర్ నేత మాతల గాంధీ ఇంటికి చేరుకుని పరామర్శించి జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ శాంతమ్మ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మాత గాంధీతో కలిసి కొంతసేపు మౌనం పాటించిన సిరిపురం గాంధీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పరామర్శలో సిరిపురం తేజేశ్వరరావు వెంట ఆయన అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## దళారులను నమ్మొద్దు... ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది

సంతబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో దళారీలను నమ్మొద్దని ప్రతి రైతు ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారిణి శ్రీలక్ష్మి అన్నారు. మండలంలో 16 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. నూర్పులు చేసిన రైతులు దాని ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె కోరారు. రైతుల వద్దకు వచ్చిన రైతు భరోసా కేంద్ర సిబ్బంది, వాలంటీర్లకురైతులు వివరాలు అందించాలన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారుల దగ్గరకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని తెలిపారు. మండలంలో మొత్తం 28 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 252 మెట్రిక్ టన్నులు ధాన్యంకొనుగోలు చేసి మిల్లులకు పంపించామన్నారు. ధాన్యంలో 17 శాతం కన్నా తక్కువ తేమశాతం ఉండాలని అన్నారు. రైతుల నుంచి కొనుగోలు కేంద్రం వరకు అయ్యే రవాణా కూలీ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.



శ్రీకాకుళం వార్త

## ఆధార్ సేవాకేంద్రాన్ని వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండలం దంత గ్రామం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవాకేంద్రాన్ని గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు అన్నారు. గురువారం సచివాలయంలో ఆధార్ సేవాకేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ సమస్యలపై వేరే ప్రాంతాలకు వెళ్లనవసరం లేదని గ్రామంలోనే సమస్య పరిష్కరించుకోవచ్చునని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొండుచాందిని మురళి, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, కురుడు సర్పంచ్ కోతి చిన్నారావు, కొత్తపల్లి, సరియాపల్లి సర్పంచ్ ప్రతినిధులు బొమ్మాళి రాము, పిట్ట శ్రీనివాస్, వైసిపి యువనాయకులు గెద్దవలస నాగభూషణరావు, వెలమల కుమార్, కార్యదర్శి బి.నరేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు. అంతకు ముందు పలువురు ప్రజాప్రతినిధులను గ్రామస్తులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## రైతు శ్రేయస్సుకు కృషి చేయండి:ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్

కవిటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రైతు శ్రేయస్సుకు పదవీ బాధ్యతలు చేపట్టిన మీరంతా చిత్తశుద్ధితో కృషి చేయాలంటూ ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. గురువారం నాడు మండలపరిషత్ కార్యాలయంలో ఇటీవల కాలంలో పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమించబడిన దేవరాజుసాహు, డైరెక్టర్లు కాయ భీమసేన్, గిన్ని అశోక్ మరియు ఆర్‌బికె చైర్మన్‌గా నియమించబడిన దువ్వ కృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పూడి నారాయణ, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజీ, ఎంపిటిసి పూడి నీలాచలం, బల్లిపుట్టుగ సర్పంచ్ ప్రతినిధి రజనీకుమార్ దొళాయిలతో పాటు పలువురు మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకు జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన ఆశయ సాధనకు మీ వంతుగా కృషి చేసి రైతులకు మేలు చేయాలని అన్నారు. పూడి నేతాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల బలోపేతానికి మరింత కృషి

కవిటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



అంగన్వాడీల బలోపేతానికి మరింత కృషి చేస్తున్నట్లు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. గురువారం నాడు కవిటి పంచాయతీ చిన్న ఎర్రగోవిందపుట్టుగ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీల బలోపేతానికి బాలింతలు, చూలింతలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి కోట్లాది రూపాయలు వెచ్చించి పోషకాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అలానే పిల్లలకు పూర్తిస్థాయిలో మౌళిక సౌకర్యాలు కల్పించడానికి నూతన భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పూడి నీలాచలం, మానేక శంకర్ ప్రధాన్, మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, వార్డు మెంబర్ ఎర్ర లక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారిపైన పెద్దబమ్మిడి గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన పిసినికి అప్పారావు తీవ్రంగా గాయాలు పడ్డాడు. అప్పారావు పెద్దబమ్మిడి వద్ద నరసన్నపేట వైపు నుంచి వస్తూ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో అప్పారావు కుడికాలు నుజ్జు కాగా తలకు బలమైన గాయాలయ్యాయి. 108 వాహనం సహాయంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అందజేసి అనంతరం విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించారు. ఎస్సై షేక్‌ఖాదర్‌బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

బలగ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరాలంటూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో ట్రాఫిక్ ఎవర్నేస్ అవగాహన సదస్సులు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. స్థానిక మహలక్ష్మి నగర్‌కాలనీ, శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ ఆర్.రాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్క విద్యార్థికి సామాజిక బాధ్యత వుండాలన్నారు. మీ జీవితం మీ చేతిలో వుందని రూల్స్ పాటించకుంటే ప్రమాదాలు సంభవిస్తాయని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం అతి ప్రమాదమన్నారు. ట్రాఫిక్ సిగ్నల్‌స పాటించడం ఎంతో మంచిదన్నారు. ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని హితవు పలికారు. అనంతరం స్థానిక సూర్యమహల్ జంక్షన్ వరకు ప్లేకార్డులతో ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు. కార్య క్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ ఎ.బాలరాజు, చైతన్య పాఠశాలల రీజనల్ ఇన్‌చార్జి ఎస్.రామినాయుడు, జోనల్ అకడమిక్ డీన్ పి.మోహన్‌బాబు, అకడమిక్ డీన్ ఎ.హరిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఇంద్రమౌళి, ఐకాన్ ఇన్‌చార్జి శ్రీ బి.జనార్ధన్, సి.బ్యాచ్ ఇన్‌చార్జి ఎస్.లక్ష్మీకాంత్, ఎస్.బ్యాచ్ ఇన్‌చార్జి బి.ప్రసాద్, మెడికాన్ ఇన్‌చార్జి టి.రామ్మోహన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బలగ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

శ్రీకాకుళం మండలం మన్నయ్యపేట కాలువ వంతన సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వంజంగి గ్రామానికి చెందిన పైడి శ్యామలరావు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ రోడ్డు ప్రమాదంలో బొలేరో వాహనం ఢీకొని ఈ సంఘటన జరిగినట్టు తెలిసింది. ప్రమాదంలో శ్యామలరావు తలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావంతో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి 108 వాహన సిబ్బంది తరలించారు. ప్రమాద సంఘటనపై శ్రీకాకుళం రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

బలగ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

శ్రీకాకుళం పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నం జరిగినట్టు స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల అందించిన వివరాల ప్రకారం స్థానిక పాఠశాలలో పదోతరగతి చదువుతున్న మైనర్ బాలిక రజశేఖర్ అనే యువకుడుతో పరిచయం చేసుకుందని. అది కాస్త ప్రేమగా మారడంతో బాలిక తల్లి ఇంటిలో లేని సమయంలో రాజశేఖర్ పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి బాలికపై లైంగిక దాడి చేసినట్టు తెలిపారు. బాలిక తండ్రి కొద్దిరోజుల క్రితమే అనారోగ్యకారణంతో మరణించినట్టు తల్లి కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్టు పోలీసుల విచారణ తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## పాగోడు ఆర్‌బికెను విజిట్ చేసిన స్టేట్ స్పెషల్ టీం

జలుమూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త



స్టేట్ స్పెషల్ టీం బి.నారదముని, డిప్యూటీ కలెక్టర్ పాగోడు ఆర్‌బికెను విజిట్ చేసి తగు సూచనలు చేశారు. మరియు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని 17 శాతం కన్నా తక్కువ తేమ ఉన్న ధాన్యంను వెంటనే మిల్లులకుపంపించాలని ఆర్‌బికె సిబ్బందికి, ఏజెన్సీకి సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంను దించుకునే బాధ్యత కలదని, మిల్లర్ ఏమైనా ఇబ్బందులు చేస్తే తహశీల్దార్‌ను గాని లేదా సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్‌ను గాని సంప్రదించాలని అన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రంలోని ఉన్న గ్రామ వ్యవసాయ అధికారి మరియు టెక్నికల్ అసిస్టెంట్ రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని భరోసా ఇవ్వాలని తెలిపారు.

## నీటి అవసరంపై అవగాహన

బూర్జ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



బ్రెడ్స్ ఎపి సమీకృత సాగు నీరు వ్యవసాయ పరివర్తన పథకం నేతృత్వంలో ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్ సహకారంతో క్రాప్ ప్లాన్, నీటి బడ్జెట్ అంశంపై లక్కుపురం గ్రామంలో గురువారం బ్రెడ్స్ సంస్థ ప్రతినిధి వెంకటరమణ రైతులకు అవగాహన కల్పించారు. పంటల రకాలు, సాగునీటి అవసరం, వ్యాపార పంటలుగా మార్చుట, భూగర్భ జలాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటిసి బజ్జిపురం రామారావు, ఎంపిపి ప్రతినిధి కర్నేని నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ ఎడి రమణ, ఎపిడి లక్ష్మణరావు, సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

16-12Pg10exH:Layout 1 12/16/22 12:13 AM Page 1



# ఏషాప్‌కు వెళ్లినా డబ్బులు తీసుకోలేదు!




## భారత్‌పై విజయం తర్వాత పాక్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్

**కరాచి:** పాకిస్థాన్ జట్టులోని కీలక ఆటగాళ్లలో వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ ఒకడు. మూడు ఫార్మాట్లలోను పాక్‌తరపున ఆడుతున్నరిజ్వాన్ టి20ల్లో నంబర్‌టూ బ్యాటర్‌గా ఉన్నాడు. 2021నుంచి మంచి ఫామ్‌లో ఉన్న రిజ్వాన్ బాబర్ ఆజమ్‌తో కలిసి పాక్‌కు మెరుగైన ఆరంభాలిస్తు న్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్‌పై పది వికెట్ల తేడాతో గెలవడం తన జీవితాన్ని మార్చేసిందనిమహ్మద్ రిజ్వాన్ ఇటీవలే ఒక ఇంట ర్వ్యూలో వెల్లడించాడు. స్కైస్పోర్ట్స్ క్రికెట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజ్వాన్ మాట్లాడుతూ భారత్‌పై మేం గెలుపొందాం. ఆ సమయంలో నాదృష్టిలో అది మ్యాచ్‌మాత్రమే. మే తేలిగ్గా విజయం సాధించాం. కానీ పాకిస్థాన్ తిరి గొచ్చాక ఆగెలుపు విలువేంటో నాకు తెలిసింది. నేను ఏ షాప్‌కు వెళ్లినా దుకాణదారులు నానుంచి డబ్బులు తీసుకునేవారుకాదు. నువ్వు వెళ్లలే నీదగ్గర డబ్బులు తీసుకోం అనే వాళ్లని రిజ్వాన్ అన్నాడు. నీకు ఏంకావాలన్నా ఫ్రీగా తీసుకో అనేవారని భారత్‌తో మ్యాచ్ తర్వాత అంతటిప్రేమను నేను పాకిస్థాన్‌నుంచి పొందినట్లు రిజ్వాన్ అన్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్ చేతిలో ఓడిన టీమిండియా ఈ ఏడాది గెలిచి లెక్కసరిచేసింది. విరాట్‌కోహ్లి వీరోచిత బ్యాటింగ్‌తో చివరి బంతికి భారత్ విజయం సాధించింది. ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడు టెస్టు సిరీస్‌లో పాక్‌టెస్ట్‌జట్టులో రిజ్వాన్ ఉన్నాడు. రావల్పిండి, ముల్తాన్ టెస్టుల్లో గెలిచిన ఇంగ్లీస్ జట్టు కరాచీ టెస్టు మిగిలి ఉండగానే పాక్‌ను 2:1తేడాతో గెలిచింది.



# మొరాకోను ఓడించి ఫైనల్స్‌కు ఫ్రాన్స్

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ ఫైనల్‌కు చేరుకుంది. మొరాకోతో జరిగిన సెమీస్‌లో 2:0తో విజయం సాధించి ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన ఫ్రాన్స్ ఏదశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. మ్యాచ్ ప్రారం భం అయిన ఐదో నిమిషంలోనే ఫ్రాన్స్ ఆటగాడు థియో హెర్నాం డెజ్ అద్భుత గోల్‌తో కాతా తెరిచాడు. ఆ తర్వాత తొలి అర్ధభ ాగంలో మరోగోల్ నమోదుకాలేదు. ఫ్రాన్స్ ఆటగాళ్లు మొరాకో గోల్ పోస్టులపై పలుసార్లు దాడులుచేసినా గోల్స్ సాధించలేకపోయాడు. 79వ నిమిషం వద్ద రాండల్‌కోలో మువాని గోల్‌సాధించడంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2:0కి పెరిగింది. మరోవైపు మ్యాచ్‌లోభాగంగా బంతి మొరాకో నియంత్రణలోనే ఉన్నప్పటికీ ఆజట్టు ఆటగాళ్లు గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. మూడుసార్లు టార్గెట్‌వైపు దూసుకువెళ్లినప్పటికీ గోల్ కొట్టడంలో మాత్రం సఫలం కాలేకపోయారు. గ్రూప్‌స్థాయి నాకౌట్ మ్యాచ్‌ల్లో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్ వంటి బలమైన జట్లను కంగుతినిపించిన మొకారో ఆఫ్రికానుంచి సెమీస్‌చేరిన తొలిజట్టుగా రికార్డులకెక్కింది. కాదా ఆదివారం ఫైనల్స్‌లో అర్జంటీనాతో ఫ్రాన్స్ తలపడుతుంది.

## మళ్లీ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్

**ముంబయి:** బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబుల్‌సెంచరీ బాది చెలరేగిన ఇషాన్‌కిషన్ ఇపుడు రంజీలోను కూడా సెంచరీచేసాడు. ఇషాన్ ద్విశతకం సాధించి వారం కూడా కాలేదు. మళ్లీ రంజీట్రోఫీలో సెంచరీ బాదేశాడు. జార్కండ్ కేరళ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇషాన్ 132 పరుగులుచేసాడు. 195 బంతుల్లో 9 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో సెంచరీచేసాడు. ఈ క్రమంలోనే రంజీట్రో



ఫీలో తన ఆరోశతకం నమోదుచేసాడు. ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన ఇషాన్ మంచి స్కోరును తెచ్చాడు అప్పటికి జార్కండ్ 114/4స్కోఉతో కష్టాల్లో ఉంది. సౌరభ్ తివారి 97 పరుగులతో జట్టుకట్టి స్కోరు బోర్డును ముందుకు కదిలించాడు. వీరిద్దరూ కేరళ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని ఐదో వికెట్‌కు 200 పైచిలుకు భాగస్వామ్యం తెచ్చారు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో జార్కండ్ 340 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగు రోజుల ఈ మ్యాచ్‌లో మూడోరోజు ఆటముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో కేరళ ఒక వికెట్‌నష్టానికి 60 పరుగులుచేసింది.






### అమెరికా క్రికెట్ టీమ్‌లో ఐదుగురు

# భారతీయ యువతులు!

### కెప్టెన్‌గా గీతిక కొడాలి

**న్యూయార్క్:** అమెరికా క్రికెట్‌లో తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు. వచ్చేనెలలో దక్షిణాఫ్రికాలో అండర్19 టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఈ క్రమంలో 15 మందిత ోకూడిన అండర్19 జట్టును అమెరికాక్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టులో తెలుగు మూలాలున్న అమ్మాయిలు ఐదుగురు ఉన్నారు. అంతేకాకుండా కెప్టెన్‌గా కూడా తెలుగు యువతే ఎంపికయింది. గీతికా కొడాలి అనే అమ్మాయి జట్టుకు నాయకత్వం వహిస్తోంది. ఇక జట్టుకు ఎంపికైన ఇతర అమ్మాయిల్లో లాస్య ముళ్లపూడి, భూమిక భద్రిరాజు, కస్తూరి వేదాంతం, సాయతన్మయి ఇయ్యుని ఉన్నారు. అమెరికా మహిళాక్రికెట్‌లో తెలుగు అమ్మాయిలు సత్తా చాటడంపై హర్షం వ్యక్తం అవుతోంది. 2023 జనవరి 14నుంచి 29వరకూ టి20 ప్రపంచకప్ జరుగుతోంది. నిజానికి 2021 లోనే ఈ టోర్నీ జరగాలి. కరోనా కారణంగా జాప్యం జరిగింది. ఈ టోర్నీలో మొత్తం16దేవాలు ఆడుతున్నాయి టీమిండియా టీమ్‌కు షెఫాలీవర్మ కెప్టెన్‌గా వస్తోంది. టీమిండియా మహిళాక్రికెట్‌లో షెఫాలీ ఉన్నప్పటికీ ఆమెకు 19 ఏళ్లు నిండకపోవడంతో అండర్19జట్టుకు నాయకత్వం వహించే ఛాన్స్ దక్కింది. ఇక ఐసిసి తొలి అండర్19 వుమన్ టి20 ప్రపంచకప్ వచ్చే ఏడాదిజనవరి14నుంచి 29వరకూ జరుగుతుంది. జనవరి 27న జరిగే సెమీఫైనల్స్‌కు జేబీమార్క్స్ ఓవల్‌స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. ఆ తర్వాత జనవరి 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కూడా ఇదే స్టేడియంలో జరుగుతుంది.

# తొలిటెస్ట్‌లో కవ్వించి ఔట్‌చేసిన సిరాజ్

**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తోజరుగుతున్న తొలి టెస్టులో భారత బౌలర్లు సత్తా చాటుతున్నారు. తొలి బంతికే వికెట్‌తీసిన మహ్మద్‌సిరాజ్ భారత్‌శిబిరంలో హర్షం రేకెత్తించాడు. కాసేపటికే యాసిర్ ఆలీని ఉమేస్‌యాదవ్ ఔట్‌చేయడంతో బంగ్లాదేశ్ ఐదుపరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన లిట్టన్‌దాస్ ఉమేశ్ బౌలింగ్‌లో హ్యాట్రిక్‌ఫోర్లు బాదాడు. టీబ్రేక్ సమయానికి బంగ్లా రెండు వికెట్ల నష్టానికి 37 పరుగులుచేసింది.



లిట్టన్‌దాస్, జాకీర్ హసన్‌క్రీజ్‌లో నిలదొక్కుకున్నట్లుగా కనిపించారు. కానీ టీబ్రేక్‌ముగిసాక నాలుగో ఓవర్‌లో లిట్టన్‌దాస్‌ను సిరాజ్ బౌల్డ్‌చేసాడు. కానీ అంతకుముందు లిట్టన్‌ను సిరాజ్ ఏదో అన్నాడు. సిరాజ్ విసిరిన బంతిని లిట్టన్ ఆడలేకపోవడంతో బౌలర్ ఆతడితో ఏదో అన్నాడు. దీనికి సంబంధించి లిట్టన్‌దాస్ నువ్వుచెప్పేది నాకు వినిపించడంలేదంటూ సైగచేసాడు.

తర్వాత బంతికే లిట్టన్‌ను బౌల్డ్‌చేసిన సిరాజ్ పెవియలిన్‌కు చేర్చాడు. వెంటనే సిరాజ్‌తోపాటు ఫస్ట్‌స్లిప్‌లో ఉన్నా విరాట్‌కోహ్లీ సంబరాలుచేసుకున్నారు. లిట్టన్‌దాస్ ఔట్ కావడంతో స్టేడియంలోని ప్రేక్షకులు సైలెంట్ అయిపోవడంతో ఏం వినిపించడంలేదంటూ కోహ్లీ సైగచేసాడు. సిరాజ్‌కూడా మాజీ కెప్టెన్‌ను అనుకరించాడు. లిట్టన్‌దాస్‌ను ఔట్‌చేసిన కాసేపటికే జాకీర్ హసన్‌ను సైతం సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. డ్రింక్స్‌బ్రేక్‌తర్వాత రెండో బంతికే బంగ్లా కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌ను కుల్దీప్ యాదవ్ ఔట్‌చేసాడు. స్లిప్‌లో ఉన్న విరాట్‌కు క్యాచ్ ఇచ్చిన షకీబ్ పెవిలియన్‌చేరాడు. దీంతో బంగ్లాదేశ్ 75 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది.

# మరోసారి టెస్లా షేర్లు విక్రయించిన మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 15:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి భారీ ఎత్తున టెస్లా షేర్లను విక్రయించారు. అమెరికా స్టాక్ మార్కెట్ నియంత్రణా సంస్థ యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ వివరాల ప్రకారం మస్క్ 22 మిలియన్ల షేర్లను విక్రయించారు. ఇప్పటికీ 13.4 శాతం వాటాతో మస్క్ అతిపెద్ద వాటాదారుగా ఉన్నట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ రిఫినిటివ్ వెల్లడించింది. టెస్లా విద్యుత్తు కార్లతో పాటు బ్యాటరీలు, సౌర ఫలకలు తయారీ వ్యాపారంలో ఉంది. ట్విట్టర్‌ను కొనుగోలు చేయబోతున్నానని ఏప్రిల్‌లో మస్క్ ప్రకటించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఈ కంపెనీ స్టాక్ విలువ సగానికి పైగా పడిపోయింది. దీంతో మస్క్ సంపద

వీటి విలువ 3.58 బిలియన్ డాలర్లు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఆయన వీటిని అమ్మకానికి ఉంచారు. తాజా విక్రయానికి కారణం ఏంటనేది మాత్రం మస్క్ వెల్లడించలేదు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఆయన 44 బిలియన్ డాలర్లకు ట్విటర్‌ను సొంతం చేసుకున్న విషయం విదితమే. అప్పటి నుంచి 23 బిలియన్ డాలర్ల విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించారు. ఈ యేడాది మొత్తం చూస్తే 40 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను అమ్మారు. అయినప్పటికీ ఆ సంస్థలో

కూడా అదే సాయిలో కలిగిపోతూ వచ్చింది. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ సూచీలో ప్రస్తుతం ఆయన 174 బిలియన్ డాలర్లతో ద్వితీయ స్థానంలో కొనసాగుతున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్డ్




ఆర్నాల్ట్ ఇటీవలే మస్క్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరారు. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన విధానం చాలా గందరగోళంగా సాగిన విషయం విదితమే. దానికి కావాల్సిన నిధుల్లో కొంత భాగాన్ని ఆయన సొంతంగా సమకూర్చుకోవడం కూడా టెస్లా షేర్ల విక్రయానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. పైగా ట్విట్టర్‌ను కొనుగోలుచేసినప్పటి నుంచి ఆయన తన సమయంలో ఎక్కువ భాగాన్ని దాని కోసమే వెచ్చిస్తున్నారన్న ఆందోళన వాటా దారుల్లో నెలకొంది.

# 6 రాష్ట్రాల్లో పెట్రోల్ ధరలెక్కువ: కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న ఆరు రాష్ట్రాల్లో పెట్రో ఉత్పత్తులపై వ్యాట్ తగ్గించలేదని కేంద్రం తెలిపింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఝార్ఖండ్‌లో వ్యాట్ తగ్గించలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ గురువారం లోక్‌సభలో వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు హర్దీప్ సింగ్ గుర్తుచేశారు. దీనికి కొనసాగింపుగా కొన్ని రాష్ట్రాలు ప్రజలపై భారం తగ్గించడం కోసం వ్యాట్ కూడా తగ్గించాయని తెలిపారు. లోక్‌సభలో మంత్రి ఈ ప్రకటన చేస్తుండగా ప్రతిపక్ష పార్టీల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.



ప్రస్తుతం చౌకగా పెట్రోల్ లభిస్తున్న దేశాల జాబితాలో భారత్ ఒకటని మంత్రి తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడం వల్ల దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ తమ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను తగ్గించేందుకు ఒప్పించాలని ప్రతిపక్ష పార్టీల లోక్‌సభ సభ్యులను హర్దీప్ సింగ్ కోరారు. భారత చమురు అవసరాల్లో 85శాతానికిపైగా దిగుమతి చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లోని ధరలకు అనుగుణంగానే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఉంటాయని పేర్కొన్నారు.

అలాగే వినియోగదారులకు విక్రయించే ధరలో చమురు కొనుగోలు ఖర్చు, మారకపు రేటు, రవాణా వ్యయం, రిఫైనరీ మార్జిన్, డీలర్ కమిషన్, కేంద్ర ప్రభుత్వ పన్నులు, రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ వంటివన్నీ భాగమై ఉంటాయన్నారు. 2020 నవంబరు నుంచి 2022 నవంబరు మధ్య భారత్ కొనుగోలు చేసిన చమురు ధర సగటున 102 శాతం పెరిగినట్లు హర్దీప్ సింగ్ తెలిపారు. అదే సమయంలో దేశీయంగా పెట్రోల్ రిటైల్ ధర 18.95 శాతం, డీజిల్ ధర 26.5 శాతం మాత్రమే పెరిగిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ యేడాది ఏప్రిల్ 6 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరల్ని సవరించలేదని హర్దీప్ సింగ్ లోక్‌సభకు తెలిపారు. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావం సామాన్యులపై ఉండొద్దనే కేంద్ర ప్రభుత్వం రెండు సార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని అన్నారు.

## వాణిజ్యం

### ఆఫర్ ఫర్ సేల్‌కు ఐఆర్‌సిటిసి

**ముంబై, డిసెంబరు 15:** ఐఆర్‌సిటిసి షేర్లలో గురువారం ఒత్తిడి కనిపించింది. ఈ సంస్థ షేర్లు 4.95 శాతం క్షీణించి రూ.698.55 వద్ద కొనసాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం గురువారంఐఆర్‌సిటిసిలో 5శాతం వాటాలను విక్రయించనుంది. కేంద్ర ప్రభుత్వం ఒఎఫ్‌ఎస్ విభాగంలో ఐఆర్‌సిటిసి షేర్లను దాని మూల ధర రూ.680కి విక్రయించబోతోంది. దీంతో ఈ స్టాక్ అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. ఒఎఫ్‌ఎస్ పథకం కింద 2కోట్ల ఐఆర్‌సిటిసి షేర్లను, అంటే 2.5 శాతం వాటాను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మరో 2.5శాతం షేర్లు అంటే మొత్తం 4 కోట్ల




షేర్లను ఓవర్ సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ కింద 2 విడతలుగా విక్రయించనున్నారు. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరియం కార్పొరేషన్‌కి చెందిన దాదాపు 4 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ.680 చొప్పున విక్రయించడం వల్ల కేంద్రానికి దాదాపు రూ.2,700 కోట్లు వస్తాయి. కేంద్ర ప్రభుత్వంచే ఈవాటా విక్రయం కోసం ఒఎఫ్‌ఎస్ గురువారాల్లో సంస్థాగత పెట్టుబడిదారులకు శుక్రవారం రిటైల్ పెట్టుబడిదారులకు తెరవబడుతుంది. ఈ విధంగా చిన్న పెట్టుబడిదారులు ఐఆర్‌సిటిసి షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకునే వారు శుక్రవారం ఒఎఫ్‌ఎస్ కొనుగోలు చేయవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పెట్టుబడి పెట్టినట్లే స్టాక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఒఎఫ్‌ఎస్ ద్వారా అమ్మకానికి అందించే అన్ని షేర్లను కొనుగోలు చేయవచ్చు. ఐఆర్‌సిటిసికి చెందిన 5శాతం షేర్లు అంటే 4 కోట్ల షేర్ల విక్రయం ద్వారా వచ్చే ఆదాయం కేంద్ర ప్రభు త్వంలోని డిజిన్వెస్ట్‌మెంట్ విభాగానికి వెళ్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వఆస్తుల ఉపసంహారణ ద్వారా దాదాపు రూ.65వేల కోట్లు సమీకరించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.28,383 కోట్లు సమీకరించింది.

# హ్యుండాయ్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశీయంగా కార్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కీలక కంపెనీలైన మారుతి సుజుకీ, టాటా మోటార్స్ అన్ని మోడళ్లపై పెంపె నిర్ణయం తీసుకున్నాయి. తాజాగా దేశీయంగా దిగ్గజ హుండాయ్ మోటార్ ఇండియా తన అన్ని మోడళ్లపై ధరలను పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కార్ల ధరలు పెంచుతున్నామని, ఈ నిర్ణయం వచ్చే నెల నుంచి అమలవుతుందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. వాహానాల తయారీలో కీలకమైన పరికరాలు ఖరీదుకావడంతో ఉత్పత్తి వ్యయం భారంగా మారిందని కంపెనీ తెలిపింది. అయితే ధరల పెంపు ఎంత మొత్తం అనేదానిపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. వినియోగదారులపై ధరల ప్రభావాన్ని తగ్గించేందుకు అంతర్గతంగా కవాల్సిన ప్రయత్నాలు కొనసాగిస్తామని హ్యుండాయ్ పేర్కొంది. కాగా ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఇప్పటికే దిగ్గజ వాహన తయారీ కంపెనీలు జనవరి నుంచి ధరలు పెంచనున్నట్లు ప్రకటించాయి. అందులో మారుతి సుజుకి, టాటా మోటార్స్‌తో పాటు ఆడి, కియా, ఎంజీ మోటార్, రెనాల్ట్ కంపెనీలున్నాయి.

# దిగివస్తున్న వంట నూనె ధరలు!

**ముంబై, డిసెంబరు 15:** ఈ మధ్యకాలంలో ఆయిల్ ధరలు కాస్త తగ్గాయి. సోయాబీన్, వేరుశెనగ, ముడి పామాయిల్, శుద్ధి చేసిన నూనె, నూనె గింజల ధరలు ఢిల్లీ మార్కెట్లో పెరిగాయి. దేశీయ నూనెల కంటే దిగుమతి చేసుకున్న నూనెల ధర తక్కువగా ఉంటుంది. క్రషింగ్, ఇతర ఖర్చుల కారణంగా దేశీయంగా చమురు ధర ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ మార్కెట్లయిన మలేషియా ఎక్ఛేంజ్ ఒకటిన్నర శాతం పెరిగింది. చికాగో ఎక్ఛేంజ్ ప్రస్తుతం 0.75శాతం తగ్గింది. అయితే నవంబరు నెలలో దేశీయ నూనెలు, నూనెగింజలు మార్కెట్లోకి వచ్చాయి. ప్రభుత్వం కూడా ఎక్కువగా ఎడిబుల్ ఆయిల్‌ను దిగుమతిచేస్తోందని దీంతో ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. దిగుమతి చేసుకున్న సన్‌ఫ్లవర్, సోయాబీన్ రిఫైన్డ్ ఆయిల్ హోల్‌సేల్ ధర లీటరుకు దాదాపు రూ.110కి లభిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇతర ఖర్చుల తర్వాత, ఈ రెండు నూనెల



రిటైల్ విక్రయ ధర లీటరు రూ.130-135 మించదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ధరలు తగ్గే అవకాశం ఉంది. దేశంలో అవసరాలను తీర్చేందుకు 60శాతం వరకు ముడి నూనెను దిగుమతి చేసుకుంటున్నాం.

# పదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు టర్నోవర్!


**ముంబై, డిసెంబర్ 15:** దేశీయ వజ్రాల పరిశ్రమ 2030 నాటికి 17 బిలియర్ డాలర్లకు చేరవచ్చని అంచనాలు ఉన్నాయని డైమండ్ మైనింగ్ దిగ్గజం డీబీర్స్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ తొరాంజ్ మోహతా తెలిపారు. ప్రస్తుతం ఇది 7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉందని వివరించారు. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ ఇప్పుడిప్పుడే గణనీయంగా వృద్ధి చెందుతోందని ఆమె తెలిపారు. మెచ్యూరిటీని బట్టి చూస్తే జపాన్ పూర్తిస్థాయిని దాటేసింది. అమెరికా ప్రస్తుతం దగ్గర్లో ఉంది. చైనా వృద్ధి దశలోనూ, భారత్ వర్ధమాన స్థాయిలోనూ ఉంది అని మెహతా వివరించారు. మధ్యప్రాచ్యం, యూరప్ మొదలైన ప్రాంతాల మార్కెట్ వాటా సుమారు చెరో 7శాతం స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. సూరత్‌లోని డీబీర్స్ అధునాతన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైమండ్స్ సందర్శన సందర్భంగా ఆమె ఈ విషయాలు తెలిపారు. భారత ఎకా



నమీ వేగంగా వృద్ధి చెందుతోంది. మధ్యతరగతి జనాభా పెరగనుంది. డైమండ్స్ కొనుగోలుచేసే సంపన్న వర్గాల సంఖ్య మరింత ఎక్కువగా 25 శాతం మేర పెరగవచ్చని అంచనా. అలాగేవయస్సు రీత్యా చూస్తే కూడా వజ్రాలవైపు మొగ్గు చూపే యువత సంఖ్య కూడా పెరుగుతోంది. ఇవన్నీ కూడా రాబోయే దశాబ్దకాలంలో దేశీయంగా పరిశ్రమ వృద్ధికి తోడ్పడనున్నాయి అని మెహతా వివరించారు. ఫరెవర్ మార్క్ అనే తమ బ్రాండ్ విషయానికొస్తే అమ్మకాల పరంగా భారత్‌అతిపెద్ద మార్కెట్‌గా ఉంటోందని ఆమె అన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా క్షీణించాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ మార్కెట్లను దిగజార్చాయి. అయితే ఉదయం సెన్సెక్స్ 62,530.07 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 878.88 పాయిట్లు క్షీణించి 61,799.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,614.40 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 245.40 పాయింట్లు నష్టపోయి 18,414.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి మాత్రమే లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, టిసిఎస్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు క్షీణించాయి. వరుసగా నాలుగు సమావేశాల్లో 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లు పెంచిన



అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా మరో అరశాతం మేర పెంచింది. ద్రవ్యోల్బణం 7.1శాతానికి పరిమితం కావడంతో కీలక రేట్లపెంపులో వేగాన్ని తగ్గించింది. అయితే 2023 ఆఖరుకు మరో 0.75శాతం వడ్డీ పెంపు ఉండొచ్చన్న ఫెడ్ సంకేతాలు మార్కెట్లను కలవరపర్చాయి. దీంతో అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లన్నీ క్షీణించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.